# కళావిద్య

## నాలుగవ తరగతి



# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు ఆందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

## మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ప్రభుత్వ నిర్ణయ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.సం. 43/16) ఎస్‌డి–4 తేది 25.04.2016 కు లోబడి స్థాపించబడిన సమన్వయ సమితి తేది 01.06.2026 రోజున జరిగిన సభలో ఈ పాఠ్యపుస్తకాన్ని 2026-2027 విద్యా సంవత్సరం నుండి అమలులోనికి తీసుకురావడానికి ఆమోదం తెలుపబడినది.

# కళావిద్య

## నాలుగవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య–శ్రవణ స్వరూపంలోని అధ్యయన–అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.


**'కళా విద్య' విషయ సమితి**

శ్రీ శశికాంత్ దేశ్‌ముఖ్ (అధ్యక్షులు)
శ్రీ శివాజీ హాండే (సభ్యులు)
శ్రీ గోరక్షనాథ్ ఆబుజ (సభ్యులు)
శ్రీ శ్రీకాంత్ ధాలకర్ (సభ్యులు)
శ్రీమతి పూనమ్ భోపళే (సభ్యులు)
శ్రీమతి ఛాయా మాళవాళ్ (సభ్యులు)
శ్రీమతి స్నేహా గాడే (సభ్యులు)
డా|| సుమేధా ఠాకుర్ (ఆహ్వానిత సభ్యులు)
శ్రీ నందకిశోర్ నాగర్‌కర్ (ఆహ్వానిత సభ్యులు)
శ్రీమతి మృగయా మోరే (ఆహ్వానిత సభ్యులు)
శ్రీ అమోల్ జాధవ్ (ఆహ్వానిత సభ్యులు)
శ్రీ నితిన్ మహాముని (ఆహ్వానిత సభ్యులు)
శ్రీమతి వృషాలీ లేలే (ఆహ్వానిత సభ్యులు)
శ్రీమతి నితాలీ హర్‌గుడే (ఆహ్వానిత సభ్యులు)
శ్రీ ఓంకార్ వైరాగ్‌కర్ (ఆహ్వానిత సభ్యులు)
శ్రీ అమోల్ బోధే (ఆహ్వానిత సభ్యులు)
శ్రీమతి జుఈ దేశింగ్‌కర్ (ఆహ్వానిత సభ్యులు)
శ్రీమతి రష్మి జోశి (ఆహ్వానిత సభ్యులు)
డా|| గీతాంజలీ బోరుడె (అభ్యాస్‌క్రమ్ సమన్వయకులు)
డా|| అజయ్‌కుమార్ లోళగె (సభ్యులు-కార్యదర్శి)

**నాణ్యత సమీక్షకులు**

డా|| దయానంద్ ఘోట్‌కర్ .. (నాణ్యత పరీక్షకుడు)
అడ్వోకేట్ సందేష్ సాఖరే ....... (న్యాయనిపుణులు)
ప్రొ|| విలాస్ పండిత్........ (CWSN నిపుణులు)

**సంయోజకులు**

**డా|| అజయ్ కుమార్ లోళగె**
విశేషాధికారి కార్యానుభవం (వి. కా.)
ప్ర.విశేషాధికారి కళా విద్య, పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**అనువాద-సమీక్షకులు**

డా. కుస్మ సుధర్శన్, శ్రీ కే. వై కొండన్న

**అనువాద సంయోజకులు :**

**డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్**
విశేషాధికారిణి తెలుగు (వి.క.), పాఠ్యపుస్తక సంస్థ, పుణె.
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి తెలుగు (వి.క.), పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**ముఖచిత్రం మరియు అంతర్గ చిత్రాలు :**

శ్రీ లక్ష్మీకాంత్ కాళే, శ్రీమతి ప్రాజక్తా కేర్కర్
శ్రీ మనోహర్ బావిస్కర్, శ్రీమతి ప్రాచీ పోత్దార్,
శ్రీ సోహమ్ ఒతారి, శ్రీ ఆదిత్య పరాడ్కర్

**అక్షర కూర్పు** : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె
**కాగితం** : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్
**ముద్రణాదేశం** :
**ముద్రకులు** :

**నిర్మితి**

**శ్రీమతి మిథాలి శితప్**
I/C ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ సందీప్ ఆజ్‌గావ్‌కర్**
నిర్మితి అధికారి

**ప్రకాశకులు**

**శ్రీ హేమంత్ వ. బాబర్**
I/C నియంత్రకులు
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, ప్రభాదేవి, ముంబయి - 25

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

బాల మిత్రులారా,

నాలుగవ తరగతిలోకి స్వాగతం. ఈ నాలుగవ తరగతి 'కళా విద్యా' పాఠ్యపుస్తకాన్ని మీకు అందిస్తున్నందులకు మాకు ఆనందంగా ఉంది.

మీ చేతిలోనున్న ఈ 'కళా విద్యా' పుస్తకం మీరు కళలను నేర్చుకునే సమయంలో మీకు ఆనందాన్ని కల్గించి మీ ఊహా శక్తిని బలపరుస్తుంది. బొమ్మలు గీయడం, రంగులు వేయడం, పాడటం, నటించడం, నృత్యంచేయడం లేదా వివిధ కదలికల ద్వారా భావోద్వేగాలను వ్యక్తపరచడం ఇవన్నీ కళలే. మన ఆలోచనలను భావాలను అందమైన రీతిలో వ్యక్తపరచడానికి కళ సహాయపడుతుంది.

ఈ పుస్తకం దృశ్యకళలు, కళావేదిక (నాటకం), సంగీతం, నృత్యం మరియు కదలికలు (భంగిమలు) అనే నాలుగు కళారూపాలను వివరిస్తుంది. దృశ్యకళలో మీరు రేఖాటనం, స్మరణచిత్రాలు, వస్తుచిత్రాలు, నగిషీ పనులు, శిల్పకళ, అక్షరలేఖనం మరియు కళాసంస్కృతి వంటి విషయాలు నేర్చుకుంటారు. కళావేదిక ద్వారా అభినయాన్ని అనుభవిస్తారు. సంగీతంలో మీరు గానం మరియు వాయిద్యాలు వాయించడం నేర్చుకుంటారు, అలాగే నృత్యం భంగిమల ద్వారా మీరు లయ మరియు తాళాన్ని అనుభవిస్తారు.

ఈ పుస్తకంలోని ఉపక్రమాలు మీరు స్వయంగా ఆలోచించుటకు, ఊహించుటకు మరియు కొత్త విషయాలను సృష్టించడానికి సహాయపడుతాయి. కొన్ని కార్యకలాపాలు మీరు ఒంటరిగా చేస్తారు. మరికొన్ని మిత్రులతో కలిసి సమూహంగా చేస్తారు. ఈ విధంగా నేర్చుకోవడం వల్ల మీకు సరదాగా మరియు ఆనందదాయకంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో చిత్రాలు గీయునపుడు, కళాకృతులు నిర్మాణం చేయునపుడు వేర్వేరు సాధనాలను, సామగ్రిని మరియు సాంకేతిక పద్ధతులను ఉపయోగించుటకు అవకాశం ఇవ్వబడినది. సాధ్యమైనంతవరకు పర్యావరణ సుకూల సాహిత్యాలను ఉపయోగించుటకు ప్రయత్నించండి. మన పరిసరాలలో లభించే వస్తువులతో అందమైన కళను సృష్టించవచ్చని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

మీ పరిసరాలలోని స్థానిక కళలు, కళాకారులు మరియు సంస్కృతులు పరిచయంచేయడానికి కొన్ని ఉపక్రమాలు మరియు క్షేత్రపర్యటనలు సూచించబడినవి. తద్వారా మన సంప్రదాయంలోని అందమైన కళా వైభవాన్ని దగ్గరగా చూడగల్గుతాము.

ప్రతి విద్యార్థి భిన్నంగా ఉంటాడు. వారికి వారి స్వంత ప్రత్యేక గుణాలు ఉంటాయి. కాబట్టి ఈ పుస్తకంలోని కార్యకలాపాలు చేయునపుడు మీ స్వంత ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచండి. తప్పులు చేయడానికి భయపడకండి. ప్రయత్నిస్తూ ఉండండి మరియు ఆ కళలను నేర్చుకోవడాన్ని ఆస్వాదించండి.

ఈ పుస్తకం మీలోని కళాకారుడుని మేల్కొలిపి అభ్యాస ప్రయాణాన్ని మరింత సుందరంగా మారుస్తుందని మాకు ప్రగాఢ నమ్మకం ఉంది.

పదండి మరి, ఆనందంగా కళను నేర్చుకుందాం మరియు మన ఊహలకు రంగులు అద్దుదాం!

**(అనురాధ ఓక్)**

**సంచాలకులు**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

పుణె

**తేది : 19 ఏప్రిల్ 2026**

**భారతీయ సౌరమాన తేది :**

**వైశాఖం 2 శకం, 1948**

**అక్షయ తృతీయ**

# ఉపాధ్యాయుల కొరకు

నాలుగవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయబడిన ఈ కళా విద్య పాఠ్యపుస్తకాన్ని మీకు అందించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. నూతన విద్యావిధానం 2020మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళా విద్య చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడినది. విద్యార్థుల సృజనాత్మకతకు అవకాశం కల్పించడం, వారి ఊహాశక్తిని పెంపొందించడం, భావ వ్యక్తీకరణను ప్రోత్సహించడం మరియు అభ్యసన ప్రక్రియను ఆనందదాయకంగా మార్చడం ఈ కళా విద్య పాఠ్యప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం.

ఈ పాఠ్యపుస్తకం దృశ్యకళలు, కళావేదిక (నాటకం), సంగీతం మరియు కదలికలు (భంగిమలు) అనే నాలుగు కళారూపాలను వివరిస్తుంది. ప్రతి కళారూపం విద్యార్థులకు పరిశీలించడానికి, ప్రదర్శించడానికి నూతన ఆవిష్కరణలు చేయడానికి మరియు వారి స్వంత ఆలోచనలను వ్యక్తపరచడానికి అవకాశాలను కల్పిస్తుంది.

సృజనాత్మక కార్యకలాపాలు, సమూహ కార్యకలాపాలు, చర్చలు మరియు పాత్రపోషణ వంటి కళా బోధనా పద్ధతులను ఉపయోగించి అభ్యసన అనుభవాన్ని అందించాలి. ప్రతి కార్యాచరణ ఆనందకరమైన అభ్యసన ప్రక్రియను నొక్కి చెప్పాలి. దృశ్య కళలు, కళా వేదిక సంగీతం, నృత్యం మరియు భంగిమల ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలు, భావాలు మరియు అభిప్రాయాలను సులభంగా వ్యక్తపరుచగలుగుతారు.

ఈ పుస్తకం దృశ్యకళలు, నాటకం, సంగీతం, నృత్యం అనే నాలుగు విభాగాలుగా విభజించబడినప్పటికీ, విద్యార్థులు సంవత్సరం పొడవునా ఈ నాలుగు కళారూపాలను ఆస్వాదించి, అనుభూతి చెందగలిగేలా మన వార్షికప్రణాళికలో ఈ నాలుగు విభాగాలలోని అంశాలను సమాన నిష్పత్తిలో తీసుకోవాలి.

ఈ పాఠ్యపుస్తకంలోని కార్యకలాపాలను రూపొందించేటప్పుడు అన్ని రకాల విద్యార్థులను సమగ్రంగా పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ప్రతి విద్యార్థి తమ సామర్థ్యాలకు అనుగుణంగా పాల్గొనేలా మరియు వారి ప్రతిభ ప్రోత్సహించబడేలా ఉపాధ్యాయులు సున్నితమైన దృక్పథాన్ని కలిగి ఉండాలి.

### ఉపాధ్యాయులకు సూచనలు :

#### దృశ్య కళలు

- అందమైన రాత కోసం వివిధ రకాల గీతలు ఆకారలతోపాటు అందమైన అక్షరాలకై వివిధ అక్షరాల అవయవాలను అభ్యసనం చేయించండి.
- సహజ ఘటకాలు మరియు మానవ నిర్మిత ఘటకాలలోని భేదాన్ని తెలిపి వాటికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.
- స్మరణ చిత్రం గీయుటలో గల దశలను వివరించండి. కాని చిత్రం గీయునపుడు ఇతరుల చిత్రాన్ని కాపీ చేయకుండా జాగ్రత్త వహించండి. అలాగే సందర్భాన్ని వర్ణించి స్మరణచిత్రం గీయుటకు వారిని ప్రోత్సహించండి.
- స్మరణచిత్రాలకు, ఊహాచిత్రాల నమూనాలను చూపి రెండింటి మధ్య తేడాను వివరించండి. వారి ఊహాశక్తికి ఊతం కల్పించే కథలు/విషయాలు చెప్పి ఒక వాతావరణాన్ని సృష్టించాలి.
- వివిధ రకాల చిత్రాల నమూనాలు, ఛాయాచిత్రాలు, శిల్పకళా నమూనాలను సేకరించి వాటిని విద్యాసామగ్రిగా ఉపయోగించాలి.
- విద్యార్థులందరికీ దృశ్యకళల పట్ల ఆసక్తి ఉండకపోవచ్చు, కానీ దానిలో ఆసక్తి కల్గించడానికి ప్రదర్శనల ద్వారా ప్రేరణాత్మక అధ్యయనాన్ని అందించడం వసరం. ఈ విషయంలో ఒక విద్యార్థి ఏదైనా కొత్త దృశ్యకళను ప్రదర్శించడానికి ప్రయత్నిస్తుంటే అతడిని ప్రోత్సహించి తగిన మార్గదర్శకం అందించాలి.
- స్థానిక కళారూపాలను, కళాకారులను పరిచయం చేయించండి. వీలైతే స్థానిక కళాకారుల కార్యశాలకు క్షేత్రపర్యటనను ఏర్పాటు చేయండి.

#### కళావేదిక

- తరగతి గదిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి మరియు సులభమైన, సహజమైన చర్యలు, కదలికలు, మరియు ముఖాభినయనాన్ని చేయించండి. చిన్న చిన్న జట్లుగా విభజించి సందర్భాన్ని ప్రదర్శించమని చెప్పండి.
- ప్రాణులు, పక్షులు, ప్రకృతిలోని వివిధ ఘటకాల పాత్రలనిచ్చి అభినయం చేయించండి

- సొంత సంభాషణ మరియు అభినయం ప్రదర్శించుటకు అవకాశం ఇవ్వండి. చిత్రాలు చూపి ప్రశ్నలు అడగండి. ఉదా. మీకు ఈ చిత్రంలో ఏం కనిపిస్తుంది.?
- ప్రతి ఒక్కరికి పాత్రను కేటాయించి ప్రదర్శనలో భాగస్వాములను చేయండి. దైనందిన అనుభవాలకు సంబంధించిన పరిస్థితులను ఎన్నుకోండి.
- ప్రదర్శనలో అభినయించేటప్పుడు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి. అందుబాటులో ఉన్న వస్తువులను వివిధ రకాలుగా ఉపయోగించుకునే అలవాటును పెంపొందించాలి.
- ఇతర బృందాల విద్యార్థులకు పేరొక బృందం ప్రదర్శనను గమనించే అకాశం ఇవ్వాలి. పరిశీలనాధిరిత అభిప్రాయన్ని తెలియజేయమని వారిని ప్రోత్సహించాలి. తరగతి గదిని నాట్యగృహముగా భావనను కల్పించండి.

## సంగీతం

- తరగతి గదిలో ఆహ్లాదకర, ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలి.
- పాటలు నేర్పునప్పుడు స్వయంగా పాటను విని ప్రదర్శించాలి. పాటలు నేర్పునప్పుడు పాటలను చిన్న చిన్న భాగాలుగా చేసి నేర్పించాలి.
- తాళం, లయ మరియు రాగాన్ని సులభమైన ఉదాహరణల ద్వారా పరిచయం చేయాలి. లయ కోసం చప్పట్లు కొడుతూ మరింత పాటను అధిక రంజకముగా చేయాలి. సోలో మరియు యుగళ గానాన్ని ప్రోత్సహించండి.
- జానపద సంగీతం ఉదాహరణకు వాసుదేవ గీతం, పోవాడ, భారుడ్, భజన, గిరిజన పాటలను పరిచయం చేసి ప్రత్యక్షంగా సాధన చేయించండి.
- అందుబాటులో ఉన్న వాయిద్యాలు (డోలు, తాళాలు, హార్మోనియం, తబలా మొదలగునవి) ఉపయోగించి తాళం గురించి తెలియబరిచి చిన్నచిన్న సమూహాలుగా విభజించి పాటలు ప్రదర్శింపజేయండి.
- ప్రతి విద్యార్థికి పాటలు లేదా వాదనలో పాల్గొనే అవకాశం ఇచ్చి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి.
- అందుబాటులోనున్న సాహిత్యాలు లేదా వీడియోల మాధ్యమాల ద్వారా స్వరం మరియు అలంకారాలతో లయబద్ధంగా పాటను సాధన చేయించాలి.
- క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి పాటలను వినిపించండి. సమూహం లేదా వ్యక్తిగతమైన ప్రదర్శన ద్వారా మూల్యమాపనం చేయండి.

## నృత్యం మరియు అభినయం.

- తరగతిలో ఆనందం మరియు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని నిర్మించి ప్రతి విద్యార్థిని నృత్యంలో పాల్గొనుటకు ప్రేరేపించండి సహజమైన, ప్రకృతిసిద్ధమైన కదలికల ద్వారా నృత్యాన్ని పరిచయం చేయండి.
- దైనందిన కదలికలను (ఉదా. నడుచుట, గంతులేయుట, తిరుగుట) నృత్యంలోకి రూపాంతరం చేయమని చెప్పండి.
- తాళం, లయ మరియు గతి వీటి గురించి ఆట పద్ధతిలో చేయించండి.
- ముఖంపై వివిధ హావభావాలు (ఆనందం, దు:ఖం, ఆశ్చర్యం వ్యక్తపరుచుటలో మార్గదర్శనం చేయాలి.
- చిన్ని చిన్న సమూహాలలో నృత్యప్రయోగం ప్రదర్శంచుటకు ప్రోత్సహించండి. ప్రతి విద్యార్థికి నృత్యంలో పాల్గొనుటకు అవకాశం ఇవ్వండి.
- నృత్యం చేయునపుడు శారీరక భద్రత, తగినంత దూరంలో పాటించడం, తగువిధమైన వస్త్రాధారణ చేయమని సూచించండి.
- అందుబాటులో నున్న సాధన సామగ్రి (సంగీతం, స్థలం) వీటిని సరిగా ఉపయోగించి వివిధ రకాల నృత్యానుభవాలను కల్పించుటకు ప్రయత్నించాలి.
- నృత్యం చేసిన తర్వాత వారు ఏమి అనుభవించారు. నేర్చుకున్నారు అనే దానిపై క్లుప్తంగా చర్చించండి. సృజనాత్మకతను, ఆత్మవిస్వాసాన్ని ప్రోత్సహించే సానుకూల స్పందనను అందించండి.

ఈ పాఠ్యపుస్తకం అన్ని రకాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడినది. ప్రతి విద్యార్థి తమ సామర్థ్యాలకు అనుగుణంగా పాల్గొనేలా మరియు వారి ప్రతిభ ప్రోత్సహించబడేలా ఈ పాఠ్యపుస్తకంలోని కార్యకలాపాలను సున్నితమైన దృష్టిపెట్టబడినిది.

ప్రతి కళా బృందానికి ఇవ్వబడిన పాఠ్యప్రణాళిక, లక్ష్యాలు, సామర్థ్యాలు మరియు అధ్యయన ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా బోధిస్తారని ఆశిస్తున్నాము. కళా విషయాన్ని సమగ్ర దృక్పథంతో చూస్తూ, సంతోషకరమైన గడపగల నైపుణ్యం గల విద్యార్థిని తీర్చిదిద్దడమే లక్ష్యం. దీని కోసంమనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.

**కళా విద్య విషయ సమితి**

పాఠ్యపుస్తక మండలి, పుణె సంస్థ

| నాలుగవ తరగతి | |
|---|---|
| విషయం : దృశ్యకళ | |
| పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 1 : కళా మాధ్యమం ద్వారా మానవ భావనల అన్వేషణ, చిత్రీకరణ మరియు అభివ్యక్తీకరణ చేయుటకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుట. | |
| సామర్థ్యం : C - 1.1 : దైనందిన జీవనంలోని భావనలు, ఊహా చిత్రీకరణ చేసే వివిధ ప్రతిమలు ఉత్సాహంతో తయారు చేయును. | |
| నంబరు | అధ్యయన నిష్పత్తి |
| 04AE01 | పరిసరాలలోని చిన్న చిన్న ఘటకాలపై ఆధారితమైన స్మరణ చిత్రాలు గీయును. |
| 04AE02 | వివిధ ఊహాల విషయాలలోని సందర్భాలను సొంత ఊహాతో చిత్రరూపంలో విశదీకరించును. |
| 04AE03 | ప్రకృతిలోని వివిధ ఘటకాల ఆకారాలను నగిషీ పనులలో ఊహాతో ఉపయోగించును. |
| 04AE04 | పరిసరాలలోని ఘటకాల స్మరణ చిత్రం గీయును. |
| సామర్థ్యం : C-1.2 : దృశ్యకళలో పరస్పర సమన్వయం సాధించి పని చేయునపుడు వివిధ ఊహాలు మరియు ప్రతిస్పందనలతో చర్చించును. | |
| 04AE05 | అంకెలు/అక్షరాల వంపులు అభ్యసించును మరియు దిద్దును. |
| 04AE06 | అంకెలు/అక్షరాలను అనుపాతాన్ని తెలుసుకొని లేఖనం చేయును. |
| 04AE07 | వివిధ ఆవిష్కృత పద్ధతులను ఉపయోగించి అంకెలను/అక్షరాలను తయారుచేయును. |
| పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 2 : కళా సాధనకు తమ ఊహాశక్తిని, సృజనాత్మకతను స్వేచ్ఛగా ఉపయోగించుట | |
| సామర్థ్యం : C - 2.1 : రోజువారి పరిశీలనలు, వ్యక్తిగత అనుభవాలు మరియు భావోద్వేగాలను చిత్రీకరించడానికి దృశ్య అంశాల (ఆకారం, రంగు, స్థలం, ఆకృతి) వివిధ కలయికలను సృజనాత్మకంగా ఉపయోగించును | |
| 04AE08 | వివిధ పద్ధతులు అనుసారం రేఖలు గీయును. |
| 04AE09 | యాంత్రిక పరికరాలు లేకుండా వివిధ ఆకారాలను సులభమైన పద్ధతిలో గీయును |
| 04AE10 | నిత్యజీవనంలో ఉపయోగించే పరిచిత ఘటకాలను సరళమైన పద్ధతిలో చిత్రించును |
| సామర్థ్యం : C - 2.2 : తరగతిలో పంచుకున్న కళాకృతులలోని దృశ్య అంశాలు, భావనలు మరియు వైరుధ్యాయాలను వివరించును. | |
| 04AE11 | జ్యామితీయ ఆకారాలను పరిసరాలలోని ఇతర వస్తువుల ఆకారాలతో పోల్చడం ద్వారా వాటి మధ్య సారూప్యతలను మరియు తేడాలను వివరించును. |
| 04AE12 | పరిశీలన ద్వారా అనుభవించిన అంశాలను వర్గీకరించి, చిత్రీకరించును. |
| 04AE13 | చిత్రాలలో సొంత ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచి వివరించును. |
| పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 3 : కళలోని ప్రాథమిక ప్రక్రియలు, సామగ్రి మరియు పద్ధతులను ఎంపిక చేయుట | |
| సామర్థ్యం : C - 3.1 : దృశ్యకళలో పనిచేయునపుడు ఉపయోగించే సాహిత్యాలు, సాధనలు మరియు పద్ధతులను ఎంపిక చేయును. | |
| నంబరు | అధ్యయన నిష్పత్తి |
| 04AE14 | ముద్రణలు తీయుటకు వివిధ రంగుల మాధ్యమాలను ఉపయోగించును. |
| 04AE15 | వివిధ రకాల టెక్చర్లను తయారుచేయును. |
| సామర్థ్యం : C - 3.2 : వ్యక్తిగత మరియు సామూహిక దృశ్యకళాకృతి తయారుచేయునపుడు ప్రణాళిక, అమలుపరుచుట మరియు ప్రదర్శనలోని దశలను పాటించును. | |
| 04AE16 | అందుబాటులోనున్న సాహిత్యాలు/ సాధనాలు సృజనాత్మకంగా ఉపయోగించి అలంకరించును. |
| 04AE17 | పరిసరాలలో అందుబాటులోనున్న పర్యావరణ అనుకూలమైన పదార్థాలతో త్రిమితీయ డిజైన్లను సృష్టించును. |
| 04AE18 | మట్టిపని ద్వారా త్రిమితీయ ఆకారాల సంకేత చిహ్నాలను సృష్టించును. |
| పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 4 : చుట్టుప్రక్కలలోని నైసర్గిక సౌందర్యాన్ని శోధించుట, వివిధ స్థానిక కళా రకాలము మరియు సంస్కృతిక ఆచారాల పట్ల ప్రేమను సృష్టించడం. | |
| సామర్థ్యం : C - 4.1 : ప్రకృతిలోని దృశ్య సంబంధ అంశాలను గుర్తించును. వాటిని కళాత్మకమైన లక్షణాలను వర్ణించును. | |
| 04AE19 | ప్రకృతిలోని వివిధ అంశాలలోని కళాత్మకమై లక్షణాలను వర్ణించును. |
| సామర్థ్యం : C - 4.2 : స్థానిక కళల రకాలపట్ల మరియు సంస్కృతి పట్ల ఉత్సాహం చూపును, | |
| 04AE20 | స్థానిక కళల రకాలలో నచ్చిన కళా రకంలోని అంశాల చిత్రాలు, ఫోటోలు, కటింగ్స్ సేకరించి ప్రాజెక్టు తయారు చేయును. |
| 04AE21 | వివిధ కళల రకాలలో స్థానిక కళాసంస్కృతితో సంబంధాన్ని జోడించి సమాచారాన్ని విశదీకరించును. |

| విషయం : కళావేదిక | |
|---|---|
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 1 :** కళ ద్వారా మానవ భావోద్వేగాలను ఆత్మపరిశీలన చేసుకోవడానికి, ప్రదర్శించడానికి మరియు వ్యక్తపరచడానికి అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని అనుభవం ద్వారా పెంపొందించుకోవడం. | |
| **సామర్థ్యం : C - 1.1 :** నాట్య కళలోని సంఘటనలు మరియు అనుభవాలను అలాగే వివిధ అంశాలు మరియు పాత్రలను ఉత్సాహంగా ప్రదర్శించును. | |
| 04AE22 | పరిసరాలలోని దైనందిన సంఘటనలను పరిశీలించి ప్రదర్శించును. |
| **సామర్థ్యం : C - 1.2 :** నాట్యకళలోని పరస్పరం సమన్వయం సాధించి పని చేయునప్పుడు సొంత ఆలోచనలను మరియు ప్రతిస్పందనలను చర్చించును. | |
| 04AE23 | పరిసరాలలోని పరిచిత వృత్తులవారి శబ్దమును అనుకరించి యథాతథంగా చేయును. |
| 04AE24 | సహకారులు చేసిన ప్రదర్శనలను పరిశీలించి ప్రతిస్పందన ఇవ్వమని చెప్పవలెను |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 2 :** కళల సాధనకొరకు తమ కల్పనా శక్తి మరియు సృజనశక్తిని స్వేచ్ఛగా ఉపయోగించుట. | |
| **సామర్థ్యం : C - 2.1 :** దైనందిన పరిశీలనలు, వ్యక్తిగత అనుభవాలు మరియు భావనలను చిత్రించునపుడు దృశ్య సంఘటనలను వివిధ కలయికలతో సృజనాత్మకంగా ఉపయోగించును. | |
| 04AE25 | నాట్య ప్రదర్శనకు అవసరమగు సాహిత్యాలు సేకరించును. |
| 04AE26 | నాట్య ప్రదర్శనకు పూర్వతయారీకై సాహిత్యాలను సేకరించి సరియైన స్థలంలో భద్రపరుచును. |
| 04AE27 | పరిసరాలలో లభ్యమయ్యే ధ్వని నిర్మాణ వస్తువులు సేకరించి నాట్య నేపథ్యాన్ని నిర్మించును. |
| **సామర్థ్యం : C - 2.1 :** వివిధ పాత్రలు, భూమికలు సందర్భాలు, అవకాశాలు మరియు కళావేదికపై కావలసిన వస్తువులను సేకరించి వాటి పరిణామాలపై ఆధారితంగా నాట్యాన్ని తయారు చేసి తరగతిలో ప్రదర్శించును. | |
| 04AE28 | ప్రదర్శన తర్వాత చర్చలోకి వచ్చిన సూచనలను ఆలోచించి మరల ప్రదర్శించును. |
| 04AE29 | ఇతరుల ప్రదర్శనలకు వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలుపును |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 3 :** చేసిన మౌలిక ప్రక్రియలు, సాహిత్యాలు మరియు పద్ధతులను ఆవిష్కరించును. | |
| **సామర్థ్యం : C - 3.1 :** నాట్యకళలో పని చేయునపుడు ఉపయోగించే సాహిత్యాలు, సాధనాలు మరియు వివిధ పద్ధతులను ఎంచుకొనును. | |
| 04AE30 | వివిధ ప్రదర్శనలలో ఆవశ్యక సాహిత్యాల వివరాలను తెలుసుకొని ప్రత్యామ్నాయ సామగ్రిని తయారు చేయును. |
| 04AE31 | ప్రదర్శనకోసం పాత్రకు అనుగుణంగా దుస్తులకొరకు అవసరమగు సామగ్రిని ఎంచుకొని ప్రదర్శనను నిర్వహించును. |
| 04AE32 | నాటకంలోని పాత్రలకు అనుగుణంగా కాగితపు ముసుగులను తయారుచేయును. |
| **సామర్థ్యం : C - 3.2 :** వ్యక్తిగత మరియు సమూహ నాటకాలను ప్రదర్శంచేటప్పుడు ప్రణాళిక అమలు మరియు ప్రదర్శన దశలను పాటించును. | |
| 04AE33 | వ్యక్తిగత లేదా సమూహ నాటకాలను ప్రదర్శనలను సహచరులతో సాధన చేయును |
| 04AE34 | సాంకేతిక అంశాల సహాయంతో ప్రజెంటేషన్లను సాధన చేయును |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 4 :** పరిసరాలలోని నైసర్గిక సౌందర్యాన్ని పరిశోధించుట, మరియు వివిధ స్థానిక కళారకాలు మరియు సాంస్కృతిక పద్ధతుల పట్ల ఆసక్తిని నిర్మాణం చేయుట. | |
| **సామర్థ్యం : C - 4.1 :** ప్రకృతిలోని నాట్యం మరియు కదలికల అంశాలను గుర్తించి వాటి కళాత్మక లక్షణాలను వివరించును. | |
| 04AE35 | ప్రకృతిలోని వివిధ కాలాలను చూపడానికి సహజ కాంతిని ఉపయోగించును |
| 04AE36 | పాఠ్యపుస్తకంలోని ఒక అంశాన్ని లేదా కవితను ప్రదర్శించేటప్పుడు సహజమైన పదార్థాలను ఉపయోగించును. |
| 04AE37 | మనవ శరీర కృత్యాల ద్వారా ప్రదర్శనలో సహజ వనరుల మూలకాల ఆకృతులను చేయారుచేయును. |
| **సామర్థ్యం : C - 4.2 :** స్థానిక కళాకరులు మరియు సంస్కృతి గురించి ఉత్సాహాన్ని చూపును. | |
| 04AE38 | పరిసరాలలో జరుపుకునే పండుగలు, వేడుకలను చూడటంలో ఆనందాన్ని పొందును. |
| 04AE39 | స్థానిక కళాకారుల గురించి వారి కళ గురించి తెలుసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు కళకు తగిన విధంగా స్పందించును. |

| విషయం : సంగీతం | |
|---|---|
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 1 :** కళా మాధ్యమం ద్వారా మానవ భావనల అన్వేషణ, ప్రదర్శన మరియు అభివ్యక్తీకరణకు ఆత్మవిశ్వాసాన్ని అనుభవాల ద్వారా అభివృద్ధి చేయుట. | |
| **సామర్థ్యం : C - 1.1 :** పరిచితమైన సంగీత కళ సాధన మరియు ప్రదర్శన ఉత్సాహంతో చేయును. | |
| 04AE40 | పరిచిత సంగీతాన్ని శ్రద్ధగా విని ప్రదర్శించును |
| 04AE41 | పాటలను సాధన చేయునపుడు చేతులు ఊపుట, చప్పట్లు కొట్టుట అలాగే చిటికెలను ఉపయోగించును. |
| **సామర్థ్యం : C - 1.2 :** సంగీత కళలో సామూహికంగా పని చేయునపుడు సొంత ఆలోచనలు మరియు ప్రతిస్పందనల గురించి చర్చించును | |
| 04AE42 | దేశభక్తిపై గల పాటల ద్వారా జాతీయ సమైక్యత యొక్క ప్రాముఖ్యతను గుర్తించును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 2 :** కళల సాధనకు తను కల్పనా శక్తి మరియు సృజనశక్తిని స్వేచ్ఛగా ఉపయోగించును | |
| **సామర్థ్యం : C - 2.1 :** వివిధ రకాల గానాలు, వాద్యాల, ( డ్యూయెట్, యుగళ మరియు సమూహ) సంగీత కూర్పుల నుండి పాటలు మరియు తాళాల సాధన మరియు ప్రదర్శనలను చేయుట | |
| 04AE43 | గానం మరియు వాద్య సంగీతంలోని యుగళగీతాలు మరియు సమూహ సంగీత రూపాలను అభ్యసించి ప్రదర్శించును. |
| 04AE44 | గానం మరియు వాద్యాల లోని యుగళ మరియు సమూహ సంగీత రకాలను సాధన చేసి ప్రదర్శించును. |
| **సామర్థ్యం : C - 2.2 :** పాటలు మరియు అభివ్యక్తీకరణ ద్వారా ప్రదర్శించిన వివిధ సంగీత శైలీలలో సంగీత కళాంశాలను (లయ, పీచ్, రాగం, భావోద్వేగం ) పోల్చి వాటి మధ్య తేడాలను వివరించును. | |
| 04AE45 | పాటలను వినడం ద్వారా వివిధ రకాల పాటల మధ్య తేడాను గుర్తించును. |
| 04AE46 | శాస్త్రీయ సంగీతంలోని స్వరాలు మరియు అలంకారాలను క్లుప్తంగా వివరించును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 3 :** కళలోని ప్రాథమిక ప్రక్రియలు, సాహిత్యాలు, మరియు పద్ధతులను ఆవిష్కరించును. | |
| **సామర్థ్యం : C - 3.1 :** సంగీత కళను ప్రదర్శించేటప్పుడు శబ్దాలు, వాయిద్యాలు మరియు వాటి కలయికను ఎంచుకోవడంలో వివిధ ఆలోచనలను సూచించును | |
| 04AE47 | పరిసరాలలోని సంగీత ఉపయోగ ధ్వనులను విని అనుకరించును. |
| 04AE48 | అందుబాటులోనున్న సాహిత్యాలను ఉపయోగించి సంగీత ప్రదర్శనలు చేయును. |
| **సామర్థ్యం : C - 3.2 :** ప్రదర్శన మరియు సాధన భాగస్వామ్యం కావటానికి సంగీతం ఎంచుకొనునపుడు వివిధ ఆలోచనలు సూచించును. | |
| 04AE49 | అభంగ్ మరియి పోవాడా ప్రదర్శనలో ఉపయుక్తమైన వాద్యాలను ఎంచుకొని ఉపయోగించును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 4 :** ప్రాంతీయకళలుమరియుసంస్కృతికసంప్రదాయంలోనిసౌందర్యసంబంధస్పృహనుపెంపొందించుటకు పరిచయం చేయుట | |
| **సామర్థ్యం : C - 4.1 :** ప్రకృతిలోని సంగీత అంశాలను గుర్తించును మరియు వాటి కళాత్మక లక్షణాలను వర్ణించును. | |
| 04AE50 | ప్రకృతిలోని వివిధ ధ్వనులను పరిశీలించి అనుకరించును. |
| 04AE51 | స్థానిక పండుగలు ఉత్సవాలకు సంబంధించి సంగీత వివరాలను చెప్పును. |
| **సామర్థ్యం : C - 4.2 :** స్థానిక కళాకారులు మరియు సంస్కృతి గురించి ఉత్సుకత చూపును. | |
| 04AE52 | స్థానిక సంప్రదాయక కళారకాల సమాచారాన్ని తెలుపును. |
| 04AE53 | స్థానిక సంప్రదాయక సంగీతం ద్వారా ప్రజా జీవనం మరియు సంస్కృతి యొక్క పరిచయం వివిరించును. |

| విషయం : నృత్యం మరియు కదలికలు (భంగిమలు) | |
|---|---|
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 1 :** కళా మాధ్యమం ద్వారా మానవ భావనల అన్వేషణ, ప్రదర్శన మరియు అభివ్యక్తీకరణల ఆత్మవిశ్వాసం అనుభవం ద్వారా పెంపొందించుకోవడం. | |
| **సామర్థ్యం : C - 1.1 :** పరిచితమైన నృత్య కదలికలు సాధన మరియు ప్రదర్శన ఉత్సాహంతో ప్రదర్శించును. | |
| 04AE54 | సుపరిచితమైన నృత్యంలో శారీరక కదలికలను క్రమబద్ధంగా మరియు లయబద్ధంగా ప్రదర్శించును. |
| **సామర్థ్యం : C - 1.2 :** నృత్యం మరియు కదలికలలో సమూహ ప్రదర్శనల సమయంలో ఆలోచనలు మరియు ప్రతిస్పందనలను చర్చించును. | |
| 04AE55 | నృత్యం మరియు కదలికల సమూహ ప్రదర్శనలో పాల్గొనును |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 2 :** కళా సాధన కోసం తమ ఊహాశక్తిని మరియు సృజనాత్మకతను స్వేచ్ఛగా ఉపయోగించుట | |
| **సామర్థ్యం : C - 2.1 :** రోజువారి కార్యకలాపాలు మరియు వ్యక్తిగత అనుభవాల ఆధారంగా నృత్యం మరియు కదలికల క్రమాలను సృష్టించి ప్రదర్శించును. | |
| 04AE56 | దైనందిన జీవనంలో చేయబడి శారీరక కదలికలు నృత్యం ద్వారా లయబద్ధమై పద్ధతిలో వేదికపై ప్రదర్శించును. |
| **సామర్థ్యం : C - 2.2 :** తరగతిలో పరిచయం చేసిన వివిధ నృత్య భంగిమల శైలీలో అభివ్యక్తి తాళం, ముద్ర మరియు విషయం వంటి వాటిని సామ్యభేదాల ఆధారితంగా పోల్చును. | |
| 04AE57 | నృత్యాత్మక భంగిమల ద్వారా రెండు తాళాలు అర్థంచేసుకొని వాటిని పోల్చును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 3 :** కళలోని మౌళిక ప్రక్రియలు, సాహిత్యాలు మరియు పద్ధతులను ఆవిష్కరించును. | |
| **సామర్థ్యం : C - 3.1 :** నృత్యంలో ఉపయోగించెడి వాద్యాలు, దుస్తులు కృతిక్రమములు, నృత్యంలోని ఇతర వ్యవస్థల వంచి వాటిని ఎంచుకొనును. | |
| 04AE58 | నృత్యానికి కావలసిన పాటలకు నృత్యాలను ఎంచుకొనును. |
| 04AE59 | నృత్యంలో ఉపయోగించాల్సిన అంశానికి అనుగుణంగా వివిధ శారీరక కదలికలను ఎంచుకొనును. |
| **సామర్థ్యం : C - 3.2 :** నృత్యం మరియు కదలికల క్రమాన్ని ఎంచుకునేటప్పుడు ప్రదర్శనలు మరియు రిహార్సల్స్ లో పాల్గొనేటప్పుడు ఆలోచనలును ఉపయోగించును. | |
| 04AE60 | సొంత ఊహా శక్తితో పరదాపై ఆధారిత నృత్యం మరియు కదలికల ద్వారా ప్రదర్శించును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం : CG - 4 :** ప్రాంతీయ కళా మరియు సాంస్కృతిక సంప్రదాయక సౌందర్యసంబంధ భావనల విస్తృతిని తెలుసుకోవడం. | |
| **సామర్థ్యం : C - 4.1 :** ప్రకృతిలో సంగీత సంబంధ అంశాలను గుర్తించును, వాటి కళాత్మక లక్షణాలను వర్ణించును. | |
| 04AE61 | నృత్యంలోని కదలికలు మరియు ప్రకృతిలోని కదలికలను పోల్చి వాటి కళాత్మకంగా వర్ణించును. |
| **సామర్థ్యం : C - 4.2 :** స్థానిక కళారకాలు మరియు సంస్కృతి గురించి తెలుసుకొనుటలో ఉత్సాహం చూపును. | |
| 04AE62 | సంస్కృతి ప్రాముఖ్యతను వివరించే స్థానిక కళారకాలను ఉత్సాహంతో ప్రదర్శించును. |

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

# విషయసూచిక

## దృశ్యకళ


| పాఠం | పుట సంఖ్య |
|---|---|
| 1. నగిషీల గమ్మత్తు | 01 |
| 2. అక్షరాల ప్రపంచంలో | 10 |
| 3. వస్తువుల ప్రపంచంలో | 14 |
| 4. నా చిత్రం మరియు నా ఊహలు | 17 |
| 5. త్రిమితీయ కళాకృతులు | 21 |


## రంగస్థలం


| పాఠం | పుట సంఖ్య |
|---|---|
| 6. పదండి అభినయం చేద్దాం | 26 |
| 7. నాటకానికి తయారవుదాం | 31 |
| 8. పదండి కళావేదికపైకి | 38 |


## సంగీతం


| పాఠం | పుట సంఖ్య |
|---|---|
| 9. అందరం కలిసి పాడుదాం | 45 |
| 10. ఒంటరి (సోలో), యుగళ మరియు సామూహిక గీతాలు | 51 |
| 11. సంప్రదాయక గీతాలు | 57 |
| 12. స్వరాల తీగ | 64 |
| 13. లయను పట్టుదాం పదండి | 67 |


## నృత్యం మరియు కదలిక


| పాఠం | పుట సంఖ్య |
|---|---|
| 14. ఆనందంగా నాట్యమాడుదాం | 73 |
| 15. నృత్యమయ జీవనం | 78 |
| 16. నృత్య భాగస్వామి | 83 |
| 17. సాంప్రదాయక నృత్యం | 87 |
| 18. కళా సంస్కృతి | 91 |

# దృశ్యకళ



# 1. నగిషీల గమ్మత్తు

రేఖాంకనం అనగా రేఖలను వివిధ రకాలుగా గీసి చేసిన దానినే రేఖాటనం అంటారు. చిత్రకళలో రేఖాంకనానికి చాలా ప్రాముఖ్యత ఉంది. రేఖలతో మనం వివిధ ఆకారాలు, చిత్రాలు మరియు వస్తువులు తయారు చేయవచ్చు. రేఖాంకనం వల్ల చిత్రరేఖాటనంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

నగిషీపనులను తయారుచేయునపుడు రేఖల ఉపయోగం చాలా ప్రాముఖ్యతను కల్గియుంటాయి. వివిధ రకాల రేఖలనుపయోగించి అందమైన నగిషీలు తయారుచేయవచ్చు. పూలు, ఆకులు, జ్యామితీయ, అలంకార ఆకారాల రూపంలో ఆకర్షణీయమైన నగిషీ తయారవుతుంది. రేఖాంకనం సాధన చేయడం ద్వారా మరింత అందమైన, ఆకర్షణీయమైన నగిషీపని తయారు చేయవచ్చును. రేఖాంకనం చేయగల్గడం అనేది నగిషీపని చేయుట ఒక ప్రాథమిక సాధనం.

నగిషీపనులలో వివిధ రకాల రేఖలు, ఆకారాలు, రంగులు, అల్లికలు మరియు ముద్రితులను ఉపయోగించి ఆకర్షణీయమైన, అందమైన చిత్రాలు తయారు చేయవచ్చును.

ప్రకృతిలోని వివిధ అంశాలను ఉపయోగించి కూడా అందమైన కళాఖండాలను సృష్టించవచ్చును. ఇది మన సృజనాత్మకతను, సౌందర్య స్పృహను పెంచడానికి సహాయపడుతుంది.

## రేఖలతో ఆడుదాం:

**రేఖల రకాలు మరియు వాటి నమూనాలతో జతపరుచుము.**

| 'అ' విభాగం | 'బ' విభాగం |
|---|---|
| **రేఖల రకాలు** | **రేఖలు నమూనాలు** |
| 1. పాము వంకల రేఖలు | అ)  |
| 2. నిలువు రేఖలు | బ) |
| 3. అడ్డ రేఖలు | క)  |
| 4. ఏటవాలు రేఖలు | డ)  |
| 5. ఖండిత రేఖలు | ఇ) |

- విద్యార్థులకు సులభ రేఖల ద్వారా ప్రారంభించి క్రమంగా ఆకృతులు, నమునాలను తయారు చేయుటకు మార్గదర్శనం చేయండి.
- పెన్సిల్/పెన్ను ఇవియేగాకుండ ఇతర ఏవేని సాధనాలను ఉపయోగించి రేఖల రకాలను సాధన చేయించండి.

CG –2
C– 2.1
LO–04AE08

- చిత్రాలలోని వివిధ అంశాలు/వస్తువులు చూసి అందులోని రేఖల రకాలను శోధించి రాయుము.

1) జంతికలు



..........................................................

2) నీటి అలలు



..........................................................

3) ఎత్తైన భవనం



..........................................................

4) చీమల వరుస



..........................................................

- రేఖలను ఉపయోగించి చిత్రాకృతిని పూర్తి చేద్దాం.

కింద ఇచ్చిన 'అ' చిత్రాన్ని పరిశీలించండి. వివిధ రేఖలను ఉపయోగించి 'బ' చిత్రాకృతిని పూర్తిచేయండి.



అ



బ

- నగిషీపని చేయునపుడు వారి సొంత సృజనాత్మకతకు చైతన్యం చేయాలి. సందర్భానికి సేకరించబడిన చిత్రాలు, వీడియోలు చూపండి.

CG –2
C– 2.1
LO–04AE08

- కింద ఇచ్చిన పెద్ద గడిలోని ప్రతి చిన్న గడిలో వివిధ రేఖల రకాలను ఉపయోగించి చిత్రాన్ని పూర్తి చేయుము.



- చిత్రాకృతిని పూర్తి చేయుము.

అంకెలు మరియు అక్షరాల ద్వారా రేఖకు ఎడమ వైపున నిర్మాణం ఇవ్వబడినది. దానికి అనుగుణంగా కుడివైపున ప్రతిబింబ నిర్మాణాన్ని గీయుము.





కింది చిత్రాకృతిని పూర్తి చేసి అందులో నచ్చిన రంగులు నింపండి.



- రేఖలు గీయడం సాధన చేసి నగిషీపనులు చేయుటకు ప్రోత్సహించండి.

CG -1/2
C- 1.2/2.1
LO-04AE07
/08

## ప్రకృతి సంబంధ ఆకారాల చిత్రాకృతులు తయారుచేద్దాం.

ఆకులు, పూలు లేదా వివిధ ప్రకృతి సంబంధ ఆకారాలను ఉపయోగించి చిత్రాకృతిని పూర్తిచేయుము. మీ ఇష్టానుసారం మందమైన లేక పలుచని రంగులలో వేయండి.



**గుర్తుంచుకోండి:**
ఒకటి లేదా రెండు అక్షరాలను పునరావృతంగా గీసి అందులో రంగులు లేసినచో అందమైన నగిషీ తయారవుతుంది.

## చిత్రాకృతులతో నగిషీ తయారు చేద్దాం.

1. కింద కొన్ని చిత్రాకృతులు చూపబడినవి. అందులో సరియైన చిత్రాకృతిని ఉపయోగించి కింది చిత్రం పూర్తిచేయుము.





2. చిత్రకళ నోటుబుక్కులో చీర అంచుకై నగిషీతయారు చేసి అందులో ఆకర్షణీయమైన రంగులు వేయండి.

- కృత్యం చేయనపుడు విద్యార్థులకు మార్గదర్శనం చేయండి.

CG -1
C- 1.1
LO-04AE03

### అల్లిక మరియు నగిషీపనులు

- **వస్తువులను ప్రత్యక్షంగా స్పర్శించి అవి ఎలా ఉన్నాయో వర్ణించండి.**
  ఉదా. గాజు, దూది, వస్త్రం, రాయి మరియు ఆకుల వంటి వస్తువులను స్పర్శించి వాటిని వర్ణించండి. ప్రియమైన బాలమిత్రులారా, మీరు స్పర్శ ద్వారా అనుభవించి, వాటి నుంచి ఏమి నేర్చుకున్నారో. ఆ స్పర్శజ్ఞానాన్ని చిత్ర భాషలో **అల్లిక (టెక్చర్)** అంటారు.
- మనం తాకినపుడు గరుకుగా, నునుపుగా, కొచ్చెగా లేదా మృదువుగా అనిపించే ఉపరితల భాగాన్ని **'స్పర్శాత్మక అల్లిక'** అంటారు.
- తాకకుండానే ఒక ఉపరితల భాగం గరుకుగా, నునుపుగా, కొచ్చిగా ఉన్నట్లుగా గ్రహించడాన్ని **'దృశ్యాత్మక అల్లిక'** అంటారు. కొన్నిసార్లు మనం ఉబ్బెత్తుగా ఉండే ముద్రలను కూడా నగిషీపనులతో అల్లికగా ఉపయోగించవచ్చు. కాబట్టి మనం ఈ ముద్రలతో గమ్మత్తైన అనుభవాన్ని, తీసుకొందాం.

### ముద్రలు గుర్తించండి.

కింది చిత్రాలలో ఉన్న ముద్రలను పరిశీలించి గుర్తుపట్టండి. చిత్రాల కింద రాయండి.






__________ __________ __________ __________

- ఇలా వివిధ ముద్రల పనిద్వారా కుండా నగిషీలు చేయవచ్చు. వివిధ వస్తువుల ముద్రలను కాగితంపై తీసుకోవచ్చును. ఉదా. గోనెసంచి, బంగాళదుంప, చేతి వేళ్ళముద్రలు మొదలైనవి.
- కాగితంపై ఇంకను ముద్రించగల ఇతర వస్తువుల జాబితాను చేయండి.

**గుర్తుంచుకోండి.**

ముద్రలు వేయడానికి జలవర్ణాలను ఉపయోగించాల్సి ఉంటుంది. ముద్రలు వేయునపుడు రంగులు చాలా పలుచగా కాకుండ ఉండునట్లు జాగ్రత్తలు పడాలి.

- వివిధ ఆకృతులనుపయోగించి నగిషీపనులు చేయించండి.

CG -3
C- 3.1
LO-04AE14
LO-04AE15

## ముద్రలతో నగిషీలు :

**మీ నోటు బుక్‌లో మీకు నచ్చిన ఏదైనా పెద్ద ఆకారాన్ని గీయండి. అందుబాటులో ఉన్న సామగ్రిని ఉపయోగించి రకరకాల ముద్రలు వేసి ఆ ముద్రల చిత్రాన్ని తయారు చేయండి.**

## అల్లిక మరియు కొలాజ్

**వివిధ రకాల అల్లికలు తీసుకొని వాటితో ఒక కొలాజ్ ను తయారు చేద్దాం.**

ఇంట్లోని అనేక వస్తువులను ఉపయోగించి మనం అల్లికను తయారు చేయవచ్చును. ఉదా. కిటికి అద్దాలు, నాణాలు, చెట్టు బెరడు మొదలగునవి.

వివిధ వస్తువులపై కాగితాన్ని ఉంచి దానిపై రంగు పెన్సిల్‌తో రుద్దడం ద్వారా మీరు వాటి ఆకృతులను పొందవచ్చును. వాటిని వివిధ ఆకారాలుగా కత్తిరించి కాగితంపై అతికించి మీ నగిషీ చిత్రాలుగా సృజనాత్మకంగా ఉపయోగించండి. ఇప్పుడు కింది నమూనా చిత్రాన్ని చూడండి. కేవలం అల్లిక నిర్మాణంవల్ల చిత్రానికి మరింత గమ్మత్తు చేకూరుతుంది.





- అల్లిక నిర్మాణ చేయుటకు సమూహంలో చర్చింపచేసి విద్యార్థుల సృజన శక్తికి ఉత్తేజాన్ని ఇవ్వండి.

CG -3
C-3.1
LO-04AE14
LO-04AE15

### కృత్యం చేసి చూద్దాం !

పెద్ద కాండంగల చెట్టు చిత్రం గీయండి. చెట్టు ఆకులు, వేరుశనగ పొట్టు, రంగోలి (ముగ్గు), మన్ను, ఇసుక, పుల్లలు వీటిలో ఏ వస్తువులు ఉపయోగిస్తే చెట్టు కాండం స్పర్శ తెలుస్తుందో వాటిని గుర్తించండి. ఈ కృత్యం మీ చిత్రకళ నోటుబుక్కులో చేయండి.

### ప్రకృతి అంశాలను ఉపయోగించి నగిషీలు తయారు చేద్దాం.

ప్రకృతిలోని అంశాలను ఉపయోగించి స్వేచ్ఛగా నగిషీలు తయారు చేద్దాం. ఉదా. శంఖువులు, గవ్వలు, ఆకులు – పూలు, రాళ్ళు, మొదలగునవి.











మీ పరిసరాలలోని ప్రకృతి అంశాలను ఉపయోగించి మీరు కూడా ఒక నగిషీ తయారు చేసి మీ ఉపాధ్యాయునికి చూపండి.

### గ్రీటింగ్ కార్డు తయారు చేద్దాం.

బజారులో లభించే గ్రీటింగ్ కార్డులు కొనుటకంటే స్వయంగా తయారు చేసిన కార్డు మీ స్నేహితులకు ఇచ్చినచో వారికి అధిక ఆనందం కల్గుతుంది.

- ప్రకృతిలో లభించే అంశాలతో అలంకరించుటను ప్రోత్సహించండి.
- తప్పులు చూపుటకు బదులు కొత్త ప్రయోగాలు చేయుటకు ప్రోత్స హించండి.

CG –3
C– 3.2
LO–04AE16
LO–04AE17

ప్రకృతి అంశాలతో చేసిన వస్తువులను ఉపయోగించి మనం, స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుటకు నగిషీ (గ్రీటింగ్ కార్డు) తయారు చేద్దాం.

ఇందుకొరకు చెట్ల ఆకులు, పుల్లలు, చేతి వేళ్ళ ముద్రలు, కాగితపు ముక్కలు మొదలగునవి ఉపయోగించవచ్చును.

ఒక దళసరి కాగితాన్ని తీసుకోండి. దానిపై చెట్ల ఆకులు, పుల్లలు మొదలగునవి నమూనా అంశాలు చిత్రంలో చూపిన విధంగా కాగితంపై అతికించి అందమైన శుభాకాంక్షల కార్డు తయారు చేయండి.

**గుర్తుంచుకోండి:** కృత్యం చేయునపుడు రాలిపోయిన రకరకాల చెట్ల ఆకులు ఉపయోగించండి.









- అందుబాటులోనున్న ప్రకృతిలో లభించే సాహిత్యాలను ఉపయోగించి చేయుటను సాధన చేయించండి.
- ప్రత్యేక సాహిత్యాలు కావాలని బలవంతం చేయవలదు.

CG -1/3
C- 1.1/3.2
LO-04AE03
LO-04AE16

**రంగులతో ఆడుదాం పద !**

నేడు మనం రంగులతో ఒక మ్యాజిక్ చూడబోతున్నాం. ఈ కృత్యం చేసి మీరు అతిసుందరమైన, ఆకర్షణీయమైన నగిషీ తయారు చేయవచ్చు..

- ముందుగా ఒక తెల్లని కాగితం తీసుకోండి. దానిని సరిగ్గా మధ్యకు మడచి పెట్టండి. ఇప్పుడు మరల కాగితాన్ని విప్పండి. మీకు నచ్చిన రంగు చుక్కలు చిన్నవి పెద్దవి కొన్నింటిని వేయండి. కాగితానికి ఒక ప్రక్కన వేయండి. తర్వాత మెల్లగా మళ్ళీ కాగితాన్ని మడిచి దానిపై చేతిలో తేలికగా నొక్కండి. ఆ తర్వాత జాగ్రత్తగా కాగితాన్ని తెరిచి నొప్పి చూడండి.
- ఈ విధంగా మీరు వివిధ రంగులు ఉపయోగించి కొత్తకొత్త ప్రయోగాలు చేసి చూడండి. దీని ద్వారా మీకు రంగులతో కూడిన ఒక ప్రత్యేకమైన టెక్చర్ లభిస్తుంది. ఈ అందమైన నగిషీని ఉపయోగించి మీ స్నేహితులకు కొరకు ఒక మంచి గ్రీటింగ్ కార్డు తయారు చేయవచ్చు.



## నా కృత్యం

౧) కాగితపు సంచి తయారుచేసి దానిద్వారా మీరు నేర్చుకొన్న పద్ధతి, ముద్రలు ఉపయోగించి అలంకరించండి.

౨) వివిధ ప్రకృతి అంశాలు అలాగే మానవ నిర్మితి అంశాలను ఉపయోగించి అందమైన బుక్ మార్క్/ గ్రీటింగ్ కార్డు తయారు చేయండి.

౩) ఆకులు-పూలను ఉపయోగించి అలంకరించుటకు రంగోళి తయారు చేయుము.

- కాగితంపై వివిధ రంగుల చుక్కలు వేసి కళాకృతులను తయారు చేయించండి.

CG -3
C-3.1
LO-04AE14
LO-04AE15

# 2 . అక్షర ప్రపంచంలో.....

బాలమిత్రులారా, చిత్రాల మాదిరి అక్షరాలు కూడా అందంగా ఉండటం చాలా ముఖ్యం. అక్షర లేఖనం అనగా, స్వచ్ఛంగా, శుభ్రంగా, స్పష్టంగా మరియు చదవడానికి వీలుగా రాసే కళ. కానీ దానికి సాధన చాలా ముఖ్యం.

స్వేచ్ఛాయుత రేఖలు గీయుటద్వారా మీ చేతులకు నియంత్రణ పెరుగుతుంది. అక్షరాలు రాయుటకు దోహదపడుతుంది.

**రేఖలు మరియు అక్షరాలను సాధన చేద్దాం.**







ఇచ్చిన వివిధ రేఖలు రెండు గీతల నోటుబుక్కుతో గీయడం సాధన చేయండి.

నాల్గు గీతల నోటుబుక్కులో ఆంగ్ల అక్షరాలు మరియు అంకెలు రాయడం సాధన చేయండి.

గత తరగతిలో మనం అక్షరాల అవయవాలు, వంకలు మొదలగు వాటిని సాధన చేశాము. ఈ సంవత్సరం సంయుక్తాక్షరాలను, పదాలను సాధన చేద్దాం. కింది ప్రక్కన ఇచ్చిన అక్షరాలు చూడండి. వాటిని మీ నోటుబుక్కులో సాధన చేయండి.

సుస్వాగతము
మహారాష్ట్ర
శిల్పకళ
పుస్తకము

- వివిధ రకాల అక్షర లేఖనం సాధన చేయించండి.
- విద్యార్థులను ప్రత్యక్షంగా అక్షర మలుపులు, అక్షరలేఖన నమూనాలను చూపండి.

CG -1
C- 1.2
LO-04AE05

## వివిధ మాధ్యమాలద్వారా అక్షర లేఖనం చేద్దాం.

వివిధ మాధ్యమాలను ఉపయోగించి అక్షరలను సాధన చేద్దాం.

1. వేళ్ళతో గాలిలో అక్షరాలను గీసి వాటిని స్నేహితులను గుర్తించమని చెప్పండి.
2. ఇసుక లేక మట్టిలో అక్షరాలను గీయండి.
3. పెన్ను, పెన్సిల్ సహాయంతో లేఖనం సాధన చేయండి.
4. స్కెచ్ పెన్, రంగు సుద్దముక్కల సహాయంతో అక్షరలేఖనం చేసి చూడండి.

పెన్సిల్ లేఖనం →



పెన్ను లేఖనం →



స్కెచ్‌పెన్ లేఖనం →



రంగు సుద్దముక్క →



## సామెతల పట్టీలు తయారు చేద్దాం.

మనం తరగతిలో అనేకసార్లు పెద్దపెద్ద చార్టులు లేదా సామెతల పట్టీలు తగిలించినవి చూస్తుంటాము. వాటిపై అక్షరాలు పెద్దవిగా, స్పష్టంగా చదువగలిగేల ఉండాలి. ఈ సాహిత్యాలను ఆకర్షణీయ పద్ధతిలో ఎలా తయారు చేయంలో ఈ క్రింది దశలను అర్థం చేసుకొని సాధన చేద్దాం.

1. ఒక ఆయిల్ పేస్టల్‌ను తీసుకొని దాని చివర ఏటవాలుగా కట్ చేయండి
2. పేస్టల్‌ను చేత్తోపట్టుకొని చిత్రంలో చూపిన విధంగా లేఖన సాధన చేయండి.
3. సాధన చేసిన తర్వాత తరగతిలో సామెతల పట్టీలు లేదా చార్టులుపై లేఖనం చేయండి.







- వివిధ మాధ్యమాలను ఉపయోగించి అక్షర లేఖనం సాధన చేయించండి.

CG -1
C- 1.2
LO-04AE05
LO-04AE06

మ

## అక్షరం గీసి అలంకరించండి.

మీ పేరులోని మొదటి అక్షరం గీసీ/రాసి దాన్ని మీకు నచ్చిన మాధ్యమంలో అలంకరిద్దాం. అందుకోసం దారం, ఆకులు-పూలు, గింజలు, ముగ్గు, పూసలు, జనపనారదారం, లేదా మీకు నచ్చిన సాహిత్యాలను ఉపయోగించండి.







## ముక్తహస్త రేఖాటన

- అంకెలు-అక్షరాల నిర్మాణం చేదాం.
- గీతకు ఎడమ ప్రక్కన ఇచ్చిన ఆకారాలను చూసి కుడివైపున రేఖాటన చేసి రంగువేయండి.



- అక్షరాల ఆకారాలు, ఎత్తు మరియు దూరం, వీటిని ప్రత్యక్షంగా గీసి చూపండి.

CG -1
C- 1.2
LO-04AE07

## అక్షరాలు, అంకెలతో చిత్రం గీద్దాం

**అక్షరాలు మరియు అంకెలను ఉపయోగించి చిత్రరేఖాటన చేద్దాం.**

**1. కింది వాక్యాలను సమతుల్యంగా రాయడం సాధన చేద్దాం.**

- నా అక్షరాలే నా గుర్తింపు

.............................................................................................

- ప్రకృతి మన గురువు.

.............................................................................................

- భారతదేశం నా మాతృభూమి.

.............................................................................................

- INDIA IS MY COUNTRY.

.............................................................................................

- SAVE TREES, SAVE EARTH.

.............................................................................................

## నా కృత్యం

1) పాఠ్యపుస్తకంలోని ఏదేని పరిచ్ఛేదం/పద్యం/కవిత పెన్ను, పెన్సిల్, స్కెచ్‌పెన్ వీటిలో ఏదేని సాధనంతో రాయుము.
2) గ్రీటింగ్ కార్డు తయారుచేసి అందులో సముచితమైన వాక్యాలు రాయండి.
3) ఒక నినాద వాక్యం పట్టీపై తయారు చేయండి.
4) బోర్డుపై అందరు అందంగా పెద్దపెద్ద అక్షరాలలో సువిచారం/ సామెత/ నీతివాక్యం రాయండి.

- అందమైన, స్పష్టమైన అక్షరలేఖనానికి పెన్సిల్‌ను సరైన పద్ధతిలో పట్టుకొనే విధానాన్ని అలవాటు చేయించండి.
- కావలసినంత సాధన చేయించండి. బోర్డుపై రాయుటకు ప్రోత్సహించండి.
- వివిధ శైలిలలో అక్షరలేఖనం చేసే చేయుటకు ప్రయత్నించమని చెప్పండి.

CG -1
C- 1.2
LO-04AE05
LO-04AE06

# 3. వస్తు ప్రపంచంలో

వస్తుచిత్రం అనగా మన పరిసరాలలో కనిపించే వస్తువులను గమనించి వాటిని ఖచ్చితంగా చిత్రించే ప్రక్రియ పూలు, పండ్లు, పాత్రలు ఆట బొమ్మలు లేదా పాఠశాల సంబంధ వస్తువులు చిత్రాలు ఇందులో గీయ వచ్చును. వస్తుచిత్రం గీయునపుడు ఆ వస్తువు ఆకారం, ప్రమాణం, రంగు, ఛాయ, ప్రకాశం మరియు అల్లిక (టెక్చర్) మొదలగువాటిపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. వస్తువుల చిత్రం గీయునపుడు రంగులను ఉపయోగించి గీసిన చిత్రం మరింత అందంగా వస్తుంది.

వస్తుచిత్ర లేఖనం సాధన చేయుట వల్ల పరిశీలనాశక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

## ఆకారాలతో వస్తువుల చిత్రం గీద్దాం

రేఖలతో ఆకారాలను తయారు చేయుటను మనం నేర్చుకొన్నాం. ఇప్పుడు మౌలిక ఆకారాలతో నిత్యజీవన వాడుకలోని వస్తువులు చిత్రాలను తయారు చేయవచ్చును. దీనిని మనం కింది కృత్యం ద్వారా చూద్దాం.



- విద్యార్థులకు వస్తువులను ప్రత్యక్షంగా చూపి వాటిని పరిశీలించమని చెప్పి వాటి ఆకారాలను గుర్తించమని చెప్పండి.
- సులభ సాధ్యమైన ఆకారాలలోని వస్తువుల రేఖాటననుంచి ప్రారంభించండి.

CG -2
C- 2.1
LO-04AE09

## చుట్టుప్రక్కలలోని వస్తువుల రేఖాటన చేద్దాం.



- మీ బ్యాగులోని ఏవేని రెండు వస్తువుల రేఖాటన చేసి రంగు వేయండి.

బ్యాగులోని వస్తువుల జాబితా తయారు చేసి అందులోని రెండు లేదా మూడు వస్తువులను ప్రత్యక్ష రేఖాటన కింద ఇవ్వబడిన స్థలంలో చేయుము. ఆ వస్తువులు ఏ మౌలిక ఆకారాలతో పోలి ఉన్నాయో చెప్పండి.

వస్తువుల రేఖాటన చేయునపుడు ఎటువంటి యాంత్రిక సాధనాలను ఉపయోగించకూడదు.

## వస్తువుల ఆకారాలలోని భేదం గుర్తించుదాం.

- చిత్రంలోని వస్తువుల పేర్లు గుర్తించుము.
- అన్నింటిలో పెద్ద వస్తువు ఏది.
- చిత్రంలోని ఒకేమాదిరి వస్తువుల పేర్లు చెప్పండి.
- ఏ వస్తువులు గుండ్రంగా కనిపిస్తున్నాయి.
- బకెట్టుకి, పెట్టెకి మధ్య తేడా ఏమిటి?
- ఆపిల్‌కి, బంతికి మధ్య ఎటువంటి సారూప్యత కనిపిస్తుంది.
- మీ నోటుబుక్కులో పై చిత్రాన్ని గీయండి.



- రోజువారి వస్తువులను గమనించి వాటి చిత్రాలను గీయమని చెప్పండి.
- తరగతిలో ప్రత్యక్ష వస్తువులను (పండ్లు, పాత్రలు, బొమ్మలు) ఉంచి పరిశీలన ద్వారా చిత్రం గీయమని చెప్పండి.

CG –2
C– 2.1/2.2
LO–04AE10
LO–04AE11
LO–04AE12

## వస్తువుల రేఖాటన చేద్దాం !

మనకు లభించే కొన్ని ప్రకృతి అంశాలను ప్రకృతి నిర్మిత అంశాలు అని, కొన్ని మానవుడు స్వయంగా తయారు చేసిన వాటిని మానవ నిర్మిత వస్తువులు అని అంటారు. ఈ విషయాన్ని మనం గత తరగతిలో చదువు కొని యున్నాయి.

- ప్రకృతి నిర్మిత, మానవ నిర్మిత వస్తువులను ప్రత్యక్షంగా పరిశీలించి నోటుబుక్కులో రేఖాటన చేయండి.

(ఉదా: బకెట్టు, మగ్గు, గ్లాసు, బంతి, చెట్ల ఆకులు, పూలు, కొబ్బరి, అరటి మొదలగునవి)



## నా కృత్యం

1) ఇంట్లోని ఏవేని రెండు వస్తువుల ఎన్నుకొని వాటి చిత్రాలను గీసి రంగువేయుము.
2) పరిసరాలలోని ఏవేని ఐదు వస్తువులను స్వతంత్రంగా రేఖాటన చేయండి.

- మొదట పెన్సిల్‌తో తేలికపాటి స్కెచ్ చేసి తర్వాత క్రమంగా రంగులు నింపండి.
- విద్యార్థులను వేర్వేరు కోణాలలో వస్తువులను చూడమని చెప్పండి.
- చిత్రంలోని సూక్ష్మాంగాలను గమనించడాన్ని అలవాటు చేయండి.

CG –2
C– 2.1/2.2
LO–04AE10
LO–04AE12

# 4. నా చిత్రం మరియు నా ఊహ

**రేఖాటన :** రేఖాటన అనగా రేఖల సహాయంతో చిత్రాన్ని ప్రారంభించుట. మనం చూసిన అంశాలు, సందర్భాలను గుర్తుకు తెచ్చుకొని వాటి చిత్రాలను గీయుటకు రేఖాటన మనకెంతో సహాయపడుతుంది. రేఖాటన వల్ల చిత్రంలోని ఘటకాల సరియైన అమరిక, ఆకారం మరియు ప్రమాణం సక్రమంగా కూర్చవచ్చును. అందువల్ల చిత్రం యొక్క రూపురేఖ స్పష్టంగా మరియు అర్థమగుటకు సులభమవుతుంది. మొదట తేలికపాటి రేఖలతో చిత్రం గీసినచో తప్పులను సరిదిద్దుకోవడానికి సులభమవుతుంది.

స్మరణచిత్రాలు మరియు ఊహాచిత్రాలు గీయుటకు రేఖాటనను సాధన చేయుట అత్యవసరం.

**స్మరణచిత్రం :** మనం చూసినవి, విన్నవి, వివిధ సందర్భాలు, అనుభవాలు, సంఘటనలను జ్ఞాపకం ఆధారంగా గీసిన చిత్రాలను స్మరణ చిత్రాలు అంటారు.

- ఉదాహరణకు పుస్తకంలోని కథ ఆధారంగా సందర్భ చిత్రాన్ని గీయుట.

## స్మరణ చిత్రం గీద్దాం

- పాఠశాలకు వెళ్తున్నపుడు ఏ చెట్లు కనిపించాయి? ప్రకృతిలోని ఏయే అంశాలు కనిపించాయి. పరిసరాలలోని చెట్లు ఎలా ఉన్నాయి? చెట్లపై ఏమేమి కనిపించాయి. అలాగే పరిసరాలలోని మనుషుల కదలికలు కూడా మనం చూస్తుంటాము. ఇందులోని ముఖ్యమైన అంశాలను రేఖాటన చేయు సాధన మనం పెన్సిల్ సహాయంతో మన నోటు బుక్కులో చేద్దాం.



- ప్రతి విద్యార్థి గీసిన చిత్రాన్ని అభినందించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచండి.

CG –1
C– 1.1
LO–04AE01

**స్మరించుకొని చిత్రం గీయండి.**

| విభాగం 'అ' | విభాగం 'బ' | విభాగం 'క' |
|---|---|---|
| ప్రకృతి అంశాలు<br>ఆకులు, పూలు, పక్షులు, చెట్లు, నది, పర్వతాలు, వర్షం | సాంప్రదాయక అంశాలు<br>పండుగలు, ఉత్సవాలు, సాంప్రదాయక ఆటలు, రంగవల్లి, తోరణాలు | ఆధునిక అంశాలు<br>కంప్యూటర్, టి.వి. మోబైల్, పార్క్, మెట్రో |

పై వానిలో ఏవేని ఒక విభాగంలోని కొన్ని అంశాలను ఎన్నుకొని వాటి ఆధారంగా జ్ఞాపకం చేసుకొని నోటుబుక్కులో స్మరణ చిత్రం గీయండి.

- ఎన్నుకొనిన అంశాలను పెన్సిల్తో తేలికగా రేఖాటన చేయండి.
- చిత్ర కూర్పును కాగితానికి సుశోభితంగా వచ్చునట్లు గీయండి. ఎన్నుకున్న అంశాలలో అధికాధికంగా వివరాలను గీసి చిత్రానికి రంగులు వేయడానికి ప్రయత్నించండి.

**చూసిన దృశ్యం ఆధారంగా చిత్రం గీద్దాం.**

- పరిసరాలలోని చూసిన దృశ్యాలను గుర్తుకు తెచ్చుకోవాలి. అందులోని సూక్ష్మాంశాలను గుర్తుంచుకొని రేఖాటన చేయండి.

ఇల్లు లేదా పాఠశాల పరిసరాలలో మీరు మీ స్నేహితులతో కలిసి వివిధ ఆటలు ఆడుతారు. అటువంటి సందర్భాన్ని గుర్తుచేసుకొని చిత్ర రేఖాటన చేసి ఈ రంగులు వేయండి.

**సంఘటన వివరణానుసారం చిత్రం గీద్దాం.**

- అజయ్‌కు తోటలోకి వెళ్ళాడు. అక్కడ అతనికి ఎత్తైన విశాలమైన ఒక చెట్టుకొమ్మపై ఒక పక్షి కూర్చొని పండు తింటున్న దృశ్యం కనిపించింది. చుట్టుప్రక్కల రంగు రంగుల పూలు వికసించి ఉన్నాయి. వాటిపై రంగురంగుల సీతాకోకచిలుకలు ఆనందంగా ఎగురుచున్నవి.

ఈ సంఘటన వివరణానుసారం చిత్రం గీసి రంగులో వేయండి.

- విద్యార్థుల అనుభవాల ఆధారంగా సంఘటన చిత్రాన్ని రేఖాటన చేయుటకు ప్రోత్సహించండి.
- యోగ్యమైన లేదా అయోగ్యమైనవియని బంధాన్ని కలుపకుండా స్వేచ్ఛగా చిత్రం గీయనీయండి.

CG –1
C– 1.1
LO–04AE01
LO–04AE04

## ఊహాచిత్రం

కళ్ళతో కనిపించేదే కాకుండా దానికి అతీతంగా మనసుకు ఏది సూచిస్తుందో దానిని దృశ్యస్వరూపంలో కూర్చుటయే ''ఊహా చిత్రం'' అంటారు. ఊహా చిత్రం వల్ల నూతన ఊహా శక్తి మరియు ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. అలాగే చిత్రకళపట్ల ఆసక్తి మరియు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. అందువల్ల ఊహా చిత్రం అనేది చిత్రకళలలోని ఒక ముఖ్యమైన మరియు ఆనందదాయకమైన ప్రక్రియ.

ఊహా చిత్రాన్ని గీయునపుడు వినూత్నమైన ఆలోచన చేయాలి. ఉదాహరణకు ఎగిరే సైకిల్ లేదా చంద్రునిపైగల పాఠశాల. మనకు నచ్చిన ఊహారేఖలు మరియు రంగుల సహాయంతో ఊహా చిత్రరూపంలో కాగితంపై గీయవచ్చును.

## ఊహతో ఒక చిత్రాన్ని గీద్దాం

ఉదా : ఆకాశంలోని ఇల్లు, కలలో చూచిన గ్రామం, నాకు రెక్కలు ఉంటే.., రంగురంగుల మేఘాలు మొదలగునవి.





- **ఊహించి చిత్రం గీయండి.**

**1. మీ ఊహాశక్తితో అస్తిత్వంలోలేని కొత్త జంతువు చిత్రాన్ని నోటుబుక్కులో గీయండి.**

**2. చంద్రుడిపైకి విహారయాత్రను ఊహించుకొంటూ కాగితంపై చిత్రాన్ని చేయండి.**

- తరగతిలో విద్యార్థుల ఊహాశక్తి వికసించడానికి వీలుకలిగించే వాతావరణాన్ని కల్పించండి.

CG- 1
C- 1.1
LO-04AE02
LO-04AE13

## నా కృత్యం

1. మార్కెట్లో చూసిన ఒక సంఘటన చిత్రాన్ని గీసి రంగులు వేయండి.
2. 'గాలిపటం ఎగురవేసే పిల్లలు' అనే విషయంపై స్మరణచిత్రాన్ని గీయండి.
3. 'రోబోతో ఆడుతున్నట్లు' ఊహించుకొని డ్రాయింగ్ బుక్‌లో చిత్రాన్ని గీయండి.
4. 'చాక్లెట్ హౌస్' ను ఊహించుకొని డ్రాయింగ్ బుక్‌లో చిత్రాన్ని గీయండి.
5. గాలిలో ఎగిరే వాహనాలను ఊహించుకొని డ్రాయింగ్ బుక్‌లో చిత్రాన్ని గీయండి.

- ఏ ఊహ కూడా తప్పుకాదని విద్యార్థులకు చెప్పండి.
- ఊహాచిత్రాన్ని గీయునపుడు తప్పులను ఎత్తి చూపకండి. ఊహా శక్తిని ప్రోత్సహించండి. గీసిన చిత్రాలను మెచ్చుకోండి.

CG- 1/2
C- 1.1/2.2
LO-04AE01
LO-04AE02
LO-04AE04
LO-04AE13

# 5. త్రిమితీయ కళాకృతులు...

శిల్పకళ అనగా మట్టి, కాగితం, చెక్క లేదా ఇతర మాధ్యమాలను ఉపయోగించి కళాఖండాలను సృష్టించే కళ. శిల్పకళ ద్వారా సృష్టించబడిన వస్తువులను అన్నివైపుల నుంచి ఆస్వాదించవచ్చును. అటువంటి వస్తువులకు పొడవు, ఎత్తు, వెడల్పు మరియు మందం ఉంటాయి. అందుకే వాటిని త్రిమితీయ వస్తువులు లేదా శిల్పం అని అంటారు.

మనం శిల్పకళలో మట్టి మాధ్యమంతో జంతువులు, పండ్లు, పూలు లేదా వివిధ వస్తువులు తయారు చేయవచ్చును. త్రిమితీ వల్ల వస్తువుల ఆకారం మరియు కూర్పును అర్థంచేసుకొనుటకు దోహదపడుతుంది. అందువల్ల శిల్పకళ మనకు ఆనందదాయకమైన మరియు ఉపయుక్తమై కళ.

**అందుబాటులోనున్న మట్టితో సంకేత చిహ్నాన్ని తయారు చేద్దాం.**

1. అన్నిటికంటే ముందగా మెత్తటి మరియు శుభ్రమైన మట్టిని తీసుకోండి.
2. మట్టిని చేతుల్తో పిసికి దానిని మెత్తగా చేయండి.
3. ఒక సులభమైన సంకేత చిహ్నాన్ని ఎంచుకోండి. ఉదా. సూర్యుడు, చెట్టు, పుస్తకం, చేప
4. ఒక చిన్న మట్టి ముద్దను చేసి దానిని చేత్తో లేదా ఒక పరికరంతో దానికి ఆకారాన్ని ఇవ్వండి.
5. ఎంచుకొన్న చిహ్నానికి అనుగుణంగా మట్టిని నొక్కుతూ లేదా మెలితిప్పుతూ ఆకారాన్ని తయారు చేయండి.
6. తయారు చేసిన చిహ్నంపై వేళ్ళతో లేదా పుల్లతో చిన్నచిన్న వివరాలను చూపండి.
7. తయారైన చిహ్నాన్ని విడిగా నున్నని సమతల భాగంపై ఎండబెట్టండి.
8. మట్టి చిహ్నం ఎండిన తర్వాత దానిపై రంగులు వేసి దానిని మరింత ఆకర్షణీయంగా చేయండి.






- విద్యార్థుల హస్తకళనైపుణ్యాన్ని ప్రోత్సహించండి.
- సులభ సాధ్యమైన ఆకారాలతో ప్రారంభించి వస్తువులు తయారు చేయుటను నేర్పండి.

CG –3
C– 3.2
LO–04AE17
LO–04AE18

## ప్రకృతిలోని అంశాల కళాత్మక విశిష్టతలు-

చిత్రం లేదా శిల్పం తయారుచేయుటకు ముందు మనం పరిసరాలలోని ప్రకృతిలోని మరియు భౌతిక అంశాలను సూక్ష్మంగా పరిశీలించాలి. వివిధ ప్రకృతి అంశాలలోని కళాత్మక విశిష్టతలను పరిశీలన ద్వారా దృష్టిలోనుంచుకొనుట అత్యావశ్యకం. ఉదా. లయబద్ధమైన నీటి అలలు, వృక్షాలు-విశాలవ్యాప్తి, అశోక చెట్టు-శంఖు ఆకారం కింది నుంచి పైకి సన్నబడుతుంది, సూర్యుడు-ఉద్గారం, తీవ్రత, మొదలగునవి. ఈ విధంగా ప్రకృతిలోని ఇతర అంశాల విశిష్టతలపై చర్చించండి.

## అందుబాటులోనున్న పరికరాలతో ప్రతి కృతిని తయారు చేద్దాం.

ఒక చిన్న గ్రామం, తోట, ఇల్లు మొదలగు వానిలో ఏదేని ఒక ప్రతికృతి తయారు చేద్దాం. (ఉదా: చెట్ల ఆకులు, కొమ్మలు, ఇళ్ళకు ఖాళీ పెట్టెలు, త్రోవ లేదా అలంకరణకు రాళ్ళు, ఇసుక ఉపయోగించవచ్చును.)









- విద్యార్థులకు చేతులతో పని చేయుటను అలవాటు చేయండి.
- సురక్షితకు సంబంధించి జాగ్రత్తలు తీసుకొని పరికరాల వాడకం అవగాహన కల్గించండి.
- ప్రకృతిలోని అంశాలను పరిశీలించి చూసి వాటి విశిష్టతలపై చర్చ చేయుటకు అవకాశం ఇవ్వండి.

CG -3
C- 3.2
LO-04AE17
LO-04AE18
LO-04AE19

## త్రిమితీయ కళాఖండాల ప్రపంచంలో

మన చుట్టుప్రక్కల పరిసరాలలో మనం వివిధ రకాల త్రిమితీయ నిర్మాణా లను చూస్తుంటాము.

- దైనందిన వాడకంలోని చిన్నచిన్న ఆకారాలుగల వస్తువులను ఉపయోగించి తయారుచేసిన త్రిమితీయ నిర్మాణాలను చూడండి వాటి జాబితాను తయారు చేయండి.





**మీ పరిసరాలలోని లేదా ఇంట్లో చూసిన ఏవేని నాలుగు త్రిమితీయ నిర్మాణాల పేర్లు చెప్పండి. ఆవస్తువుల గురించి వర్ణించండి.**

1) ........................................ 2) ........................................

3) ........................................ 4) ........................................

## ప్రకృతి వస్తువులతో కళాకృతులు

పర్యావరణ స్నేహి వస్తువులు అనగా ప్రకృతికి హాని కల్గించని అంశాలు మరియు వస్తువులు.

- ప్రకృతిలో లభించే వస్తువులనుపయోగించి నిర్మాణ చేద్దాం.

ఉదా: ఆకులు, పూలు, గింజలు, ఎండిపోయిన చెట్టు కొమ్మలు, రంగవళి ముగ్గు, రాళ్ళు, మట్టి మొదలగునవి.







పైవిధంగా మీ పరిసరాలలో అందుబాటులో నున్న సాధనాలు ఉపయోగించి వేర్వేరు కళాకృతులు తయారు చేయండి.

- త్రిమితీయ ఆకారాల భావనను ప్రత్యక్షంగా వస్తువులను చూసి స్పష్టంచేయండి.
- విద్యార్థులను ప్రోత్సహించడానికి వారు తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించండి.

CG –3
C– 3.2
LO–04AE17

## త్రిమితీయ అక్షరాలు తయారు చేద్దాం పద..

- మట్టితో సొంత పేరులోని మొదటి అక్షరం తయారు చేయండి.





## నా కృత్యం

1. ప్రకృతిలో లభించే అంశాలను ఉపయోగించి రంగవళ్ళి వేయండి.
2. పరిసరాలలో లభించే మట్టిని ఉపయోగించి నచ్చిన విధంగా నగలు తయారు చేయండి.
3. పరిసరాలలోని పర్యావరణహిత అంశాలను ఉపయోగించి ఒక ఆకర్షణీయమైన త్రిమితీయ నిర్మాణం తయారు చేయండి.
4. మట్టితో రహదారి నియమాల చిహ్నాలను తయారు చేయండి.
5. మట్టితో ఒక జంతువు లేదా పక్షి తయారు చేయండి.

- ప్రత్యక్షంగా సంగ్రహణ వస్తువుల నమూనాలు చూపండి. విద్యార్థుల ఊహాశక్తి /ఆలోచనలను ప్రోత్సహించండి. సులభసాధ్యమైన వస్తువులతో ప్రారంభించండి . పరిశుభ్రత, సురక్షణ పట్ల శ్రద్ధ వహించండి.

CG -3
C-3.2
LO-04AE18



# రంగస్థలం

# 6. అభినయం చేద్దాం పద

మనం మన చుట్టుప్రక్కల గల అనే రకాల శబ్దాలు వింటాం. మీరు ఎవరెవరి శబ్దాలు విన్నారు? పశుపక్షులు, వ్యక్తుల శబ్దం మనం విన్నాం. అందులో కొందరి వ్యక్తుల శబ్దం ఈ ఆడియో రికార్డింగ్ ద్వారా వినండి. మీరు కాసేపు కళ్ళు మూసుకోండి.

''ఉల్లిగడ్డ – బంగాళదుంప – కొత్తిమీర... తాజా మెంతికూర తీసుకోండి..!

''చెత్త .. పేపర్ ... పాత ఇనుప సామాన్లు తీసుకొంటాం... పాత తుక్కులోహం .. తుక్కు లోహం వ్యాపారి వచ్చాడో చ్....

''టింగ్-టింగ్-టింగ్ – టింగ్ – కుల్ఫీ తీసుకోండి కుల్ఫీ.... చల్లచల్లని, మలాయి కుల్ఫీ...

''పిల్లలారా, కళ్ళు తెరిచి చెప్పండి. మీ ప్రాంతంలో ఎప్పుడైన ఇలాంటి శబ్బాలు విన్నారా? ఇవి ఎవరి శబ్దాలై ఉంటాయి? అవును, ఇవి ఎవరైతే వ్యాపారం చేస్తారో వారి శబ్దాలు.

**ఇపుడు కొంచెం ఆలోచిద్దాం..**

1. కూరగాయలు అమ్మేవాడు ఎలా కేక వేస్తాడు?
2. చెత్త-పాత సామాన్లు కొనేవాడు ఎలా కేక వేస్తాడు?
3. కుల్ఫీవాలా శబ్దంతోపాటు గంట చప్పుడు వస్తుందా?

వ్యాపారం చేసే వ్యక్తి శబ్దం మరియు మాట్లాడే పద్ధతి వేర్వేరుగా ఉంటుంది. వారు తమ స్వరాన్ని వినిపించే పద్ధతి కూడా వేరుగా ఉంటుంది. వారిని మనం వారి స్వరాన్ని బట్టి దూరం నుంచియే గుర్తిస్తాం.

**అనుకరిద్దాం పదా !**

ఒక వ్యాపారం చేసే వ్యక్తిని అనుకరించునపుడు ఆ వ్యక్తి యొక్క వ్యాపారం, వేశాధారణ మరియు స్వరం గురించి ఆలోచించాలి. మనం కూరగాయలవిక్రేతను అనుకరించునపుడు ఆమె తలపై 'గంప' పెట్టుకొని కూరగాయలమ్మ కూరగాయాలు.... తాజా తాజా... కూరగాయలోచ్... అని అరుస్తుందని మనకు తెలుసు. అయితే మనం అనుకరిస్తున్నప్పుడు కూరగాయలు అమ్మే విక్రేత తలపై గంప ఎలా పట్టుకుందో, అలా కృత్యం చేస్తు, కూరగాయలమ్మ, కూరగాయలు, తాజా తాజా కూరగాయలో... అంటూ శబ్దం చేయాల్సి ఉంటుంది.

పదండి మరి, ముందుగా మనం కూరగాయలమ్మే విక్రేతను అనుకరిద్దాం.

బాగుంది. అందరూ చక్కగా అనుకరించారు.

- విద్యార్థులు అచ్చం ఒకేలా స్వరంతో అభినయించుటకు అవకాశం ఇవ్వండి.
- ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేసి వారి సొంత పరిశీలన ద్వారా చేసిన అభినయాన్ని అభినందించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దృక్‌శ్రావ్య మాధ్యమం ద్వారా వివరించండి.

CG – 1
C – 1.2
LO-04AE23

ఇప్పుడు మీరు కింది వ్యాపారుల అనుకరించి చూడండి మరి..












ప్రక్కనున్న చిత్రంలోని వ్యక్తుల స్వరాన్ని అనుకరించండి.

రకరకాల వ్యాపారాలు చేసే వ్యక్తుల స్వరాల ఆరోహ- అవరోహాలను సాధన చేసి తరగతిలో ప్రదర్శింపజేయండి. ప్రదర్శనలో అందరూ ఇంకను ఏమి చేస్తే ప్రదర్శన బాగుంటుందో అనే విషయంపై చర్చించండి. మళ్ళీ ప్రదర్శించండి.

**స్వరం ఎవరిది?**

**ఈ ఆట ఆడుదాం పదండి!**

ఒక అబ్బాయి కాని అమ్మాయికాని కళ్ళు మూసుకొని నిలబడాలి. వారి వీపువెనుక మరొక మిత్రున్ని లేక మిత్రురాలిని నిలబెట్టాలి. వెనుక నిలబడిన వారు పరిసరాలలోని ఎవరేని ఒక వ్యాపారి యొక్క శబ్దం చేయాలి. ముందున్న మిత్రుడు/మిత్రురాలు ఆ స్వరం ఎవరిది మరియు ఆ శబ్దం చేస్తున్న తరగతి మిత్రుడు/మిత్రురాలు ఎవరో గుర్తుపట్టాలి. శబ్దం గుర్తించేటప్పుడు ఆ శబ్ద చేయుచున్నది ఎవరో తెలియనపుడు మరో రెండు సార్లు అవకాశం ఇవ్వండి. అప్పటికీ వారు గుర్తించలేకపోతే ఉపాధ్యాయుడు చెప్పిన ఏదేని అనుకరణను చేసి చూపాలి.

- పిల్లల ప్రదర్శనను అభినందించి వారిలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసించండి. వారి స్వరంలోని ఆరోహ-అవరోహణ ఎలా మారుతున్నాయో గమనించండి.

CG – 1/2
C – 2.1/1.2
LO–04AE24/28

## పరిశీలన ఆధారంగా వర్ణన చేద్దాం.

మన ఇంట్లోవాళ్ళు కోపంగా ఉన్నారో, సంతోషంగా ఉన్నారో వారి గొంతు శబ్దాన్ని బట్టి గానీ, వారి కదలికలనుబట్టి గానీ చెప్పగలం కదా? జంతువులు లేదా పక్షులు సంతోషంగా ఉన్నాయో లేదా కోపంగా ఉన్నాయో అర్థం చేసుకోవడానికి మనం అక్కడ లేకపోతే జంతువులు మాట్లాడుతాయి! అనే విశ్వాసంలోకి వెళ్తాం. కాని జంతువులు మాట్లాడవు కదా! అవును. అయినా కూడా మనం వాటి కదలికలు, శబ్దాలను బట్టి అవి కోపంగ ఉన్నాయా, ఆనందంగా ఉన్నాయి తెలుసుకోవచ్చు.

**ఇపుడు కింద ఇచ్చిన చిత్రాలు చూడండి మరి!**



చిత్రాలు చూసి ఆ చిత్రాలలోని సంఘటనల గురించి ఆలోచించండి. మాట్లాడకుండా కేవలం కదలికలు, హావభావాల ద్వారా పరిస్థితిని ప్రదర్శించండి.

### చేసి చూద్దాం !

1. మూగ నటనకు రెండు మూడు జంతువులు లేదా పక్షుల వీడియోలను చూపి వాటి కదలికలను సాధన చేయండి.
2. కింది అంశాల ఆధారంగా పాఠశాల సన్నాహాల దృశ్యాన్ని మూగనటన ద్వారా చూపండి.

- బ్యాగులో నోటుపుస్తకాలు-పాఠ్యపుస్తకాలు సర్దడం,-జుట్టు దువుకోవడం. టిఫిన్ డబ్బా తీసుకోవడం.- వాటర్ బాటిల్ నింపడం.-కాళ్ళకు బూట్లు లేదా చెప్పులు వేసుకొని బడికి బయలుదేరడం.

- వివిధ జంతువులు – పక్షుల కదలికలు అనుకరించుటకు అవకాశం ఇవ్వండి. ఈ రకమైన కదలికలను మూగ నటనతో ప్రదర్శించమని చెప్పండి.
- మూగాభినయం వంటి వివిధ ఆటలు, చిత్ర పఠనం లేదా కుటుంబ పరిస్థితులను మూగాభినయం చేయించండి.

CG –1
C – 1.1
LO–04AE22

ఆట ఆడుదాం పద !

నేను మీ అద్దాన్ని...

ఇద్దరిద్దరి జంటలు చేయండి. ఒక 'నటుడు'గా ఉంటాడు, రెండోది 'అద్దం'గా ఉంటారు. నటుడు ఒక కృత్యం చేస్తాడు. 'అద్దం'గా మారిన మిత్రుడు లేదా మిత్రురాలు అచ్చంగా అలాగే అదే కృత్యాన్ని అదే సమయంలో ముఖంపైని హావభావాలు ఒకే సమయంలో చేయాల్సి ఉంటుంది.

**కింది చిత్రాలు గమనించండి. చిత్రాలను పరిశీలించి పాత్రలు ఎంచుకొని కాగితపు మాస్కలను ఉపయోగించి సంభాషణయుక్తంగా సమూహ ప్రదర్శనను చేయండి.**

**అడవి మిత్రుల విహార యాత్ర**

**(పాత్రలు-చెట్టు, నెమలి, ఏనుగు, కుందేలు, గాలి, వర్షం, పర్వతం, సూర్యుడు)**



**పర్వతం :** నేను అనేక సంవత్సరాల నుంచి కదలకుండా ఇక్కడే నిలబడి ఉన్నాను.

**సూర్యుడు :** నేను సూర్యున్ని. నేను ఉదయించగానే అంతటా వెలుతురు వ్యాపిస్తుంది.

**చెట్టు :** నేను ఒక పెద్ద చెట్టును. నేను అందరికి నీడను ఇస్తాను.

**ఏనుగు:** దారిలో అడ్డంగా ఉన్న రాళ్ళను, చెట్టుకొమ్మలను తొండంతో ప్రక్కకు నెట్టి అందరికి సహాయం చేస్తాను.

**నెమలి :** నేను నా అందమైన పింఛాన్ని విప్పి నాట్యం చేస్తాను. అడవి అందాన్ని పెంచుతాను.

**కుందేలు :** నేను వేగంగా పరుగెత్తుతాను. నాకు క్యారెట్ తినడం అంటే ఇష్టం.

**గాలి :** నేను చల్లగాలి పిల్లగాలిని తెస్తాను. అందరికి ఆనందాన్ని ఇస్తాను.

**వర్షం:** నేను నీళ్ళను ఇస్తాను. దానివల్ల అడవి పచ్చగా ఉంటుంది.

**అడవి :** నేను మీ అడవిని . మనమందరం ఒకరికి ఒకరం స్నేహితులం.

- వివిధ సందర్భాలలోని సంభాషణను తయారుచేసి మాస్కులతో సమూహంలో ప్రదర్శించుటకు అవకాశం కల్పించండి.
- పశుపక్షాదులు అభినయం చేయుటకు వేర్వేరు మాస్కులను తయారు చేయుటకు విద్యార్థులను ప్రోత్సహించండి.
- పశుపక్షాదుల స్వరాలను/శబ్దాలను మరియు కదలికలను అచ్చంగా అనుకరించుటలో మార్గదర్శనం చేయండి.

CG –3/4
C – 3.1/4.1
LO–04AE31/32/37

పుట్టిన రోజుకు లభించే కాగితపు మాస్కులు ఇందుకోసం ఉపయోగించ వచ్చును. అవసరానుగుణంగా కాగితం లేదా కార్డ్‌షీట్‌తో మాస్కులు తయారు చేయండి.

జంతువులు, పక్షులుపై ఆధారితమైన ఎంచుకొన్న కథల ప్రదర్శన మాస్కులను ఉపయోగించి చేయండి.

## నా కృత్యం

- పాఠ్యపుస్తకంలోని ఏదేని ఒక విషయంపై సంభాషణ తయారుచేసి పాత్రలను ఎంచుకొని సంభాషణతో మాస్కులు, వేషధారణల ఆధారంగా సమూహంలో ప్రదర్శించండి.
- మీ పరిసరాలలోని వివిధ వృత్తుల వారిని పరిశీలించి అభినయం చేయండి.
- వృత్తుల వారి సందర్భంలోని సంఘటనలను ఎన్నుకొని మూగాభినయం ప్రదర్శించండి.

# 7. నాటకానికి తయారవుదాం

ఇప్పటి వరకు మీరు అనేకసార్లు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఉండవచ్చు. అవును, కాదా. మనం తరగతిలో కూడా జంతువుల, పక్షుల, కుటుంబంలోని వ్యక్తుల స్వరం/శబ్దం మరియు కదలికల అనుకరణ మరియు మూకాభినయం వంటివి ప్రదర్శించారు. ఇప్పుడు మనం ఒక సంఘటనపై ప్రదర్శన చేయబోతున్నాం. మరి మీరు సిద్ధంగా ఉన్నారా?

## ప్రదర్శనలోని దశలు

అవును, అయితే, దానికి ముందు మనం కార్యక్రమ నిర్వహణకు సిద్ధమవ్వాలి. ఎలాగైతే మనం ఇంట్లో కాని బడిలో కాని ఏదేని ఒక కార్యక్రమం జరుపుకుంటున్న సమయంలో ఇంట్లోని వారందరూ కలిసి కూర్చొని ఆ కార్యక్రమానికి ఏయే సామాగ్రి అవసరమవుతుంది? ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? వాటిలో ఎవరు ఏ పని చేయాలి? కార్యక్రమంలో ఎలాంటి బట్టలు ధరించాలి? ఇలా అనేక విషయాల గురించి ప్రణాళిక తయారు చేస్తాం. ఆ తర్వాత ప్రత్యక్షంగా కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రారంభిస్తాం. ప్రణాళిక ప్రకారం అన్ని విషయాలను సక్రమంగా నిర్వహిస్తే ఆ కార్యక్రమం కుండా ఎంతో అందంగా జరుగుతుంది. కార్యక్రమం కచ్చితంగా ఒక పుట్టినరోజు కావచ్చు లేదా పెళ్ళికావచ్చు. ప్రణాళిక మాత్రం తప్పనిసరి చేయాల్సి ఉంటుంది.




కచ్చితంగా అలాగే మనం ఒక సన్నివేశాన్ని నాటకం ద్వారా ప్రదర్శించాలనుకుంటే ముందుగా ఆ సన్నివేశాన్ని ఎంచుకోవాలి. సన్నివేశంలోని ఇతివృత్తాని పరిగణలోకి తీసుకొని పాత్రలను నిర్ణయించుకోవాలి, ఏ పాత్ర ఎవరు చేస్తారనేది కూడా నిర్ణయించుకోవాలి. పాత్రకు తగిన దుస్తులను, సందర్భానికి కావలసిన సామాగ్రిని సమకూర్చుకోవడం కూడా సన్నాహాల్లో భాగమే. దీంతోపాటు సంభాషణను కంఠస్తం చేసి దాన్ని సాధన చేయడం కూడా చాలా ముఖ్యం. తగినంత సాధన తర్వాత మనం ప్రత్యక్షంగా వేదికపై సమర్థవంతంగా ప్రదర్శన ఇవ్వగలం.

ఈ ప్రణాళిక మరియు సన్నాహాలన్నీ కార్యక్రమ ప్రదర్శనలోని దశలు. ప్రక్కనున్న చిత్రం ద్వారా మీరు దీనిని మరింత బాగా అర్థం చేసుకోగలరు.

పదండి మరి, ఇందుకోసం ఒక దృశ్యాన్ని ఎంచుకొని దృశ్య ప్రదర్శనలోని అన్ని దశలను ఉపయోగించి దానిని ప్రదర్శిద్దాం.

- దృశ్యప్రదర్శనలోని వివిధ దశలను వివరించండి.

CG –2/3
C – 2.1/3.1
LO–04AE25/30

మన దైనందిన జీవితంలో మనం అనేక మందితో సంభాషిస్తాము. బజారుకు వెళ్ళినపుడు ఒక వినియోగదారుడు కూరగాయల వ్యాపారితో సంభాషిస్తాడు. ఈ సంభాషణ ద్వారా, మనం ఒక వస్తువు ధరను అడగడం, దానిని నిర్ధారించడం, వ్యవహారం చేయడం మరియు మర్యాదగా మాట్లాడటం/నేర్చుకొంటాము. ఈ రోజు మనం ఒక కూరగాయల వ్యాపారికి మరియు వినియోగదారునికి మధ్య జరిగే సంభాషణను చూద్దాం.

**సన్నివేశం : కూరగాయల మార్కెట్ (కూరగాయల వ్యాపారి రకరకాల కూరగాయలతో పెట్టుకొని కూర్చున్నాడు.)**

పాత్రలు: కూరగాయల విక్రేత మరియు వినియోగ దారుడు)

**వినియోగదారుడు :** ఓ అవ్వ ; వంకాయలు ఎంతకు ఇస్తావు?

**విక్రేత :** ఈ తాజా వంకాయలను చూడండి. పావు కిలో 30 రూపాయలకే తీసుకోండి. ఉదయమే కోసి తెంపి తీసుకొచ్చాను.

**వినియోగదారుడు:** బాపురే ! నిన్న 20 రూపాయలకే ఇచ్చారు. ఈరోజు ఒక్కసారి ఇంత పెరిగిపోయింది? కొంచెం తగ్గించగలరా?

**విక్రేత :** ఓ అన్నా ! చూడు ఎంత వర్షం పడుతుందో. పొలం నుండి వంకాయలు తెచ్చుకోలేకపోతున్నాం. అందుకే వాటి ధర కొంచెం ఎక్కువైంది.

**వినియోగదారుడు :** సరే, కాని నేను ఎప్పుడూ మీ దగ్గరే కొంటాను. దయచేసి నాకు 50 రూపాయలకు అర్ధకిలో ఇవ్వండి. వాటితో పాటు 10 రూపాయల కొత్తిమీర కూడా ఇవ్వండి.

**విక్రేత :** (నవ్వుతు) ఓ అన్నా. 60 రూపాయలకైతే నాకు గిట్టదు. కాని నీ మాట కలిపి 15 రూపాయలకు ఒక కట్ట కొత్తిమీరకు, 55 కు వంకాయలు ఇస్తాను . మొత్తం 70 రూపాయలు ఇవ్వండి.

**వినియోగదారుడు:** సరే. ఇదిగో తీసుకోండి 70 రూపాయలు చూడండి. ఈ బెండకాయలు ఎంతకు ఇస్తారు?

**విక్రేత :** బెండకాయలు 6 రూపాయలకు కిలో, చూడండి ఈ బెండకాయలు ఎంత లేతగ ఉన్నాయో – కావాలంటే గోరుపెట్టి చూడండి.

**వినియోగదారుడు :** అర్ధకిలో బెండకాయలు ఇవ్వు . ఇదిగో పచ్చిమిర్చి, కరివేపాకు వేయడం మరిచిపోకు!

**విక్రేత :** తప్పకుండా! మీరు అడగకముందే నేను ముందుగానే సంచిలో మిర్చి, కరివేపాకు వేశాను. ఇదిగో తీసుకోండి మీ మొత్తం సరుకు.

**వినియోగదారుడు :** ధన్యవాదాలు అవ్వ! మరి నేను వెళ్ళోస్తా.

**విక్రేత :** రండి. మళ్ళీ తప్పకుండ రండి.

- దృశ్య ప్రదర్శనకు ఎంచుకొన్న దృశ్యపఠనం చేయించండి.

CG –1
C –1.2
LO–04AE23

## పాత్రలు మరియు పాత్రల ఎంపిక

ఇప్పుడు మనం ఈ దృశ్యాన్ని ప్రదర్శించాలనుకుంటే, ముందుగా ఈ దృశ్యంలో ఎన్ని పాత్రలు ఉన్నాయో ఆలోచించాలి. ఈ దృశ్యంలో కూరగాయల విక్రేత మరియు వినియోగదారుడు ఇలా రెండు ముఖ్య పాత్రలు ఉన్నాయి. ఈ పాత్రలను నిర్ణయించేటప్పుడు కూరగాయల విక్రేత ఒక వృద్ధురాలు. వినియోగదారుడు ఒక మధ్యవయస్కుడైన పురుషుడు. దృశ్యంలోని సంభాషణ ద్వారా ఈ విషయం మన దృష్టికి వస్తుంది. అంటే ఈ రెండు పాత్రల కోసం ఒక అమ్మాయి, ఒక అబ్బాయినే ఇద్దరు విద్యార్థులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పండి, మీలో కూరగాయలమ్మే అవ్వ మరియు వినియోగదారుడు ఎవరు అవుతారో నిర్ణయించుకొని మీమీ సంభాషణలు కంఠస్తం చేయండి. అంతవరకు మనం ఆ తర్వాతి జరగబోయేదానికి సిద్ధమవుదాం.

ఈ పాత్రధారులు తమ సంభాషణలను చక్కగా చెప్పగలిగేలా సాధన చేయాల్సి ఉరటుంది.

### వేషధారణ -

ఇప్పుడు పాత్రలు ఖరారయ్యాయి కాబట్టి వారి వయస్సు మరియు పాత్రను పరిగణలోని తీసుకొని కూరగాయలు అమ్మే ఆమె కొనుగోలు దారునికంటే వయస్సులో పెద్దదయిన మహిళ అయి ఉండాలి. కూరగాయలు అమ్మే మహిళ ఆరువార్ల చీర ధరించి ఉండాలి. ఆమె నుదిటిపై పెద్ద కుంకుమ బొట్టు, నడుముకు డబ్బుల సంచి లేదా పర్సు, ముందర కూరగాయల బుట్టలు ఉండాలి. వినియోగదారుడు ఒక మధ్య వయస్కుడు, చొక్కా, పాంటు ధరించి, చేతిలో బజారులో సామాగ్రి తెచ్చుటకు సంచి ఉండాలి. ఇలా సందర్భానురూపంగా దుస్తులు నిశ్చయించవలసి ఉంటుంది. దీనినే నాటిక భాషలోలో వేషధారణ అంటారు.

### అలంకరణ -

దృశ్య ప్రదర్శన వాస్తవ ప్రతిరూపకంగా ఉండుటకు వేషధారణతో పాటు అలంకరణ కూడా ముఖ్యమైనది. ఎలా అనగా, ఎంచుకొన్న కూరగాయల విక్రేతకు సంబంధించిన పాత్ర కొద్దిగా వయసు ఎక్కువగా ఉంది. అంటే కొద్దిగా వెంట్రుకలు తెల్లబడినట్లు ఉండాలి. పాత్రధారులు తమ భూమికకు తగినట్లు మేకప్ చేసుకొనుటయే 'అలంకరణ' అని మీకు ఇప్పుడు అర్థమయ్యి ఉండవచ్చు.

ఇప్పటివరకు మనకు పాత్రానుసారం వేషధారణ అనగా దుస్తులు, అలంకరణకు కొన్ని సామాగ్రీలు అవసముంటాయి. పదండి, దృశ్య ప్రదర్శనకు సామాగ్రిని ఎంచుకొని తీసుకొద్దాం.

- దృశ్య ప్రదర్శనకు ఎంచుకొన్న సంఘటనానుసారం పాత్రల ఎంపికను చర్చించింది.
- సందర్భాను రూపకంగా వేషధారణ, అలంకరణ ఎలా ఎంచుకోవాలో చర్చించండి.
- సందర్భానురూపకంగా వేషధారణ, అలంకరణ ఎంపికలో అవకాశం ఇవ్వండి.

CG –3
C –3.1/3.2
LO–04AE31/34

## సామాగ్రిని ఎంచుకొందాం

ఇపుడు ఈ కూరగాయాల విక్రేత మరియు వినియోగదారుని సందర్భాన్ని ప్రదర్శించుటకు మనకు ఏయే సామాగ్రి అవసరపడాయి ? అవును నిజమే.

త్రాసు, కూరగాయలు, చిన్న చిన్న గంపలు, సంచులు, పైసలు, పర్సు మొదలగునవి. మంచి జాబితా తయారు చేశారు. బాగుంది.

అయితే పదండి, ఈ సామాగ్రిని సేకరించుటకు ప్రారంభిద్దాం.

### కింది సామాగ్రి నాటక సందర్భాను సారం వాడుదాం.



**పై సామాగ్రిని పరిశీలించి కింది సందర్భాలలో వర్గీకరించి నోటు బుక్కులో రాయండి.**

| 1. హాస్పిటల్‌లోని సందర్భం | 2. వంటగదిలోని సందర్భం | 3. తరగతిగదిలోని సందర్భం |
|---|---|---|
| ...................... | .......................... | ........................ |
| ...................... | .......................... | ........................ |
| ...................... | .......................... | ........................ |
| ...................... | .......................... | ........................ |

- సందర్భ దృశ్య ప్రదర్శనకు ఎంచుకొన్న సందర్భానుసారం అవసరమగు సామాగ్రి జాబితాను తయారుచేయమని చెప్పండి.
- సామాగ్రిని ఎంచుకొనునపుడు అవి ప్రకృతి లేదా పర్యావరణ హితమైనవిగా ఉండాలనే విషయం గురించి వివరించండి.

CG –2/4
C – 2.1/4.1
LO–04AE25/36

## ప్రత్యామ్నాయ సామాగ్రీల వాడకం

ఇప్పుడు చూడండి, మనం దాదాపు అన్నీ సిద్ధం చేశాం. కానీ ప్రదర్శన కోసం కావలసిన కూరగాయలు, త్రాసు, సంచులు, డబ్బులు, అన్నీ తీసుకరావడం మనకు సాధ్యమవుతుందా? లేదుకదా? అయితే దానికి ప్రత్యామ్నాయం చూదాం.

ఇప్పుడు, కూరగాయలు అమ్మే అవ్వ వద్ద రకరకాల కూరగాయలు చూపాలనుకుంటే, వాటిని ఎలా చూపించవచ్చో ఆలోచించండి.

మన పరిసరాలలో లభించే చెట్ల యొక్క రంగురంగులు ఆకులు, పువ్వులు. కాయలు, గడ్డిని కూరగాయలుగా ఉపయోగించవచ్చును. చిల్లర డబ్బుగా చదునైన రాళ్ళను సేకరిద్దాం, నోట్ల కోసం కాగితపు ముక్కలను వాడుదాం. చూశారా, సామగ్రి సిద్ధం అయిందా లేదా? గమ్మత్తుగా ఉందా లేదా! మనం బొమ్మలాటలలో కూడా ఇలాగే సామాగ్రిని సేకరిస్తాం నిజమే కదా!

## సామాగ్రి తయారీ -

ఓహ్, చాలా సామాగ్రి పరిసరాల్లో దొరికింది. అందుకే వాటిలో కొన్నింటిని ప్రత్యామ్నాయ సామాగ్రిగా వాడాలని అనుకున్నాం. కాని త్రాసుగా ఏ ప్రత్యామ్నాయం సామగ్రిని వాడాలో తోచడం లేదు కదా?

అయితే పదండి మరి, మనం ఒక త్రాసు తయారుచేద్దాం.

ఇది చాల సులభం. మనం మార్కెట్లో త్రాసును చూసే ఉంటాం. రెండు వైపుల రెండు పళ్ళాలు ఉంటాయి. వాటిని సమతుల్యం చేయడానికి ఒక కడ్డీ కూడా ఉంటుంది. ఇప్పుడు పళ్ళాలకోసం రెండు పేపర్‌డిష్‌లను తీసుకోండి. కడ్డీ కోసం ఒక కర్రను తీసుకోండి. ఇప్పుడు చిత్రంలో చూపిన విధంగా దశలను అనుసరించి త్రాసును తయారు చేయండి. బరువుల కోసం చిన్న తేలికైన, పెద్ద-చిన్న రాళ్ళను వాడండి. అంటే దృశ్యప్రదర్శనకు అవసరమగు సామాగ్రి అందుబాటులో లేనపుడు ప్రత్యామ్నాయ సామాగ్రి కూడా అందుబాటులో లేని సమయంలో కొన్ని సామాగ్రీలను తయారుచేసి ఉపయోగించ వచ్చును.




- సందర్భానుసారం అవసరమగు సామాగ్రి అందుబాటులో లేనపుడు ప్రత్యామ్నాయ సామాగ్రి గురించి ఆలోచించమని చెప్పండి. సందర్భానురూపకంగా ఏయే ప్రత్యామ్నాయ సామాగ్రిని వాడవచ్చునో చర్చించండి.
- ప్రత్యామ్నాయ సామాగ్రిని ఎంచుకొనునపుడు అని ప్రకృతి లేదా పర్యావరణ హితమైననిగా ఉండాలనే విషయం గురించి వివరించండి.

CG -2/3/4
C - 2.1/3.1/4.1
LO-04AE/25/30 /36

## సామాగ్రిని కూర్పు చేయునపుడు.

దృశ్యం లేదా నాటకం ప్రదర్శించునప్పుడు దానికి అవసరమగు సామాగ్రిల ఎంపికను సమూహంలో చర్చించి చేయబడినది. లభించిన సామాగ్రితో సాధన ప్రారంభిద్దాం. లేనిచో ప్రదర్శన సమయంలో ఏదోఒక గమ్మత్తు జరగకుండా ఉండుటకు అందరు ఏది గుర్తుంచుకోవాలి, ఏది నివారించాలో చూద్దాం.

- సామగ్రి ఉపయోగించుటకు సులభంగా మరియు తేలికగా ఉండాలి.
- మన దగ్గర లేనటువంటి సామాగ్రి కొరకు అలాగే కనిపించే సామాగ్రిని కాగితపు అట్టలు/పుల్లలు వంటి వస్తువులతో తయారు చేయండి.
- సాధన చేయు సమయంలో ఆ సామాగ్రిని పదేపదే ఉపయోగించాల్సి ఉంటుంది. అందువల్ల అవి విరిగిపోకుండా జాగ్రత్త వహించండి.
- పదునైన, మొనదేలిన సామాగ్రిని వాడుతున్నప్పుడు కోతలు లేదా గాయాలు కాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మన కళాకారులైన స్నేహితులకు కళావేదికపై సామాగ్రిని సరిగ్గా తీసుకరావడానికి వీలుగా వాటి అమరిక, ప్రదర్శన ప్రారంభానికి ముందే చేసి పెట్టాలి.
- కళావేదికకు కుడి, ఎడమ వైపుల ప్రేక్షకులకు కనిపించకుండా ఉండే చోట వాటిని పెట్టుకోవాలి. సామాగ్రితో సాధన చేయునపుడు ఉపాధ్యాయులు మరియు ఇతర మిత్రులు సూచించిన ప్రకారం అవసరమైన మార్పులు చేయాలి.
- అన్నిటికంటే ముఖ్యమైనది ఏమిటనగా సాధన తర్వాత సామాగ్రినంత సేకరించి సరియైన చోట పెట్టుటను మరచిపోవద్దు.
- అవసరం లేనప్పుడు ఈ సామాగ్రితో ఆటలు ఆడుతు కూర్చోవద్దు.

ఇప్పుడు మీకు అర్థమయ్యే ఉంటుంది. ఏదేని దృశ్య నాటక ప్రదర్శన చేయాలనుకుంటే, సందర్భ ఎంపిక పాత్రలు, సంభాషణ, సామాగ్రి, ఎంపిక, వేషధారణ అలంకరణ మరియు సాధన చేసి అంతిమ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. పదండి మరి ముందుగానే చదివిన సందర్భం యొక్క పూర్వతయారి చేసి ప్రదర్శన చేదాం.

తరగతిలో దృశ్యసాధన మరియు ప్రదర్శన చేయునపుడు తరగతిలోని ఇతర విద్యార్థులు పరిశీలించి అవసరమగు మార్పులు సూచించాలి. ఇచ్చిన సూచనలనుసారం ప్రదర్శనలో అవసరమగు మార్పులు చేసి ప్రదర్శించాలి.

- సందర్భానుసారం సేకరించిన లేదా తయారు చేసిన సామగ్రిని కూర్పు ఎలా చేయాలో వివరించండి.
- సామగ్రిని వాడకం మరియు వాటి భద్రత ప్రాముఖ్యతను వివరించండి.

CG –2/3/4
C –2.1/3.1/3.2/ 4.1
LO–04AE26/28/29/33/34/36

## నా కృత్యం

1) మీ వద్ద రైటింగ్ ప్యాడ్ ఉండే ఉంటుంది. దాని వాడకం నాటికలలో మనం ఏయే వస్తువులకు ప్రత్యామ్నాయంగా దానిని వాడవచ్చునో రాయుము.



2) పాఠ్యపుస్తకంలోని ఏదేని ఒక సందర్భాన్ని ఎన్నుకొని దానిపై ఆధారిత దృశ్యప్రదర్శనను దశలానుసారం పూర్వతయారి చేసుకొని సమూహాలుగా ప్రదర్శించండి.

- ప్రదర్శనకు కావలసిన వస్తువులు అందుబాటులో లేనపుడు ఆమాదిరిగా కనిపించే ఒకే వస్తువును వివిధ రకాలుగా ఎలా ఉపయోగించవచ్చునో చర్చించి దాని ప్రకారం ఉపయోగించుటకు అవకాశం ఇవ్వండి.
- ఒకే వస్తువును వివిధ రకాలుగా ఉపయోగించుట గురించి చర్చించండి.

CG -2/3
C - 2.1/3.1/3.2
LO - 04 AE 25 / 26/30/29/31/33 /36

# 8. పదండి కళావేదికపైకి

పదండి, మనం ఈ కథను చదివి ప్రదర్శిద్దాం.





భరతపూర్ అనే ఒక నగరం ఉండేది. ఆ నగరంలో విజయ్ సింగ్ అనే ఒక యువరాజు ఉండేవాడు. అతను చాలా ధైర్యవంతుడు. ఒక రోజు అతను ఒంటరిగా అడవికి వెళ్ళాలని అనుకున్నాడు. ఉదయం కోడి కూయగానే యువరాజు లేచాడు స్నానం చేసి సిద్ధమయ్యాడు. తన కత్తిని తీసుకొని బయలుదేరాడు. అతడు తన గుర్రాన్ని తీసుకొని నెమ్మదిగా భరత్‌పూర్ నుండి బయటకు వెళ్ళాడు. నగర సరిహద్దు దాటాడు. విజయ్‌సింగ్ తన గుర్రం వేగాన్ని పెంచాడు. పొలాలు దాటాడు. నెమ్మదిగా అడవి మొదలైంది. ఒకచోట విజయ్ సింగ్ తన గుర్రాన్ని ఒక చెట్టుకు కట్టేసి కాలినడకన అడవిలోకి బయలుదేరాడు. ఆకులు గలగలమనే శబ్దం వినిపించింది. ముందుకు వెళ్తున్నకొద్దీ గాలి వేగం పెరగసాగింది. చల్లని పిల్లగాలి వీచింది. చెట్లకొమ్మలు కదలడం ప్రారంభించాయి. ఎండిపోయిన చెట్లు పడిపోవడం సాగాయి. పిడుగులు, మెరవడం ప్రారంభించాయి. అకస్మాత్తుగా ఒక పెద్ద భయంకరమైన రాక్షసుడు అతని ముందు నిలబడ్డాడు. అతను ఇలా అన్నాడు. యువరాజా నేను మీకు ఏ విధంగాను హాని చేయను, కాని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను. ఇది ఒక మాయా అడవి. మీరు ఇందులో బ్రతుకలేరు, మీ కత్తికూడా ఏమీ చేయలేదు. ఆ మాంత్రికుడు రాకముందే మీరు త్వరగా తిరిగి వెళ్ళండి.

కాని విజయ్ సింగ్ భయపడలేదు. అతను ఏదో చెప్పబోతుండగా ఆ రాక్షసుడు మాయమైపోయాడు అంతలోనే భారీవర్షం మొదలైంది. అడవిలోని చెట్లు ఒక్కొక్కటిగా అదృశ్యమవసాగాయి. క్రమంగా అడవి మొత్తం మాయమైపోయింది. అక్కడ ఒక నిర్జనమైన అడవి కనిపించసాగింది. విజయ్ సింగ్ గుర్రం కట్టి ఉన్న ప్రదేశానికి పరుగెత్తుకొచ్చాడు. విజయ్ సింగ్ గుర్రాన్ని కదిలించి భరత్ పూర్ వైపు బయలు దేరాడు. గుర్రం గట్టిగా సకిలిస్తూ వేగంగా పరుగెత్తడం మొదలుపెట్టింది. ఆ యువరాజు క్షేమంగా నగరానికి చేరుకున్నాడు.

- సమూహంలోని విద్యార్థులకు వంతుల వారిగా కథచెప్పే అవకాశాన్ని ఇవ్వండి. ఈ కథపై ఆధారంగా దృశ్య ప్రదర్శించుటకు ప్రోత్సహించండి.
- సంగీతం సృష్టించే సాధనాలను శోధించుటలో మార్గదర్శనం చేయండి.

CG – 2
C – 2.2
LO–04AE27

ఏంటి పిల్లలు, ఎలా అనిపించి కథ? అందులోని సందర్భాన్ని సూక్ష్మంగా చదివారుగా? అయితే ఇప్పుడు ఈ కథ ప్రదర్శించునపుడు అందులోని సందర్భం వీలైనంత సహజంగా చేయడానికి అందులో వచ్చిన శబ్దాలు ప్రత్యక్షంగా చేయుటకు ప్రయత్నిద్దాం. దానికి ముందుగా

**కథలో వచ్చిన శబ్దాల జాబితాను తయారు చేద్దాం.**

| | | |
|---|---|---|
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |

ఈ శబ్దాలన్నింటిని చేయడానికి వీటిని ఉపయోగించవచ్చును. కొన్ని శబ్దాలు మనం మన నోటితో తీయవచ్చును. కొన్ని శబ్దాలు చేయడానికి పరిసరాలలోని వస్తువులను ఉపయోగించవచ్చును. మనకు ఏయే వస్తువులతో శబ్దాలు చేయవచ్చునో చూడండి. మరి నోటు బుక్కులో వాటి జాబితా తయారు చేయండి.

సమూహంలోని ఒకవ్యక్తి అందరికి కథను బిగ్గరగా చదివి చెబుతారు మరియు సమూహంలోని ఇతర అమ్మాయిలు, అబ్బాయిలు పరిసరాలలోని వస్తువుల సహాయంతో శబ్బాలు చేస్తూ ఆ కథను మరింత బాగా అనిపించేలా సహకరిస్తారు. సరే పదండి మరి, ఈ సాధన మరియు మిత్రుల తెలిపిన సూచనల ప్రకారం అవసరమగు మార్పులు చేద్దాం. ప్రదర్శనకు మళ్ళీ సిద్ధం అవుదాం.

ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుంటే సామాగ్రితో సాధన చాలా బాగుంటుంది. ప్రదర్శన సహజంగా మరియు మనోరంజకంగా ఉంటుంది.

- వివిధ రకాల సందర్భాలను ఇచ్చి సమూహంగా తరగతిలో ప్రదర్శింపజేయండి. ఇతర పిల్లలకు దానికి సూచనలు, ప్రతిస్పందనలు ఇవ్వమని చెప్పండి. అందిన సూచనలను పాటిస్తూ మళ్ళీ ప్రదర్శించుటకు అవకాశం ఇవ్వండి.
- ప్రదర్శనలోని దశల ప్రాముఖ్యత అర్థమగుటకు సమూహంలోని ప్రతిఒక్కరికి వ్యక్తిగతంగా ప్రదర్శించుటకు అవకాశం ఇవ్వండి.

CG – 2
C – 2.1
LO–04AE27
04AE28
04AE29

## సాంకేతిక భాగాల పరిచయం









కళను ప్రదర్శించు వారిని కళాకారుడు అంటారు.
స్టేజ్ లేదా వేదిక ఇప్పుడు కళావేదిక అవుతుంది.
నాటికలోని కళాకారులను పాత్రధారులు,
సాధన అనగా అహోరాత్రులు ప్రాక్టీస్ చేస్తారు.
వేర్వేరు లైట్స్ కళావేదిక వెలిగిపోతుంది,
అనగా లైటింగ్ అమరిక కొంచెం దగ్గరనుండి
చూడండి. పాత్ర ఎలా చేయాలో, అలా దుస్తులు
ధరించండి. నాటక పరిభాషలో దాని వేషధారణ
అంటారు. ముఖంపై రంగులు వేద్దాం, మేకప్
వేయుటకు కూర్చోండి. నాటకానికి ముందు
చేసే ఈ కృత్యాని అలంకరణ అంటారు.
కేశాలంకరణ అంటే హేయిర్ స్టాయిల్ చేసి
చూద్దాం. కేశాల తొడుగు అంటే తలపై విగ్గు
పెడదాం. సంభాషించునపుడు వెనుక సంగీతం
వినిపిస్తుంది కొంచెం, నేపథ్య సంగీతం వల్ల
ప్రదర్శన వాస్తవికంగా అనిపిస్తుంది. కళా వేదికపై
నాటకంలో ఏయే సామాగ్రి వాడుతామో,
ఆ వస్తువులన్నిటి సమావేశము నేపథ్యంలో
అవుతుంది. అభినయానికి తోడవుతాయి ఈ
మొత్తం విషయాలన్ని, ఇప్పుడు అయ్యింది
సాంకేతిక భాగాల పరిచయం మాకు.

**– అమోల్ జాధవ్.**









నాటికలో ఏయే సాంకేతిక విషయ సాధనాలను ఉపయోగిస్తారో మనకు సుపరిచితమైనది. క్రమక్రమంగా మనం ఈ సాంకేతిక భాగాలన్నింటిని ఉపయోగించబోతున్నాం. ఇప్పుడు ఒక సందర్భాన్ని తెలుసుకుందాం.

- సాంకేతిక భాగాల పరిచయం కవిత రూపంలో చేయించండి.
- సాంకేతిక విషయాలను ఉపయోగించి విద్యార్థులు ప్రదర్శించుటకు అవకాశమివ్వండి.

CG –3
C – 3.2
LO–04AE34

### సందర్భం

రాజు, సుల్తానా మరియు రీటా మైదానంలో ఆడుకుంటాన్నారు. వారు ఆడుకుంటుండగా వారికి యాభై రూపాయల నోటు దొరికింది. సుల్తానా దానిని వారిద్దరికి చూపించింది. వారు చూట్టుప్రక్కల చూసినపుడు ఎవరూ కనిపించలేదు. అందువల్ల అది ఎవరినోటో వారు గుర్తించలేకపోయారు. రాజు ''ఎవరూ కనిపించడం లేదు కాబట్టి ఈ డబ్బు మనదే అనుకుందాం.'' అన్నాడు. రోడ్డుకు అవతల ఉన్న దుకాణానికి వెళ్ళి ఏదైనా తినడానికి కొందామని సూచించాడు. కానీ రీటా సిద్ధంగా లేదు. ఆమెకు భయంవేసింది. సుల్తానా కూడా రాజుతో వద్దని చెప్పింది. ''ఇతరుల డబ్బు ఎందుకు తీసుకోవాలి? అని మనది కానప్పుడు దానిపై మనకు హక్కు లేదు.'' అని చెబుతూ అందరూ ఆ డబ్బును తరగతిలో మేడమ్‌కు ఇచ్చారు. మరుసటి రోజు ప్రార్థన సమయంలో ఆ నోటు ఎవరిదో అడుగుదాం. అది ఎవరిదైతే వారు తమ పరిచయాన్ని వివరించి ఆ నోటు తీసుకెళ్ళారు.

ఈ సందర్భంలో రాజు, సుల్తానా, రీటా మరియు మేడమ్ ఇలా నలుగురు ఉన్నారు. అంటే ఇందులో నలుగురి పాత్రలు ఉన్నాయి. ఇప్పుడు ఈ పాత్రల కొరకు సందర్భం యొక్క సంభాషణ తయారు చేద్దాం. అనగా ఈ సందర్భం యొక్క ప్రదర్శన చేయవచ్చును.

**సంభాషణ**

(రాజు, సుల్తానా మరియు రీటా మైదానంలో ఆడుకొంటున్నారు.)

**రాజు** – పట్టుకోండి, పట్టుకోండి, పట్టుకోండి.

**సుల్తానా** – ఆగండి రా. నేను నిన్ను పట్టుకోననుకుంటువా? కాని దానికంటే ముందు రీటాను అవుట్ చేస్తాను.

**రీటా** – అవునా? నన్ను అవుట్ చేస్తానా ? చేసి చూపించు.

**సుల్తానా** – ఓ చేస్తాను చూడు. ఇద్దర్ని ఓసారి చేస్తా!

**రాజు** – అరె! ఇటురా, ఇదిగో నాకేది దొరికిందో చూడండి.

**రీటా** – ఏంటి ? ఏం దొరికింది.

**రాజు** – ఇదిగో, ఎంటో చూడు.

**సుల్తానా** – వారేవా ! యాభై రూపాయల నోటు.

**రీటా** – ఎవ్వరిది ఇది, ఇక్కడెలా ఉంది?

**రాజు** – నాకు తెలియదు. చుట్టుప్రక్కల కూడా ఎవరులేరు. పిల్లలందరు తరగతిలోకి కూడా వెళ్ళారు. మనం ఈ నోటు తీసుకొని రోడ్డుకు అవతల ఉన్న దుకాణానికి వెళ్ళి ఏదైన తినే దానికి కొందాం. అనిపిస్తుంది.

- సంభాషణ ఆధారంగా పాత్రలు, సందర్భం మరియు సేజ్ ను సరిగా ఉపయోగించుటకు శరీరాకృతిని ఉపపయోగించి ప్రదర్శించండి.

CG –3
C – 3.2
LO–04AE33

**సుల్తానా** - వద్దు బాబోయ్, ఇతరుల డబ్బు మనమెందుకు తీసుకోవాలి ? దానిపై హక్కు లేని మనం ఎందుకు తీసుకోవాలి? నేను మీతో రాను.

**రీటా** - సుల్తానా చెప్పేది నిజమే. ఇతరుల డబ్బుతో కొన్న పదార్థాలు నేను తినను.

**రాజు** - అరె, అయితే ఈ యాభై రూపాయలను ఏం చేద్దాం.

**సుల్తానా** - ఈ డబ్బులు మన మేడం గారికి ఇద్దాం.

**రీటా** - పదండి. తరగతికి వెళ్దాం. (అందరు మేడం వద్దకు వెళ్ళారు.)

**మేడం** - ఏంట్రా పిల్లలు? ఎందుకొచ్చారు?

**సుల్తానా** - మేడం, ఈ డబ్బులు మాకు మైదానంలో దొరికాయి. మీకు ఇవ్వడానికి వచ్చాం. మేడం ఈ డబ్బులు ఎవరివో మాకు తెలియదు. మనం రేపు ప్రార్థన సమయంలో పిల్లలందర్ని అడుగుదాం. అది ఎవరిదైతే వారు తమ పరిచయాన్ని వివరించి తీసుకువెళ్తారు.

**మేడం** - నిజంగా మీరు నిజాయితీగల పిల్లలు. మన పాఠశాలలో మీలాంటి పిల్లలు ఉండటం ఎంతో గర్వకారణం.

తరగతిలోనే దీనిని ప్రదర్శించవచ్చుననుకొంటే మనం నాట్యగృహాన్ని తయారు చేయాల్సి ఉంటుంది. దీనికొరకు బెంచీల అమరిక కొద్దిగా మార్పుచేసి బోర్డు ముందుగల స్థలాన్ని ఖాళీ చేసుకుందాం పాత్రధారులు తమ కదలికలు మరియు రాక పోకలకు స్థలం లభిస్తుంది. పిల్లల శరీరాకృతికి తగినట్లు తెరను చేద్దాం. ఆ తెరప్రక్కకు జరుపునపుడు పిల్లలు ఎడమకు మరియు కుడివైపుకు జరుగుతారు. అలా ప్రదర్శన చేయుటకు వీలవుతుంది.

### ప్రకృతిపరమైన లైటింగ్ అమరిక

మనం కథను ఎన్నుకొన్నాం. దానిపై సంభాషణ తయారు చేశారు. అందులోని పాత్రలు ఎన్నుకొని సాధన ప్రారంభించాం. దానికి సరిపోవునట్లు సంగీతం కూర్చుటకు సామాగ్రిని కూడా ఎన్నుకున్నాం. ఇప్పుడు పాత్రలకు సరియైన వేషధారణ చేసి సాధన ప్రారంభించాం. మన మిత్రులు సూచించిన సూచనలను పాటిస్తూ కొంత మార్పు చేశాం. ఇప్పుడు తరగతిలోనే మన రంగ స్థలాన్ని తయారు చేసి దానిపై కూడా సాధన చేశాం. కాని మన నాటకంలో లేదా సందర్భంలో ఒకవేళ రాత్రి, ప్రొద్దున, మధ్యాహ్నం సమయాలలో చూపాలనుకుంటే ఏం చేయాలి?

దానికోసం ఒక ఉపాయం యోచించండి.

రాత్రి సమయాన్ని చూపాలనుకుంటే తరగతి తలుపులు, కిటికీలు మూసి చేయండి. అలా చేస్తే చీకటై రాత్రి కనిపిస్తుంది. చీకటిగా మారి రాత్రి సమయాన్ని తలపిస్తుంది.

తలుపులు మరియు కిటికీలు మెల్ల మెల్లగా తెరిస్తే ఉదయం అవుతుంది. వేకువజాము పూర్తిగా వెలుతురు లోనికి రాగానే ఉదయం అవుతుంది తర్వాత మళ్ళీ మెల్లగా ఇదే విధంగా తలుపులు, కిటికీలు మూయగానే మన నాటికలో రాత్రి అవుతుంది.

- మానవ శరీరాకృతులను ప్రదర్శనలో సరియైన విధంగా ఉపయోగించు కొనవలెను.
- కళావేదికపై ప్రకృతిసిద్ధమైన లైటింగ్ అమరికకు తరగతిలోని తలుపులు, కిటికీలు ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించండి.
- ప్రదర్శన సంపూర్ణంగా చేయుటకు పాఠ్యపుస్తకంలోని సందర్భాన్ని ఎన్నుకొనుటకు అవకాశం ఇవ్వండి.

CG -3/4
C - 3.2/4.1
LO-04AE33/34 /35/36

గుర్తుంచుకోండి.

**బ్లాక్ అవుట్**

నాటకంలోని రెండు దృశ్యాలలో కొన్ని సెకనుల వరకు చీకటిగా చేయబడుతుంది. మళ్ళీ వేదికపైకి వెలుతురు వచ్చి ఆ తర్వాతి దృశ్యం ప్రారంభ మొదలవుతుంది. ఈ మధ్య కాలంలోని చీకటిగా ఉండే సమయాన్ని 'బ్లాక్ ఆవుట్' అని అంటారు.



## నా కృత్యం

1. పాఠ్యపుస్తకంలోని ఏదేని ఒక సందర్భాన్ని ఎన్నుకొని దానిపై ఆధారంగా సంభాషణ తయారు చేయండి. అవసరమగు సామాగ్రి, వేషాధారణ, ధ్వని మరియు లైటింగ్ ఏర్పాట్లు మొదలగు వాటిని ఉపయోగించుకొని సమూహ ప్రదర్శన చేయండి.

# సంగీతం



# 9. అందరం కలిసి పాడుదాం!

దైనందిన జీవనంలో మనం అనేక రకాల సంగీతాన్ని వింటూ ఉంటాం. ఉదాహరణకు పాఠశాలలో ప్రార్థన, జాతీయ గీతం పాడటం. లేదా పాటల అంత్యాక్షరి పాడుట వంటివి. అలాంటివే కొన్ని మంచి పాటల పరిచయం చేసుకోబోతున్నాం. పదండి మరి, అందరం కలిసి ఆనందంగా పాడుదాం. నృత్యం చేద్దాం.

## సరస్వతీ వందనం

భారతీయ సంస్కృతిలో సరస్వతీ మాతను కేవలం జ్ఞానానికే కాకుండా సమస్త లలిత కళలన్నింటికి జననిగా భావిస్తారు. ఈ సరస్వతీ దేవి ఒక ప్రార్థనతో మనం ప్రారంభిద్దాం.

నమస్తే శారదే దేవి, సరస్వతీ మతి ప్రదే ।
వస త్వం మమ జిహ్వాగ్రే, సర్వ విద్య ప్రదాభవ ॥

**(అర్థం)** : ఓ జ్ఞాన, వివేక ప్రధాత అయిన శారదా దేవి. నీకు నమస్కరిస్తున్నాను. నీవు నా నాలుకపై కొలువై ఉండి. నాకు అన్ని రకాల విద్యలను ప్రసాదించుము.

నమస్తే శారదా దేవి, వీణా పుస్తక ధారిణి ।
విద్యారంభం కరిష్యామి, ప్రసన్న భవ సర్వదాం ॥

**(అర్థం)** : చేతులలో వీణా మరియు పుస్తకం ధరించిన ఓ శారదా దేవి, నీకు నమస్కరిస్తున్నాను. నేను ఇప్పుడు చదువును ప్రారంభించబోతున్నాను. అందువల్ల నీవు ఎల్లప్పుడు ప్రసన్నంగా ఉండుము.



- సరస్వతీ వందనాన్ని లయబద్ధంగా సాధన చేయించండి.
- సరస్వతీ వందన ప్రదర్శనలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG – 1
C – 1.1
LO–04AE40

## దేశభక్తి గేయం

మనలో దేశభక్తి, సాహసం, కర్తవ్య భావాన్ని మేల్కొల్పడానికి దేశభక్తి గేయాలు పాడుతారు. పదండి మరి అటువంటి దేశభక్తిపైగల గేయాలు విందాం. చప్పట్లతో లయబద్ధంగా పడుదాం.



### ఉఠా రాష్ట్రవీర్ హో

ఉఠా రాష్ట్రవీర్ హో, సజ్జ హ్వా ఉఠా చలా
సశస్త్ర హ్వా, ఉఠా చలా, ఉఠా రాష్ట్రవీర్ హో ॥ధృ॥

యుద్ధ ఆజ్ పేటలే, జవాన్ చాల్‌లే పుఢే
మిళూన్ సర్వ్ శత్రూలా క్షణాత్ చారు యా ఖడే
ఎక్ సంఘ్ హోఊనీ లఢూ చలా, లఢూ చలా
ఉఠా ఉఠా, చలా చలా ॥1॥

వాయుపుత్ర హోఊనీ ధరూ ముఠీత్ భాస్కరా
హోఊనీ అగస్తిహీ పిఊన్ టాకూ సాగరా
రామకృష్ణ హోఊ యా, సమర్థ్ హోఊ యా చలా
ఉఠా ఉఠా, చలా చలా ॥2॥

చంద్రగుప్త వీర్ తో ఫిరూన్ ఆజ్ ఆఠ్‌వూ
శూరతా శివాజీచీ నసానసాంత్ సాఠవూ
దివ్యహి పరంపరా, అఖండ చాలవూ చలా
ఉఠా ఉఠా, చలా చలా ॥3॥

యజ్ఞ కుండ్ పేటలే ప్రచండ హే సభోవతీ
దుష్ట శత్రూ మారునీ తయాత్ దేఊ ఆహుతీ
దేవభూమి హీ అజింక్య, దాఖవూ జగా చలా
ఉఠా ఉఠా, చాలా చలా ॥4॥

కవి - రవీంద్ర భట్

- దేశభక్తిపై సామజిక గేయం లయబద్ధంగా పాడించండి.
- జాతీయ సమైక్యత ప్రాముఖ్యతను వివరించండి.
- చప్పట్ల ఆధారంగా తాళం వేస్తు పాడించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG – 1
C – 1.1/1.2
LO–04AE41/42

## ప్రకృతి గేయం

వర్షంలో తడవడం ఎవరెవరికి ఇష్టం? వర్షం పడిన తర్వాత మనసులో ఉత్సాహం నిర్మాణం అవుతుంది. ఆ సమయంలో మనం ఏం చేస్తాం. ఈ రోజు మనం వర్షంపై ఆధారపడిన ఈ గీతాన్ని అభినయయుక్తంగా పాడుదాం.

### ధోయ్ ధోయ్ పావుస్

ధీతాం తా ధీతాం తా ధీతాం తా ధీతాం
ధోయ్ ధోయ్ ధోయ్ ధోయ్
పావుస్ పడ్‌తోయ్ రే
ధీతాం తా, దీతాం తా
మార్ఝ్యా మనీచా మోర్ కసా నాచ్‌తోయ్‌రే
తకిట దా, తకిట దా ॥ధృ॥

పావ్‌సా రానాత్, పావ్‌సా రానాత్
పావ్‌సా వార్యాత్, డోంగర్ దర్యాత్
టెరెస్, బాల్కనీ బిజ్‌వ్‌సా జాతోయ్ రే ॥1॥
ఝిమ్మాడ్ పావుస్, వేల్హాళ వాట్‌తో
నదీత్ తుఫాన్ దుథడే వాహతోయ్
రేన్‌కోట్ నస్‌తానా పావుస్ గాఠ్‌తోయ్ రే ॥2॥

ముసళ్‌ధారానీ పడ్‌తో పావ్‌సా
వాక్‌డా తిక్‌డా కోసల్‌తో పావ్‌సా
చార్‌హీ దిశాన్‌ని పావుస్ ఝోడ్‌తోయ్ రే ॥3॥

కవి - చారుతా ప్రభుదేసాయి



- గీతాన్ని సాభినయంగా సాధన చేయించండి.
- అందరి భాగస్వామ్యంతో సాభినయంగా గీతాన్ని రాగయుక్తంగా ప్రదర్శింపజేయండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG – 1
C – 1.1
04AE40/ 41

మరికొన్ని పరిచిత గేయాలు పాడుదాం.

ప్రార్థన

తూ బద్ధీ దే, తూ తేజ్ దే, నవచేతన విశ్వాస్ దే
జే సత్య సుందర్ సర్వథా ఆజన్మత్యాచా ధ్యాస్ దే ॥దృ॥

హరవ్‌లే ఆబాళ్ జ్యాంచే హో తయాంచ సోబతీ
సాపడేనా వాట్ జ్యానా హో తయాంచ సారథీ
సాధనా కరితీ తుఝి జే నిత్య తవ్ సహవాస్ దే ॥1॥

జాణవాయా దుర్బలాంచే దుఃఖ ఆణీ వేదనా
తేవత్యా రాహో సదా రంధ్రాతునీ సంవేదనా
ధమన్యాత్ల్యా రుధిరాస్ యా ఖల్ బేదణ్యాచి ఆస్ దే
సామర్థ్య యా శబ్దాన్స్ ఆణి అర్థ్ యా జగణ్యాస్ దే ॥2॥

సన్మార్గ ఆణి సన్మతీ లాభో సదా సత్సంగతీ
నీతీ నా హీ భ్రష్ట హో జరీ సంకటే ఆలీ కితీ
పంఖాత్ యా బళ్ దే నవే, ఝెపావ్‌ణ్యా ఆకాశ్ దే ॥3॥

కవి - గురు ఠాకూర్



- వివిధ రకాల గేయాలను వినిపించి అందులోని భేదాన్ని వివరించండి.
- వివిధ గీతాలను సాధన చేయించి ప్రతి, ఒక్కరిని ప్రదర్శించే అవకాశం ఇవ్వండి.
- మొదటి పేజీని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG – 1
C – 1.1
LO–04AE40

బాలగేయం - పాఠశాలను మంచిగ తయారు చేయాలి.



సార్యాన్ని మిళన్ ఠర్వాయ్చ
శాళేల ఛాన్ ఛాన్ బన్వాయ్చ ॥ధృ॥
కరాయ్ నాహి కాగద్ కచరా
శాళేచా చెహరా ఠేవాయ్ చా హస్‌రా
ఝాడ్ ఫులాన్ని నట్‌వాయ్‌చా ॥1॥
థేంబ థేంబ పాణ్యాచా వాచ్‌వాయచా
జపాయ్‌చా ఆణి సాచ్‌వాయ్‌చా
తాయి-దాదాలా సాంగాయ్చ
శాళేల ఛాన్ ఛాన్ బన్‌వాయ్ చ ॥2॥
కవి - రాజేంద్ర సోంవంశీ

## అభంగ్

వృక్షవల్లీ ఆమ్హా సోయరీ వన్‌చరే। పక్షీహి సుస్వరే ఆళవితీ ॥ధృ॥
యేణె సుఖే రుచే ఏకాంతాచా వాస్ । నాహీ గుణదోష్ అంగ్ యేత్ ॥1॥
ఆకాశ్ మండప్ పృథ్వీ ఆసన్ । రమే తథే మన్ క్రీడా కరీ ॥2॥
కంథా, కమండలు దేహ్, ఉపచారా, జాణవితో వారా అవసరు ॥3॥
హరికథా భోజన్ పర్వడీ విస్తార్ । కరోని ప్రకార్ సేవు రుచి ॥4॥
తుకా మ్హణే హోయ్ మనాసీ సంవాద్ । ఆపులాచి వాద్ ఆప్ణాసి ॥5॥

—సంత్ తుకారాం



వివిధ గేయ రకాల గురించి సమూహంలో చర్చించి అందులోని భేదం గుర్తించండి.

- గేయంలోని ఆరోహ-అవరోహణలు ఎలా ఉంటాయో విద్యార్థులతో చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG -1/2
C - 1.1/2.2
LO-04AE40
/45

## నా కృత్యం

**1)** పాఠంలోని నేర్చుకొనిన గేయరకాల పేర్లు రాయి.

అ. ...................... ఆ. ...................... ఇ. ......................

ఈ. ...................... ఉ. ...................... ఊ. ......................

**2)** నచ్చిన గేయం రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

- వివిధ గేయ రకాల సమాచారాన్ని చెప్పి వాటి గురించి సమూహంలో చర్చింప చేయండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.2
LO – 04 AE 45



# 10. ఒంటరి (సోలో), యుగళ మరియు సామూహిక గీతాలు



చిత్రంలోని పాటరకాన్ని గుర్తించండి.



మనం ఎప్పుడైతే ఒక్కరమే పాట పాడితే దానిని 'ఒంటరి/సోలో గీతం' అంటారు. అలాగే ఇద్దరు వ్యక్తులు కలిసి పాడితే దానిని 'యుగళ గీతం' అంటారు. మనం ఇలాంటివే కొన్ని సోలో మరియు యుగళ గీతాలను ఆస్వాదిద్దాం.

## ఒంటరి / సోలో గీతం

మారూ బేడుకడుడీ గడ్యాన్నో, ఘూలు యా లంగడి
లసౌఛపీ ఖేళ్‌తా దేఊయా, ఝూడ్ మాగే దడి !
సుట్టీ లాగ్లీ సర్‌లీ శాళా
కోణ్ పహాటే ఉర్తో ఖుళా !
''అభ్యాసాలా బసా !'' కుణీ నా ఒరడ్తే ఘడీఘడీ ।।1।।

గావా బాహెర్ వాహే నదీ
ఝూడె బగ్తీ పాణ్యామధీ
సళ్ సళ్‌ణార్యా లాటాం మధ్యే, ఘేయిల్ కోణీ బుడీ ।।2।।

కుణీ పాడ్‌తీల్ చించా బోరే
ఏక్ ఆక్‌డా మలాహి దేరే
ఝుడాఖాలీ కుణీ బాప్‌డా, లావీల్ లాడీ గోడీ! ।।3।।

గీతం - శాంతా శేళ్కే



**గుర్తుంచుకో :**
ఒక్కరు పాడిన పాటను 'ఒంటరి/సోలో' మరియు ఇద్దరు వ్యక్తులు కలిసి పాడిన పాటను 'యుగళ గీతం' అంటారు.

- ఒంటరి/సోలో గీతాల గురించి విద్యార్థులతో చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.1
LO–04AE43

సోలోగీతం.

చందారాణీ, చందారాణి
కాగ. దిస్తేస్ థకేస్ థక్ల్యావానీ ॥ధృ॥

శాళా తే ఘర్, ఘర్ తే శాళా
ఆమ్హా యేతో కంటాళా,
రాత్రభర్ తూ చాల్ చాల్‌సి,
దివ్‌సా తరీ మగ్ కొఠే నిజసీ ? ॥1॥

వారా వాదళ్ ఢప్పస్ వేళా,
థారా నాహీ ఆబాళా,
కసా గడే తూ తోల్ రాఖిసీ,
పుఢ్తీ పుఢ్తీ పాయ్ టాకిసీ, ॥2॥

కాఠీ దేఖీల్ నస్తే హాతీ,
థోడీ నాహీ విశ్రాంతీ,
చఢ్తీ కైసీ, కశీ ఉతర్సి
నిళ్యా డోంగ్‌రీ అఖండ్ ఫిర్సి ॥3॥

వాడా ఘర్‌కుల్ ఘర్టే నాహీ
ఆయీ నాహీ అంగాఈ।
మ్హణూనీచ్ కాతూ అవచిత్ దడ్సీ,
లింబామాగే జాఊన్ రడ్సి ॥4॥

కవి - గ. ది. మాడ్ గూళ్కర్



సోలో గీతాలకు ఉదాహరణలు -

1) ఆయీ, బఘ్ నా కసా హా దాదా
2) చులీవర్చీ ఖీర్ ఏక్‌దా పురీలా హాస్లీ
3) ఫుల్‌పాఖరూ ఝూలో రేమీ ఫుల్‌పాఖరూ ఝూలో
4) బే ఏకే బే, బేదుణే చార్ !

- సోలో గీతాన్ని చప్పట్లతో లయబద్ధంగా సాధన చేయించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG -1/2
C - 1.1/2.1
LO-04AE41 /43

ఆలా ఆలా వారా సాంగె పావ్‌సాచ్యా ధారా
పార్వణి కరా సయా నిఘాల్యా సాసురా ॥ధృ॥

నవ్య నవ్‌తీచ బాయీా లకాకత్ రూప్
మాఖ్‌ల గ ఊన్ జణూ హాళ్‌దీచ లేప్
ఓఠీ హసూ పాప్నీన్ అస్‌వాంచ ఝురా ॥1॥

ఆజ్‌వరీ యాన్నా కితీ జప్‌లా జప్‌లా
కాళ్‌జాచా పాణీ కితీ శింప్‌లా శింప్‌లా
చేత్‌వూన్ ప్రాణ యాన్నా దిలా గ ఉబారా ॥2॥

యేగళీ మాతీ ఆతా గ యేగళీ దునియా
ఆభాళాచీ మాయా బాయీా, కరీల్ కిమ్‌యా
ఫులాలా బాయి పావ్‌సాన్నా ములఖ గ సారా ॥3॥

కవి - సుధీర్ మోఘె



- యుగళ గీతాన్ని సాధన చేయించి ప్రదర్శింపజేయండి.
- యుగళ గీతం గురించి విద్యార్థులతో చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.1/2.2
LO – 04AE44
/45

యుగళ గీతం -

నాహి ఖర్చ్‌లీ కవ్‌డీదమ్‌డీ, నాహి వేచ్‌లా దామ్
వికత్ ఘేత్లా శ్యామ్, బాయీ మీ వికత్ ఘేత్లా శ్యామ్! ॥ధృ॥

కుణీ మణ్ణే హీ అసేల్ చోర
కుణా వాట్‌తే అసే ఉధారీ
జన్మభరీచ్యా శ్యాసా ఇతుకే మోజియలే హరినామ్।

బాల్ గురాఖీ యమునే వర్చా
గులామ్ కాళా సంతాఘుర్చా
హోచ్ తుక్యాచా విఠ్ఠల్ ఆణీ దాసాచా శ్రీరామ్।

జిత్కే మాలక్ తిత్కే నావే
హృదయే తిత్కీ యాచి గావే
కుణీ న ఓళఖి తరిహి యాలా దీన్ అనాథ్ నామ్

గీతం - గ. ది . మాడ్‌గూళ్కర్



యుగళ గీతాల రకాలు

1) సూర్ లాగ్‌లా ఆజ్
2) శేఫ్టీవాల్యా ప్రాణ్యాంచి పూర్వీ భర్లీసభా
3) ఏక్ జోకా చుకే కాల్‌జాచా ఠోకా
4) ఏక్టీ ఏక్టీ ఘా బర్లీస్ నా? వాట్ లాచ్ హోతా ఆయీ... మ్హాణూనచ్ తర్ సోడూన్ తులా, లాంబ్ గేలో నాహ్ !

- యుగళ గీతాన్ని లయబద్ధంగా సాధన చేయించి ప్రదర్శింప జేయండి.
- మొదటి పేజీలోని క్యూర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG -1/2
C - 1.1/2.1
LO-04AE40
/44

## సమూహగీతం

మనం ప్రతిరోజు పాఠశాలలో పరిపాఠ్ సమయంలో ప్రార్ధన, జాతీయగీతం, పాడుతున్న సమయంలో మనమందరం ఒకే స్వరంతో లయబద్ధంగా పాడుదాంకదా! ముగ్గురు లేదా ముగ్గురి కంటే ఎక్కవ మంది కలిసి పాడిన గీతాన్ని **'సమూహ గీతం'** అని అంటారు. సమూహ గీతం వల్ల, సహకార్య భావన పెరుగుతుంది అలాగే ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. పదండి మరి మనం కూడా కొన్ని సమూహ గీతాల ఆనందాన్ని ఆస్వాదిద్దాం.

### శూర్ ఆమ్హీ సర్దార్...



శూర్ ఆమ్హీ సర్దార్ ఆమ్హాలా కాయ్ కుణాచీ భీతీ?
దేవ్ దేశ్ ఆన్ ధర్మాపాయీ ప్రాణ్ ఘేత్లా హాతీ! ॥ధృ॥

ఆయీచా గర్భాత్ ఉమ్‌గలీ ఝుంజారాచీ రీత్
తల్వారీశీ లగీన్ లాగ్లా జడ్లీ మేడి ప్రీతి
లాఖ్ సంకట ఝేలూన్ ఘేయీల్ అశీ పహాడీ ఛాతీ ॥1॥

జింకావే వా కటున్ మరవా హేచ్ అమ్హాలా ఠావ్
లాఢూన్ మరావ, మరూన్ జగావా హేచ్ అమ్హాలా ఠావ్
దేశాపాయీ సారీ విస్‌రూ మాయా మమతా నాతీ! ॥2॥

గీతం - శాంతా శేళ్కే



### యా భారతాత్ బంధు భావ్...

యా భారతాత్ బంధు భావ్ నిత్య వసూ దే, దే వర్చి అసాదే
హే సర్వ పంథ్ సంప్రదాయ ఏక్ దిసూదే, మత్‌భేద నసూదే
నాందోత్ సుఖే గరీబ్ - అమీర్ ఏక్ మతాన్ని
మగ్ హిందూ అసోక్రిశ్చన్ నా హో ఇస్లామీ
స్వాతంత్ర్య - సుఖా యా సకలామాజు వసూ దే
దే వర్చి అసా దే ॥

గీతం - రాష్ట్ర సంత్ తుక్‌డోజీ మహారాజ్

- సమూహ గీతాల గురించి చర్చించండి.
- వివిధ సమూహగీతాలను లయ బద్ధంగా పాడించండి.
- మొదటి పేజీలోని క్యూర్ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.1
LO–04AE44

## నా కృత్యం

1) నీకు నచ్చిన ఒంటరి గీతాల జాబితా చేయండి. అందులో నచ్చిన గీతం సాధన చేసి తరగతిలో ప్రదర్శించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2) నచ్చిన యుగళ గీతం రాయండి. తరగతిలోని మిత్రుల సహాయంతో యుగళ గీతాన్ని సాధన చేసి లయబద్ధంగా ప్రదర్శించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

# 11. సంప్రదాయక గీతాలు

**ప్రజలు ప్రజలకొరకు సృష్టించబడిన సంగీతం అంటేనే జానపద సంగీతం**



వాసుదేవ్ ఆలా. హో
వాసుదేవ్ ఆలా....



బలగరీ దాదా బలరీ....



వించూ చావ్‌లా
వించూ చావ్‌లా...



వల్హావ్ రే నాఖ్వా వల్హావ్ రే...



కాఠీ న ఘోంగ్‌డా ఘేవు ద్యా కీర....

**కింది ప్రశ్నలపై తరగతిలో చర్చించండి.**

పై గీతాల రకాలను మీరు విన్నారా? ఏ సందర్భంలో విన్నారు? పై పాటలలో ఏ వాయిద్యాలు ప్రయోగించబడినవి? మీ ఊరిలో ఏయే పండుగలు-ఉత్సవాలు జరుపుకుంటారు? అందులో ఏ పాటలు పాడుతారు?

ఈ రోజు మనం అలాంటివే కొన్ని పాటల పరిచయం చేసుకొందాం. మన ఊరిలో పండుగలు – ఉత్సవాలలో లేదా ఆనంద సమయంలో పాడే పాటలను జానపద సంగీతం అంటారు. ఉదా. వాసుదేవ గీతం, గోంధీళీ, బారూడ్, బోండ్ల్యాచి పాటలు మొదలగునవి.

- జానపద సంగీతం గురించి విపులంగా వివరించి చర్చించండి.
- జానపద సంగీతంలోని ప్రజల జీవనం, సంస్కృతి గురించి చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్ ను స్కాన్‌చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –4
C – 4.1/4.2
LO–04AE51/53

కోంకణ ప్రాంతంలో వివిధ ఉత్సవాల సందర్భంలో ప్రారంభంలో పాడే వందన గీతం.

గణా ధావ్ రే మలా పావ్ రే ॥ధృ॥
తుఝ్యా ప్రేమాచే కితీ గుణ గావూరే
తూ దర్శన్ ఆమ్హాలా దావ్ రే ॥1॥
తుఝ్యా కృపేచి ఛాయ అసూ దే
ధ్యానీ-ధ్యానీ నామ్ తుఝే రసూ దే ॥2॥
మాఝీ వాద్‌లాత్ సాపడ్లీ నాచ్ రే
దూర్ కినారీ హోయ్ మాఝా గావ్ రే ॥3॥





**మీకు తెలుసా?**

ఈ గీతం ముఖ్యంగా కోంకణ ప్రాంతంలో వివిధ ఉత్సవ ప్రారంభంలో నృత్య మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తారు. దీనిని జాఖడీ నృత్యం అంటారు. నర్తకుల సమూహ మధ్యభాగంలో డోలు, మృదంగం, కంజరీ మ్రోగించే వారు మరియు పాడేవారు ఉంటారు.

**నర్తకులు (శక్తి తురాయలు) :** వారి చుట్టూ శక్తి తురాయిలు (నర్తకులు) కాళ్ళకు గజ్జెలు కట్టుకొని గుండ్రంగా తిరుగుతూ నృత్యం చేస్తారు.

- పాటలను సాధన చేయించండి. పాటలకు కావలసిన వాద్యాలు మరియు వాటి గురించి సమాచారం ఇవ్వండి.
- కొంకణ ప్రాంతంలో వివిధ ఉత్సవాల గురించి చర్చించండి. ఉత్సవాల్లో జాఖడీ నృత్యగానంలో మ్రోగించే వాద్యాల గురించి చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –4
C – 4.1/4.2
LO–04AE51
/52/53

మహారాష్ట్రలో గోంధళ్ గీతం ఒక ప్రాచీనమైన లోకప్రియ కళారకం. ఆదిశక్తి దేవికై ఉపాసనకు ఈ గోంధళ్ గీతం రకాన్ని పాడుతారు.



**గోంధళ్**

హోవు దే సర్వదిశీ మంగళ్
ఝూడవితో రాత్రిదిన్ సంబళ్
ఖులావితో దివ్‌టి దీప్ కళీ,
ఆమ్హీ అంబేచే గోంధళీ
(ఉధే గ అంబే ఉ ధే)
ఘరోఘరీ హిండతో న గోంధళ్ ఆయిచా మాండతో
ఆయిాచా మాండతోస గోంధళ్ దేవీచా మాండతో
భవానీ బస్లీ ఓఠీగళీ
ఆమ్హీ అంబేచే గోంధళీ

కవి - శాహీర్ సాబ్లే

గోంధళ్ గీతం ముఖ్యంగా హార్మోనియం, తున్‌తున్, సంబళ్, తాళాలు, కంజెరా, దిమ్‌డి వంటి వాద్యాలు ఉపయోగిస్తారు.



**కోళీగీతం**

చాంద్వా ఆలా నభంగణీ ..... దర్యా ఉసలా।
ధుంద్ పిఠోరీ పునవ్ హాస్‌లీ.... ఆనంద్ గో ఝూలా
చందేరీ దునియా చమక్తీ.. దర్యాల భాషా ఉమగీతీ।
వల్హవ్ సారంగా నావ్ దే లోటూస్, సోడూస్ జావ్రూ బంద్‌రాలా
మనాత్ లాటా ఫేసాళ్ తీ తుషార్ సుభాత్ భిజవ్‌తీ।
గార్ గార్ వారా ... జీవ్ బావ్‌రా .. ఆలీయా భరతీ కినార్వాలా।
మాఖూస్ ఘేవు చాంద్‌ణ్యాలా... పిఠోరీ ఏకాంత్ సంగతీలా
ఖర్జాత్ లాటా - జుళ్‌లాయ్ గాణా... లాగ్‌లా మాస్‌ళీ జాల్యాలా

కవి - రాజేంద్ర అత్రే

కోళీగీతం కోరకు డోలు, గజ్జెలు, హార్మోనియం, కంజెరా వంటి వాయిద్యాలు ఉపయోగిస్తారు.

**మీకు తెలుసా?**

కొంకణ ప్రాంతంలో కోళీ బాంధవులు తమ వాడుక భాషలో పండుగలు-ఉత్సవాలలో ఆనందంగా ఈ గీతాలు పాడుతారు.

- పై పాటలను సాధన చేయించండి.
- వివిధ జానపద గీతాల రకాల గురించి చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –4
C – 4.1/4.2
LO–04AE51/52/53

వాసుదేవుడు మహారాష్ట్రలో ఒక అత్యంత ప్రాచీన మరియు విశిష్టమైన సంప్రదాయక దేవుడు. ముఖ్యంగా సమాజ ప్రబోధన మరియు భక్తిభావన ప్రసారం చేయుటకు గుర్తించబడినది.



వాసుదేవుని గీతం

వాసుదేవ్ ఆలా
వాసుదేవ్ ఆలా....

పహాట్ ఝాలీ స్వారీ ఆలీ
ఆహో సూర్యదేవ హా జాగారఝాలా...
వాసుదేవ్ ఆలా వాసుదేవ్ ఆలా....

గళా ఘాలూన్ తుళ్శీచీమాళ్,
హాతీ ఘేవున్ చిప్ళ్యా టాళ్
మ్హణే ముఖానే హరినామ్ బోటా...
వాసుదేవ్ ఆలా వాసు దేవ్ ఆలా....

జగణ్యాచా దేయీా భాన్
మాగతో పసాభర్ దాన్
చలా దేవూా యా దూధ్భాత్ కాలా...
వాసుదేవ్ ఆలా వాసుదేవ్ ఆలా ....

గీతం - రాజేంద్ర సోమ్‌వంశీ

వాసుదేవ్ గీతానికి – చిరుతలు, తాళాలు, వేణువు, కాళ్ళగజ్జెలు మొదలగు వాయిద్యాలు వాడుతారు.

- అందుబాటులోనున్న సామగ్రిని ఉపయోగించి వాసుదేవ్ గీతం పాడండి.

| | |
|---|---|
| • వాసుదేవ్ గీతం గురించి వివరించండి.<br>• జానపద గీతాలు వాటి రకాల గురించి చర్చించండి..<br>• మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి. | CG –3/4<br>C – 3.1/4.2<br>LO–04AE48 / 52/53 |

జానపద గీతాలలో మరొక లోకప్రియమైన రకంలో భారుడ్ ఒకటి. సమాజంలో పాటల మాధ్యమం ద్వారా సాక్షాత్కారం, మూఢనమ్మకాలు మొదలగు విషయాలను ప్రబోధించుటకు ఈ భారుడ్ పాడుతుంటారు.

## భారుడ్

(చాల్- యా శ్రేజార్ణీన్నా బరా నాహీ కేలా గ బయా...)
హ్యా శాళేమధీ శిక్లో ఆమ్హీ బయా
యా శాళేనా మలా మోఠా కేలా బయా
శికూ యా సారే శికూ యా
వాచాయా! శికు యా!
జ్ఞానాచ్యా వాటేవర్ ఆపణ్ సారే చాలూ యా ॥1॥
శాళేత్ ఖేళూ, శికూ, అన్ బాగ్డూ యా
వాచన్, లేఖన్ సారా హాస్-హసత్ శికూయా ॥2॥
జ్ఞాన్ హేచ్ ఖరే ధన్ ఆహే
హే సార్యాన్నా సమ్జూన్ సాంగూ యా।
సుందర్ ఆపులా దేశ్ ఘడువూ
పుడే పుడే జావూ యా, హుషార్ హోవూ యా,
మోఠే మోఠే హోవూ యా ... ॥3॥



భారుడ్‌ల కొరకు హార్మోనియం, మృదంగం, తాళాలు, డోలు, మొదలగు వాయిద్యాలు వాడుతారు.

**మీకు తెలుసా?**

సంత్ ఏక్‌నాథ్ మహారాజుగారు పదహారవ దశాబ్దంలో భారుడ్ అను కావ్యరకాన్ని నిజమైన అర్థంతో లోకప్రియముగా అందించారు. ఈ మాధ్యమం ద్వారా సమాజ ప్రబోధ కార్యాన్ని చేశారు.

- విద్యార్థులతో భారుడ్ గీతం రకాన్ని గురించి చర్చించండి.
- మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG -4
C – 4.2
LO-04AE52

## జానపద వాయిద్యాల పరిచయం



డోలు



మద్దెల



తాళాలు



తార్పా



డప్పు



లేజిమ్



సంబళ్



తుణ్‌తుణ్



చిరుతలు



ఖంజేరీ

చిత్రంలోని వాయిద్యాలను మీరు ఏ జానపదగీతాలలో చూశారు? అందులో ఏయే వాయిద్యాల శబ్దం విన్నారు? చర్చించండి.

**కింది చిత్రంలో చూపిన వాయిద్యాలను పరిశీలించి వాటి సరియైన పేర్లను రాయుము.**



...............



...............



...............



...............



...............

- చిత్రంలోని వాయిద్యాల వివరాలు తెలిపి వాటి శబ్దాలను వినిపించండి.
- ఈ వాయిద్యాలు ఏమే గీతం రకాలలో వాయిస్తారో చర్చించండి.

CG – 3
C – 3.2
LO–04AE 49

## నా కృత్యం

**1) జానపద సంగీతంలో ఉపయోగించే వాయిద్యాల పేర్లు రాయుము.**




**2) పరిసరాలలోని పాడుకునే ఇష్టమైన జానపదగీతాలు రాయుము.**

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

**3) కింది జానపద సంగీతంలో ఏయే వాయిద్యాలు వాడతారో రాయండి.**

అ) అభంగ్ భజన – ..........................................................................

బ) పోవాడా– ................................................................................

క) భారూడ్ – ................................................................................

డ) వాసుదేవ్ గీతం – ......................................................................

- జానపద సంగీత వాయిద్యాల గురించి చర్చించి వాటి పేర్లు చెప్పండి.
- ఇష్టమైన/నచ్చిన జానపద గీతాలు రాయమని చెప్పండి.

CG –3
C – 3.2
LO– 04AE49



# 12. స్వరాల తీగ



ప్రకృతిలోని ధ్వనులు వివిధ స్వరాలతో మరియు లయలతోనిండిన ఒక పెద్ద వాయిద్య బృందం. మనం పరిసరాలలోని వివిధ శబ్దాలను వింటాం. ఉదా. పక్షుల కిలకిలలు, జంతువుల శబ్దాలను వింటాం. వర్షపు చప్పుడు, పారే నీటి శబ్దం, ఆకుల గలగలలు మొదలగునవి.

**కింది చిత్రాలలోని ప్రకృతి నిర్మిత మరియు మానవ నిర్మిత శబ్దాలేవో చెప్పండి, రాయండి.**








........... ........... ........... ........... ........... ...........

అంతేగాక మీరు పరిసరాలలో విన్న ఏయే శబ్దాలు మధురంగా అనిపించాయి మరియు ఏవి కఠోరంగా అనిపించాయో వాటిని పట్టికలో రాయుము.

| మధుర శబ్దాలు | కఠోర శబ్దాలు |
|---|---|
| | |
| | |
| | |

పై వాటిలో మీకు నచ్చిన శబ్దాలను అనుకరించుము.

**గుర్తుంచుకోండి:**

మనం మన పరిసరాలలో విన్న శబ్దాలలో అనేక శబ్దాలు సంగీతంలో స్వరాలతో పోలిఉంటాయి. చెవులకు ఇంపుగా ఉండి, వాటి నాదం శాశ్వతంగా నిలిచి ఉండే ధ్వనిని **'సంగీత ఉపయోగకరమైన శబ్దాలు'** అని అంటారు.

**సంగీత ఉపయోగకరమైన శబ్దాలు.**

శంఖు ధ్వని, ఘంటానాదం, వేణువు రాగం మరియు డోల్, తాషా వంటివి సంగీత ఉపయోగకరమైన ధ్వనులు. ఇవియేగాక ఇతర ఏయే ధ్వనులు ఈ సంగీతంలో ఉపయోగించబడుతాయి లేక ఉపయోగించవచ్చునో వాటి జాబితా తయారు చేసి వాటిని గూర్చి చర్చించండి.

- మధుర శబ్దం, కర్ణకఠోర శబ్దాల గురించి చర్చించండి.
- వివిధ శబ్దాలకు సంబంధించి చర్చించమని విద్యార్థులకు చెప్పండి.
- సంగీత ఉపయోగ శబ్దాల ఉదాహరణలు చెప్పి చర్చించండి.

CG –3/4
C – 3.1/4.1
LO–04AE47/50

## స్వరాలు మరియు స్వరాల రకాలు

**గుర్తుంచుకోండి :**
చెవులకు ఇంపుగా అనిపించే మరియు ప్రత్యేక కంపనాల సంఖ్యల నాదాన్ని **'స్వరం'** అంటారు.

మీకు అ, ఆ, ఇ, ఈ అనే అక్షరాలు తెలిసే ఉంటుంది.

ఎలాగైతే తెలుగులో లేఖనం, పఠనం చేయుటకు గుణింతాలు అవసరమో అలాగే సంగీతంలో ఏడు స్వరాలు ఉంటాయి. వాటిని 'సప్తస్వరాలు' అని అంటారు.

**స రి గ మ ప ధ ని**

సంగీతంలో ఏడు స్వరాలతోపాటు ఇంకను ఐదు స్వరాలు ఉంటాయి.

**స్వరాల రకాలు - మూడు రకాల స్వరాలు ఉంటాయి.**

1) మౌలికమైన ఏడు స్వరాలను 'శుద్ధ స్వరాలు' అంటారు. స రి గ మ ప ద ని

2) ఏ స్వరాలైతే మూల స్థానానికంటే అర్ధ స్వరాల కింద పాడబడుతాయే వాటిని 'కోమల స్వరాలు' అని అంటారు. కోమల స్వరాలను రాయునపుడు స్వరాల కింద '_' అడ్డ గీతను గుర్తుగా రాస్తారు. రి గ ధ ని

3) ఏ స్వరాలైతే మూలస్థానం కంటే అర్ధ స్వరం పైకి పాడే వాటిని తీవ్ర స్వరాలు అని అంటారు. తీవ్ర స్వరాలను గుర్తించడానికి స్వరాల తలపై నిలువు రేఖ పెడతారు. – మ

**ఏడు శుద్ధ + నాలుగు కోమల + ఒక తీవ్ర స్వరం కలిసి = పన్నెండు స్వరాలు తయారవుతాయి.**

శుద్ధ, కోమల మరియు తీవ్ర ఇలా 12 స్వరాల క్రమం కింది విధంగా ఉన్నాయి :

| స | రి | రి | గ | గ | మ | 'మ | ప | ధ | ధ | ని | ని |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శుద్ధ | కోమల | శుద్ధ | కోమల | శుద్ధ | శుద్ధ | తీవ్ర | శుద్ధ | కోమల | శుద్ధ | కోమల | శుద్ధ |

## స్వర అలంకారాలు

**స్వర అలంకారాల క్రమబద్ధమైన వరుస క్రమమును స్వర అలంకారాలు అంటారు.**

కింది శుద్ధ స్వర అలంకారాలను సాధన చేయండి.

**1) స్వరాల ఆరోహణ క్రమం** – సరిగ రిగమ గమప మపధ పధని ధనిస
స్వరాల అవరోహణ క్రమం – సనిధ నిధప ధపరు పమగ మగరి గరిస

**2) ఆరోహణ** – సరిగమ రిగమప గమపధ మపధని పధనిస
అవరోహణ – సనిధప నిధపము ధమసగ పమగరి మగరిస

ఈ విధంగా ఇంకను వేర్వేరు రకాలుగా స్వరాల చిత్రాకృతిని తయారు చేసి అలంకారం తయారు చేయుము.

- స్వరాల ఆరోహణక్రమం, అవరోహణ క్రమం పై చర్చించండి.
- స్వరాలు, స్వరాల రకాలలోని మధ్య భేదాన్ని చెప్పండి.
- మొదటి పేజీలోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.2
LO– 04AE46

**గుర్తుంచుకోండి.**

సంగీతంలోని సప్తస్వరాలు పరిపూర్ణం కావడానికి తీగల సప్తకాలలోతన్ని 'స' ఉపయోగించబడుతుంది.

**స** మరియు **ప** – అచర స్వరాలు (ఏ గుర్తు లేదు)

రి గ ధ ని స్వరాల కింద గీత కోమల స్వరాన్ని సూచిస్తుంది

'మ – స్వరంపై నిలువు రేఖ తీవ్ర స్వరాన్ని సూచిస్తుంది.

## నా కృత్యం

**అ] ఖాళీలను పూరించుము..**

1. ----------- కోమల స్వరాలు.
2. ----------- ఇవి తీవ్ర స్వరాలు.
3. సంగీతంలో ----------- శుద్ధ స్వరాలు.

**బ] అలంకారాలు పూర్తిగా రాయుము మరియు రాగయుక్తంగా పాడుటను సాధన చేయండి.**

1. ఆరోహ – సరిగ రిగమ..............................

   అవరోహం – సనిధ నిధస..............................

2. ఆరోహ – సరిగమ రిగమప..............................

   అవరోహ – సనిధప నిధపమ..............................

**క] స్వరాల రకాలు రాయుము.**

1. .............................. 2. .............................. 3. ..............................

**డ] కింది గడులలోని పన్నెండు స్వరాలు పూర్తి చేయుము.**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | | రి | | గ | మ | | ప | ధ | | | ని |

- అలంకారాలను సాధన చేయించండి.
- అందుబాటులోనున్న లేదా హార్మోనియం ఆప్ ద్వారా అలంకారాలను సాధన చేయించండి.
- మొదటి పేజీలోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –2
C – 2.2
LO–04AE46



# 13. లయను పట్టుదాం పద...



మనకు ఇష్టమైన పాటకు మన కాళ్ళు మనకు తెలియకుండానే దరువు వేస్తుంటాయి. అప్పుడప్పుడు మనం బెంచిపైన చేతులతో దరువు వేస్తాం లేదా చప్పట్లు కొట్టి దరువు వేస్తాం.

ఇప్పుడు మనం ఒక ఆట ఆడుదాం.

పళ్ళెం-చెంచా లేదా గిన్నె-చెంచా తీసుకొని ఒకటి రెండు మూడు నాలుగు, ఒకటి, రెండు, మూడు, నాలుగు ఇలా దరువు వేద్దాం లేదా ఖాళీ ప్లాస్టిక్ సీసాలో ఇసుక లేదా పప్పు నింపి ఒకటి, రెండు, మూడు, నాలుగు అంటూ దరువు వేద్దాం.

**గుర్తుంచుకోండి :**

గాన వాయిద్యం మరియు నృత్యంలో సమయాన్ని లెక్కించే క్రమ బద్ధమైన పద్ధతిని **'తాళం'** అని అంటారు.

సంగీతంలో అనేక రకమైన తాళాలు ఉన్నాయి. లయలో మాత్ర, విభాగం, సమయం, కాలం ఇలా భాగాలుంటాయి. ఈ భాగాల గురించి సంక్షిప్తంగా తెలుసుకొందాం.

1) **మాత్ర**-లయను కొలుచుటకు ఉపయోగించబడు ప్రతి ఒక దరువును **'మాత్ర'** అటారు.

2) **విభాగం** – ఒక లయలోని మాత్రల చిన్న సమూహాన్ని **'విభాగం'** అంటారు.

3) **సమ** – లయలోని మొదటి మాత్రలను **'సమ'** అంటారు. మొదటి మాత్రపై గట్టిగా చపుట్లు కొట్టి **'సమ'** చూపుతారు. సమంను **'x'** చిహ్నంతో చూపుతారు.

4) **రిక్తం** – తాళంలోని ఏ మాత్రకైతే చపట్లు కొట్టకుండ చేయిని గాల్లో ప్రక్కకు జరిపి చూపుతారు. ఆ మాత్రను **'రిక్తం'** అంటారు. కాలాని '0' చిహ్నంతో చూపుతారు.

మనం ఈరోజు సంగీతంలోని రెండు తాళాలగురించి తెలుసుకొని చప్పట్లు కొట్టి సాధన చేద్దాం.

**తాళంలో విభాగాలు (కెహరవా)**

మాత్ర : 8 విభాగం : 2 (4-4 మాత్రలతో)

సమ : 1 మాత్రపై రిక్తం : 5 మాత్రలపై

| మాత్ర: | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|---|
| రేకా | ధ | గ | న | తి | న | క | ధీ | న |
| చిహ్నం | X | | | | O | | | |
| | సమం | | | | కాలం | | | |

**పాఠ్యపుస్తకంలోని, చందారాణి, చందారాణి ... గీతం కెహారనా తాళంలో ఉంది. తాళంలోని చప్పట్లతో గీతాలను సాధన చేయించండి.**

- అంకెలనిచ్చి చప్పట్లతో తాళం సాధన చేయించండి.
- తాళంలో స్వర అలంకారాలను సాధన చేయించండి.
- తాళంలోని చప్పట్లు కొట్టుతూ కెహరవా తాళంలోని గీతాలను సాధన చేయించండి.
- ఆట ఎలా ఆడాలో విద్యార్థులకు తెలియజేయండి.

CG -1/3
C - 1.1/3.2
LO-04AE41 /43




## కేహరవా తాళం యొక్క వృత్తం

- మైదానంలో లేదా తరగతి గదిలో చాక్ పీస్‌తో పెద్ద వృత్తం గీయండి.
- ఆ వృత్త చిత్రంలో చూపిన విధంగా 8 సమాన భాగాలు చేసి వారిని క్రమముగా 1 నుంచి 8 వరకు నంబర్లు ఇవ్వండి.
- 1వ నంబర్ భాగంలో పెద్దగా 'ధా' అక్షరాన్ని (సమం – X) రాయండి.
- 5వ నంబర్ భాగంలో పెద్దగా 'న' అక్షరాన్ని (కాలం– O) రాయండి.

- ఒక సమూహాన్ని తయారు చేయండి. దీనికొరకు 8 మంది తరగతి విద్యార్థులను వృత్తంలోని ఆ భాగాల్లో నిలబెట్టండి. (ఉదా–చిత్రంలో చూపిన విధంగా నిలబెట్టాలి) తరగతిలోని మిగిలిన విద్యార్థులు వృత్తానికి బయట నిలబడి పరిశీలించాలి.
- కృత్యం మరియు కదలికలు : ప్రతి అంకెకు (మాత్రకు వృత్తంలోని విద్యార్థులు కింది విధంగా కృత్యం చేయాలి.
- 1 మాత్ర (సమం–ధ) : 1వ నంబరుపై నిలబడివున్న విద్యార్థి గాలిలో రెండు చేతులు పైకెత్తి గట్టిగా ''ధ'' అంటూ ఎగరాలి (మిగిలిన విద్యార్థులందరు కూడా గట్టిగా చప్పట్లు కొడుతారు)
- 2,3, 4 మాత్రలు (గే, న, తీ) : క్రమ సంఖ్యలు 2, 3 మరియు 4 వ సంఖ్యపై నిలబడివున్న విద్యార్థులు తమతమ స్థలంలో కేవలం ఒక తేలికపాటి చప్పట్లు కొట్టి మీకిచ్చిన మాటలు/పదాలు పలకండి.
- 5 మాత్రలు (కాలం–న) : 5వ సంఖ్యపై నిలబడివున్న విద్యార్థులు ''న'' పలుకుతూ చప్పట్లు కొడుతారు. రెండు చేతులను ప్రక్కలకు చాచి 'కాలం' (ఖాళీస్థలం) చూపాలి.
- 6, 7, 8 మాత్రలు (క,ధీ న) : క్రమసంఖ్య 6, 7 మరియు 8 సంఖ్యలపై నిలబడివున్న విద్యార్థులు తమ స్థానంలో తేలికపాటి చప్పట్లు కొట్టి వారికిచ్చిన పదాలు పలికి పూర్తి చేయాలి.

### ఆటలోని రెండవ దశ. (తిరిగేవృత్తం) :

మీకు మీమీ స్థానంలోని పదాలు కంఠస్థం అయినప్పుడు సంగీతం లేదా చప్పట్ల తాళంతో గడియారపు ముళ్ళ దిశలో (Clockwise) వృత్తం చుట్టూ తిరగండి.

- ఉపాధ్యాయుడు '1' లేదా 'ధా' పలుకగానే ఏ విద్యార్థి 1వ సంఖ్యపై వస్తాడో, అతడు వెంటనే ఎగిరి గట్టిగా చప్పట్లు కొట్టాలి.
- ఉపాధ్యాయుడు '5' లేదా 'కాలం' పలుకగానే ఏ విద్యార్థి 5వ సంఖ్యపై ఉంటాడో, అతడు చప్పట్లు కొట్టకుండా చేతులు చాచి 'కాలం' చూపాలి. ఈ విధంగా ఆట ఆడండి.
- తరగతిలోని విద్యార్థులందరు జట్లు జట్లుగా ఈ తాళం ఆట ఆడాలి.

### తాళం దాద్రా

మాత్ర : 6 విభాగం : 2 (3 – 3 మాత్రలని)

సమ : 1 మాత్రపై కాలం : 4 మాత్రలపై

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మాత్ర | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| ఠేకా | ధా | ధీ | నా | ధా | తీ | నా |
| చిహ్నం | X | | | O | | |
| | సమం | | | కాలం | | |



| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| ధా | ధీ | నా | ధా | తీ | నా |
| X | | | o | | |
| సమ | | | కాలం | | |

పాఠ్యపుస్తకంలోని 'యా భారతాత్ బంధుబావ్ నిత్య వసూదే...' గీతం దాద్రా తాళంలో ఉంది. తాళాల చప్పట్లతో గీతాన్ని సాధన చేయండి.

**దాద్రా తాళం రైలుబండి.**

దాద్రా తాళంలో 6 మాత్రలు మరియు 3-3 మాత్రల 2 విభాగాలు ఉంటాయి. 1పై 'సమ' (చప్పట్లు) మరియు 4 పై 'కాలం' (ఖాళీ) ఉంటాయి.

- తరగతిలోని 6 మంది విద్యార్థులను చిత్రంలో చూసిన విధంగా ఒక సరళ రేఖలో ఒకరి ప్రక్కన ఒకరు నిలబడాలి.
- వారికి క్రమసంఖ్యలు 1 నుంచి 6వరకు ఇవ్వండి.
- ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక 'పదం' (ఠేకా) నిశ్చయించి ఇవ్వండి.

- 1వ నంబర్ = ధ(సమ)
- 2వ నంబర్ = ధీ
- 3వ నంబర్ = నా
- 4వ నంబర్ = (కాలం)
- 5వ నంబర్ = తీ
- 6వ నంబర్ = నా
- దశ 1 : సంత్ గమన సాధన : ఉపాధ్యాయులు లేదా తరగతిలోని ఇతర పిల్లలు సంత్ గమనంలో 1 నుంచి 6 అంకెలు లెక్కించాలి. ఏ విదార్థికి ఏ నంబరు వస్తుందో, అతడు తనకు ఇచ్చిన 'పదం' పలుకుతు కృత్యం చేయాలి.
- 1వ నంబర్ (ధ-సమ) : ఈ విద్యార్థి గట్టిగా/బిగ్గరగా 'ధ' పలుకుతు రెండు చేతులతో గట్టిగా చప్పట్లు కొట్టాలి, తన స్థానంలో చిన్నగా పైవెగరాలి.
- 2వ, 3వ నంబర్లు (ధీ, నా) : వీరు తమ తమ పదాలు పలుకుతూ కేవలం వెల్లగా చిటికెలు వేయాలి లేదా కాళ్ళతో నేలపై తేలికపాటి ట్యాప్ చేయాలి.
- 4వ నంబర్ (ధా-కాల్) : ఇది ఈ తాళంలో 'కాల్' (మార్పు) అవుతుంది. అందువల్ల 4 వ నంబర్ పిల్లడు ''ధా'' పలుకునపుడు చప్పట్లు కొట్టకూడదు. కానీ తమ రెండు చేతులతో గాలిలో ప్రక్కలకు చాచి మెడ కదిలించాలి (చప్పట్లు లేవని చూపుటకు)
- 5వ, 6వ నంబర్లు (తీ, నా) వీరు 2 మరియు 3వ నంబర్ల మాదిరి మెల్లగా చిటికెలు వేసి పదం పూర్తి చేయాలి.
- దశ 2 : వేగం పెంచుట : ఒకసారి క్రమంగా పదాలు పలుకుట కుదురగానే ఉపాధ్యాయులు చప్పట్ల వేగం పెంచాలి. 1 నుంచి 6 వరకు ఆవర్తనం నిరంతరాయంగా కొనసాగించాలి. దీనివలన పిల్లల్లో ఒక మంచి సంగీతం తయారవుతుంది. ''ధా (చప్పట్లు) - ధీ - నా | ధా (చేతులు చాచుట) -తీ-నా''

## నా కృత్యం

**1) ఖాళీలలో సరియైన చిహ్నం రాయుము.**

అ] సమ ..................... ఈ దీనిని చిహ్నంతో చూపుము.

బ] కాలం ..................... దీనిని చిహ్నంతో చూపుము.

**2) కింది చిత్రాకృతిని పూర్తి చేయుము.**

అ] | ధ | గే |   |   | ‖ | న | క |   |   |

బ] | ధ | ధి | నా | ‖ |   |   |   |

**3) కింది తాళాల వివరాల పట్టిక పూర్తి చేయుము.**

| తాళం | మాత్ర | విభాగం/ఖండం | సమ | రిక్తం |
|---|---|---|---|---|
| కేహర్వా | | | | |
| దాద్రా | | | | |

- ఆట ఎలా ఆడాలో విద్యార్థులకు వివరించండి.
- తాళాల చప్పట్లతో పాటలను సాధన చేయించండి.
- మొదటి పేజీలోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లయబద్ధంగా సాధన చేయించండి.

CG –1/2
C – 1.1/2.1
LO–04AE41 / 43

# నృత్యం









# 14. ఆనందంగా నాట్య మాడుదాం



పిల్లలూ, మన శరీరం సున్నితంగా ఉండటమే గాకుండా శరీరానికి వివిధ ఆటలు, నాట్యం కదలికలు ప్రదర్శించు సామర్థ్యం కూడా ఉంటుంది. ఉదా. గెంతడం, వంగడం, మెలితిప్పడం మొదలగునవి. ఈ కదలికలకు మనం లయను జోడించినప్పుడు అవి నృత్యంగా రూపాంతరం చెందుతాయి.

**నృత్యం వలన**

- సంతోషం లభిస్తుంది.
- భావోద్వేగాలు వ్యక్తమవుతాయి.
- ఉత్సాహం పెరుగుతుంది.
- శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
- నైపుణ్యాభివృద్ధి జరుగుతుంది.
- ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

## నృత్యం

శరీరం మొత్తాన్ని ఉపయోగించి సంగీతం మరియు తాళం ఆధారంగా చేయబడే భావోద్వేగాల అభివ్యక్తీకరణను నృత్యం అంటారు.

పిల్లలారా, ఆనందాన్ని వ్యక్తం చేయుటకు నృత్యం చేస్తారు.

నృత్యం అనేక లాభాలు ఉన్నాయి.

మీకు నృత్యం చేయుట ఎందుకు ఇష్టమో రాయుము.

----------------------

----------------------

----------------------

----------------------

----------------------

----------------------

- నృత్యం యొక్క నిర్వచనం మరియు దాని వలన కలిగే లాభాలు తెలియ జేయండి.
- మానవ జీవనంలో నృత్యం ప్రాముఖ్యతను గురించి తరగతిలో చర్చించండి. 1-2 వాక్యాలు రాయుటకు ప్రోత్సహించండి.

CG - 1
C - 1.1
LO - 04AE54

## సోలో (ఒంటరి) నృత్యం

### పదండి చేసి చూద్దాం!

మనకందరికీ ఆటలాడటం ఇష్టమే కదా! ఈ ఆటల్లో నృత్యం కదలికలు ఎలా దాగి ఉన్నాయో చూద్దాం! కింద ఇవ్వబడిన కదలికలను పరిశీలించి ప్రత్యక్షంగా చేసి చూడండి!




(లంగడీ ఆడునపుడు తయారగు నృత్య కదలికలు కుడి ఎడమలకు ఎగిరి చూడండి.)



(ఈత కొట్టడం ద్వారా ఏర్పడే నృత్య కదలికను ఎడమ, కుడి వైపులా సాధన చేయాలి.)

పిల్లలారా, గమ్మత్తుగా ఉంది కదూ! పదండి మరి, ఇప్పుడు అలానే కొన్ని ఆటలను శోధించండి. వాటిని నృత్య కదలికల్లోకి ఎలా రూపాంతరం చేయవచ్చునో ఊహించండి. వాటి కృత్యాన్ని చూద్దాం.

- కృత్యంలో ఇచ్చిన చిత్రాలను పరిశీలించమని చెప్పండి. వాటిని ప్రత్యక్షంగా చేయుటకు ప్రోత్సహించండి.
- తరగతిలో వేర్వేరు కృతాలు, కదలికల గురించి చర్చించుటకు, ప్రత్యక్షంగా చేసి చూచుటకు ప్రోత్సహించండి.

CG – 1
C – 1.1
LO – 04AE54

## చూద్దాం, నేర్చుకొందాం- నాట్యమాడుదాం.

ఇప్పటి వరకు మనం నృత్యంలోని కొన్ని కదలికలు ఒక్కరే చేయడం నేర్చుకొన్నాం. కాని మనం స్నేహితులందరితో కలసి నాట్యమాడుత మరింత ఆనందం వస్తుంది. అవును కాదా!

సమూహంలో నాట్యమాడుచుండగా మనం ఒకరినొకరితో కలిసి తాళం వేస్తాం. ఒకే మాదిరి కదలికలు చేస్తాం. ఆనందంగా నృత్యం ప్రదర్శిస్తాం. అప్పుడు మనకు ఒక కొత్తరకమైన శక్తి లభిస్తుంది. ఇప్పుడు మనము ఇదే విషయం గురించి అధికంగా తెలుసుకోబోతున్నాం.

ఇద్దరు లేక ఇద్దరికంటే ఎక్కువ వ్యక్తులు కలిసి ఒకే తాళంలో, మరియు లయలో ప్రదర్శించిన నృత్యాన్ని, సమూహనృత్యం (Group Dance) అంటారు.

సమూహ నృత్యం వలన కలిగే లాభాలు ఏమిటో తెలుసుకొందాం.




సమూహ నృత్యంలో జానపద నృత్యాలు కూడా ఉంటాయి. పండుగలు-ఉత్సవాలు ఆనందంగా జరుపుకొనుటకు ప్రజలందరు కలిసి నృత్యం చేస్తారు. దీని ద్వారానే జానపద నృత్యం రూపుదిద్దుకుంటుంది.

సుపరిచితమైన నృత్యాల వీడియోలు మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌లో ఇచ్చిన వాటిని చూడండి. వీడియోలలోని నృత్యాలను పరిశీలించి అందులోని కదలికలను అనుకరించి, సాధనచేసి ప్రదర్శించండి.

- సుపరిచిత నృత్యాల వీడియోలను చూపుట, వాటి అనుకరణ, సాధన అలాగే ప్రదర్శించుటకు ప్రోత్సహించండి.

CG – 1
C – 1.1, 1.2
LO–04AE54/55

## అందరం కలసి నాట్యం చేద్దాం !

ఇచ్చిన సమూహం నృత్యం చిత్రాలను పరిశీలించి నృత్యాన్ని ప్రత్యక్షంగా చేసి చూడండి.

### 1. గొల్ల నృత్యం

గొల్ల నృత్యం అనేది మహారాష్ట్రలోని గొల్ల సమాజం వారి సాంప్రదాయక నృత్యం. ఈ నృత్యం ముఖ్యంగా పండగలు, యాత్రలు మరియు ఉత్సవాల సందర్భంలో ప్రదర్శిస్తారు. ఢోలు, డప్పు, సన్నాయి మొదలగు వాయిద్యాల చప్పుళ్ళ తాళంలో ఉత్సాహంగా నృత్యం చేస్తారు.



గొల్ల కలాపం కదలికలు-1



గొల్ల కలాపం కదలికలు-2

### 2. లేజిమ్

లేజిమ్ అనేది మహారాష్ట్రలోని సాంప్రదాయక జానపద నృత్యం. చేతుల్లోకి లేజిమ్ తీసుకొని లయబద్ధంగా కదలికలు, గంతులు మరియు సంగీత లయలో నృత్యం చేస్తారు.



లేజిమ్ కదలికలు -1



లేజిమ్ కదలికలు -2

- లేజిమ్ మరియు గొల్ల కలాపం నృత్యాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులతో చేయించండి.

CG – 1
C – 1.1, 1.2
LO–04AE54/55

### 3. లావణీ

లావణీ అనేది మహారాష్ట్రలోని అత్యంత లోకప్రియమైన జానపద నృత్యం. ఈ నృత్యం ముఖ్యంగా ఢోలు తాళం ద్వారా ప్రదర్శిస్తారు. లావణిలో అభినయల ముఖాభినయం మరియు భావపూర్ణ కదలికలకు ప్రాముఖ్యత ఉంది.



లావణీ కదలికలు-1



లావణీ కదలికలు-2

### 4. వార్లీ నృత్యం

వార్లీ నృత్యం అనేది వార్లీ ఆదివాసి సమాజం వారి సాంప్రదాయక జానపద నృత్యం. ఈ నృత్యం పండగలు, వివాహాలు మరియు ఆనంద సమయాల్లో చేయబడుతుంది. ప్రకృతి, ఐక్యత మరియు సామూహిక జీవన విధానం ఈ నృత్యం ద్వారా తెలుస్తుంది. ఐక్యత మరియు సామూహిక జీవనం ఈ వార్లీ నృత్యం యొక్క ప్రత్యేకతలు.



వార్లీ కదలికలు-1



వార్లీ కదలికలు-2

పై నృత్యాలను మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్‌లో ఇచ్చిన వీడియోలు చూడండి. వీడియోలలో ఇచ్చిన నృత్యాలను పరిశీలించండి. అందులోని కదలికల అనుకరణ, సాధన చేసి ప్రదర్శించండి.

## నా కృత్యం

తరగతిలో వివిధ జట్లను చేసి ప్రతి జట్టు వారు జానపదనృత్యాన్ని సాధన చేసి తరగతిలో ప్రదర్శించండి.

- చిత్రాల ఆధారంగా నృత్య కదలికలు చేయుటకు సహాయపడండి.
- సుపరిచిత నృత్యాల వీడియో చూపండి వాటిని అనుకరణ చేసి ప్రదర్శించుటకు ప్రోత్సహించండి.

CG – 1
C – 1.1, 1.2
LO–04AE54/55

# 15. నృత్యమయ జీవనం

## కదలికలతో నృత్యం

మనం దైనందిన జీవితంలో ఎన్నో కదలికలు చేస్తుంటాము. ఉదాహరణకు నడవడం, పరుగెత్తడం, వంగడం, గెంతడం, చేతులు ఊపడం. ఈ రోజువారీ కదలికలను నృత్యంలో కూడా ఉపయోగిస్తారు. కానీ వాటిని లయ, తాళం మరియు భావోద్వేగంతో చేస్తారు. అందుకే ఈ రోజు వారీ కదలికలు నృత్య కదలికలు కనిపిస్తాయి . అలాంటి కొన్ని కదలికలను ప్రయత్నించి, వాటి ద్వారా నృత్యంలోని ఆనందాన్ని అస్వాదిద్దాం.

## మన చుట్టుప్రక్కల్లోని నృత్యం

**దిగువనీయబడిన కదలికలను పరిశీలించి, ప్రత్యక్షంగా చేసి చూడుము**









## పదండి, చేసి చూద్దాం !

దైనందిన జీవితంలోని ఇలాంటివే ఇతర కదలికల గురించి చర్చించి, పాటల ఆధారంగా ఆ కృత్యం తగతిలో చేసి చూడండి.

- కృత్యంలో ఇచ్చిన చిత్రాలను పరిశీలించమని చెప్పండి. వాటిని ప్రత్యక్షంగా చేయుటకు ప్రోత్సహించండి.
- తరగతి వివిధ కృత్యాలు, కదలికల గురించి చర్చించమని, అలాగే వాటిని ప్రత్యక్షంగా చేసే చూడమని ప్రోత్సహినండి.

CG – 4
C – 4.1
04AE56/59/61

- **హస్తముద్రికల భాష**

దైనందిన జీవితంలో మనం మన చేతులు, అరతములు మరియు వ్రేళ్ళను వివిధ పద్ధతులలో ఉపయోగిస్తాం. ఈ కదలికలలో నృత్యం దాగి ఉంటుంది. ఇలాంటి నృత్యాత్మక కదలకల పరిచయం చేసుకొందాం.

**పదండి, హస్తముద్రికల భాషను మాట్లాడుదాం !**

దిగువ నియబడిన హస్తముద్రికలను దైనందిన జీవనంలో మనం ఎలా ఉపయోగిస్తామో తరగతిలో చర్చించండి. వాటి కదలికలను ప్రత్యక్షంగా ప్రదర్శించి చూడండి మరియు వాటి జాబితాను ఇచ్చిన ఖాళీ స్థలంలో రాయుము.

**1. ఆలపద్మ హస్తముద్రిక**





____________________

____________________

____________________

**2. సూచి హస్తముద్రిక**





____________________

____________________

____________________

**3. శిఖర హస్తముద్రిక**





____________________

____________________

____________________

- ఇచ్చిన హస్తముద్రికలను దైనందిన జీవనంలో ఎలా ఉపయోగిస్తారో తరగతిలో చర్చింప జేయుటకు చర్చించుటకు మరియు ప్రత్యక్షంగా చేసి చూచుటకు ప్రేరేపించండి.

CG – 4
C – 4.1
04AE56/59/61

## పదండి జతపరుచుదాం

ఇప్పుడు మనం కొన్ని హస్తముద్రికలను చూశాము. క్రింద కొన్ని చిత్రాలు ఇవ్వబడినవి. వాటి ఉపయోగం ఎందుకొరకు జరుగునో ఊహించండి. ఇప్పుడు దీనికి వ్యతిరేకంగా కృతం చేసి చూద్దాం – ఇచ్చిన హస్తముద్రికలను బట్టి మీకు ఇచ్చిన చిత్రాలలో అని ఏ చిత్రానికి అనుగుణంగా ఉన్నాయి. దీనిని గీతగీసి జతపరచండి.

1.  

2.  

3.  

4.  

5.  

- సరియైన జతలు కలుపుటకు సహకరించండి.

CG – 4
C – 4.1
04AE59/61

## ప్రకృతిలోని నృత్యాత్మక కదలికలు

ప్రకృతిలో అనేక అందమైన కదలికలు కనిపిస్తాయి. చెట్ల ఆకులు–పూలు–గాలికి ఊగుతాయి, వర్షపు జల్లులు కురుస్తాయి. నదులు ప్రవహిస్తాయి. ఈ కదలికలు లయ, గతి మరియు సౌందర్యంగా ఉంటుంది. నృత్యంలోని కదలికలు కూడా ఇదేవిధంగా లయబద్ధంగా, అందంగా ఉంటాయి. అందువల్ల ప్రకృతిలోని కదలికల ద్వారా నృత్య ప్రేరణ లభిస్తుంది.

## ప్రకృతిలో నృత్యాన్ని శోధిద్దాం !

దిగువనీయబడిన చిత్రాలలోని కదలికలను గుర్తించి వాటిని నృత్యమయ పద్ధతిలో చేసి చూడండి.

1.





2.





3.





- పై చిత్రాలలోని కదలికలను గుర్తించి వాటిని నృత్యమయ పద్ధతిలో చేసి చూడమని ప్రేరేపించండి.

CG – 4
C – 4.1
LO – 04AE59, 04AE61

4.





5.





**చర్చించ చర్చిద్దాం !**

ప్రకృతిలో చూసిన ఇతర కృత్యాలు మరియు ఆయా కృత్యాల నృత్యాత్మక కదలికల గురించిన చర్చించండి. వాటిని వర్ణిస్తూ పోల్చండి.

**చేసి చూద్దాం!**

ఇప్పటి వరకు నేర్చుకొన్న వివిధ కదలికలను ఉపయోగించి పాఠ్య పుస్తకంలోని నీకు నచ్చిన కవిత లేక పాట పై నృత్య కదలికలు చేయండి.

## నా కృత్యం

1. ప్రకృతిలోని వివిధ ఘటకాల (నది, పూలు, పక్షులు, చెట్లు ఇంద్రధనుస్సు) అందమైన చిత్రాన్ని గీయండి, ఈ ప్రతి ఘటకం యొక్క కదలికలను మీ శారీరక కదలికల ద్వారా చూపుటకు ప్రయత్నించండి. తరగతిలో మీ కదలికలను ప్రదర్శించండి మరియు మీ స్నేహితుల ప్రదర్శనను కూడా పరిశీలించండి.
2. పాఠ్యపుస్తకంలోని ఇచ్చిన ప్రకృతి గీతంపై నృత్యాన్ని ప్రదర్శించండి.

- ప్రకృతిలో చూసిన కృత్యాలు మరియు ఆయా కృత్యాల నృత్యాత్మక కదలికల గురించి చర్చ, వర్ణన, పోలికలను ప్రత్యక్షంగా కదలికలద్వారా చేసి చూడమని చెప్పండి.
- ప్రకృతిపై ఆధారపడిన పాటలను ఎన్నుకొనుటకు మరియు వాటిపై నృత్యం ప్రదర్శించుటకు ప్రోత్సహించండి.

CG – 4
C – 4.1
04AE59/61

# 16. నృత్య భాగస్వామి

నృత్యం చేయడానికి కొన్ని ముఖ్యమైన వాయిద్యాల సహకారం ఉండటం చాలా ముఖ్యం. అవి లేకుండా నృత్యంలోని ఆనందాన్ని ఆస్వాదించలేము.

అయితే పదండి మరి, నృత్యాన్ని ఎవరెవరు సహచరులు ఉన్నారో తెలుసుకొందాం.

### అ) తాళం/లయ.

పాట పాడునపుడు మరియు నృత్యం చేయునపుడు వినిపించే క్రమబద్ధమైన తాళం, కదలికలకు ఊపును మరియు దిశను ఇస్తుంది. దీనినే లయ/ తాళం అంటారు.

తాళం వల్ల నృత్యం లయబద్ధంగా మరియు అందంగా ఉంటుంది. అంతేగాకుండా దానిని ఒక ప్రత్యేక గతితో ప్రదర్శించవచ్చును

### దాద్రా తాళం తో ఆటాడుదాం!

మీరు చెరువుల్లో, తోటల్లో ఆటాడుతారు కదా ! ఆ ఆటల్లో తాళం గమ్మత్తును ప్రయత్నించి చూద్దాం.

చెరువులో దుముకునపుడు చప్పట్లు కొట్టండి, అలాగే 'ధా,ధిం,నా' అని పలకండి. తోటలో ఎగురునపుడు నడుంపై చేతులు పెట్టి 'దా తీనా' అని పలకండి . ఇదే విధంగా తాళం భాషను పలుకుతు మీకు నచ్చిన నృత్య కదలికలు చేయండి.

| చెరువులో దుముకునపుడు చప్పట్లు కొట్టడం | తోటలో ఎగురునపుడు నడుంపై చేతులు పెట్టుకు |
|---|---|
| ధా ధి నా<br>1 2 3 | ధా తీ నా<br>4 5 6 |

### తాళం లోని భేదాన్ని గుర్తించండి !

తాళానికి అనుగుణంగా నృత్యంలోని కదలికలు మారుతుంటాయి. అది ఎలాగో అర్థం చేసుకోవడానికి గత సంవత్సరం నేర్చుకున్న కెహర్వా తాళం మరియు ఈ సంవత్సరం నేర్చుకున్న, దాద్రా తాళానికి మధ్య ఉన్న తేడాలను చర్చించండి. ఇందుకోసం మొదటి పేజీలోని క్యూఆర్ కోడ్ సహాయంతో కెహర్వా మరియు దాద్రా లయల వీడియోలను చూసి తేడాలను అర్థంచేసుకోండి.

- తరగతిలో కెహర్వా మరియు దాద్రా లయల గురించి చర్చించమని చెప్పండి. వీడియోల ఆధారంగా లయ/తాళం వల్ల కదలికలో జరిగిన మార్పును విద్యార్థులకు వివరించండి.
- పై ఆట మరియు తాళంలోని తేడాను క్యూఆర్ కోడ్ సహాయంతో చూపండి.

CG – 2
C – 2.2
04AE57

ఐ. వాయిద్యాలు.

**పదండి మరి, నృత్యంలోని వాయిద్యాల ఉపయోగాన్ని సంక్షిప్తంగా తెలుసుకొందాం.**

వేర్వేరు నృత్యరకములను బట్టి వేర్వేరు వాయిద్యాలు ఉపయోగించబడుతాయి.

**కొన్ని కదలికలు గుండ్రంగా మరియు ప్రవాహంగా ఉంటాయి.** ఈ కదలికలు మధురమైన సంగీతం పై ప్రదర్శిస్తారు. అటువంటి సందర్భంలో వేణువులు లేదా వయోలిన్‌ల వంటి వాయిద్యాలను ఉపయోగిస్తారు.

వేణువు





వయోలిన్



వేణువు లేదా వయోలిన్ ఉపయోగించి సృష్టించిన సంగీతపు ఆడియోను విని కళ్ళు మూసుకొని సంగీతానికి అనుగుణంగా స్వేచ్ఛగా కదలికలు చేసి చూడండి.

కొన్ని కదలికలు లయబద్ధంగా చేయబడుతాయి.

అలాంటి సమయాల్లో తబలా లేదా మృదంగం వంటి లయబద్ధమైన వాయిద్యాలను వాయిస్తారు. ఈ కదలికల్లో పాదాల తాళం మరియు పాదాల కదలికల ద్వారా ఒక నిర్దిష్టమైన లయ ఏర్పడుతుంది.

మృదంగం





తబలా



- తరగతిలో ప్రవాహయుతమైన మరియు లయబద్ధమైన కదలికలను సాధన చేయడానికి అవకాశం కల్పించండి.
- సులభమైన కదలిక కోసం కళ్ళు మూసుకొని వేణువు లేదా వయోలిన్ సంగీతాన్ని వింటూ స్వేచ్ఛగా కదలికలు చేయుటకు అవకాశం ఇవ్వండి.

CG – 3
C – 3.1
LO–04AE58/59/60

**మీకు తెలుసా ?**

**వాయిద్యాల రకాలు**

వాయిద్యాలు ప్రధానంగా 4 రకాలు ఉంటాయి.

- **తంతు వాయిద్యాలు** – తీగల ద్వారా ధ్వని ఉత్పత్తి అవుతుంది. ఉదా. వీణ, సితార్, తంబురా, సారంగి.
- **తాళ వాయిద్యాలు** – వీటిని తాళ్ళం వేసి వాయిస్తారు. ఉదా. తబలా, డోలు, మృదంగం, నగారా
- **వాయు వాయిద్యాలు** – ఊది వాయిస్తారు. ఉదా. వేణువు, షెహనాయ్, శంఖం, పేటీ
- **ఘన వాయిద్యాలు** – రెండు లోహాలను ఒకదానికొకటి కొట్టి వాయించడం. ఉదా. తాళాలు, ఘంట, చిరుతలు మొదలగునవి.

  ఈ వాయిద్యాలు సంగీతంలో లయ మరియు మాధుర్యం ఇచ్చును.

## నృత్యానికి కావలసిన పాటలు మరియు వాయిద్యాల ఎంపిక

**నృత్యం ఆవిష్కరిద్దాం!**

మీరు మీకు నచ్చిన కవిత/గేయంపై నృత్యప్రదర్శన రూపొందించాలి. అందుకోసం మీ పాఠ్యపుస్తకంలోని కవితల్లో ఒక పాటను ఎన్నుకోండి. ఆ పాటకు నృత్యం చేయడానికి మీరు ఏయే వాయిద్యాలు ఉపయోగించవచ్చునో తరగతిలో చర్చించండి. అలాగే ఈ పాటకు మీరు ఏయే నృత్య కదలికలు చేయాలో ఆలోచించండి మరియు దానిని సాధన చేయండి.

- నృత్య రచన చేయుటకు పాఠ్యపుస్తకంలోని కవితల నుండి ఒక పాటను ఎంచుకొనమని చెప్పండి ఆ పాటపై నృత్యం ప్రదర్శించుటకు వాయిద్యాలనుంపిక చేయుటకు మరియు నృత్యాత్మక కదలికలను రూపొందించుటకు మార్గదర్శనం చేయండి.

CG – 3
C – 3.1
LO–04AE58/59

## నా కృత్యం

- **తమాషా పేర్లు!**

వాయిద్యాల పేర్లు శోధించి వలయం చుట్టండి.

(బాకా, తాళం, వేణువు, తాళాలు, తబలా, డప్పు, మృదంగం, వీణ, డోల, తాషా)

| | | | | | |
|---|---|---|---|---|---|
| వే | ణు | వు | తా | షా | త |
| బా | మృ | రి | వీ | ణ | బ |
| డో | కా | దం | గ | తా | లా |
| లు | ల | ద | గం | ళా | తా |
| డ | ప్పు | వ | శ | లు | ళం |

- **పదండి చేసి చూద్దాం.**

ఒక సులభమైన వాయిద్యం తయారు చేయండి లేదా ఇంటి నుండి తీసుకురండి. (ఉదా. మట్టికుండ, ఇసుక నింపిన వెదురు బొంగు కట్టె, స్టీలు గ్లాసు మరియు చెంచా, ఢమరుకం, డోలు మొదలగునవి)

తర్వాత 'దాద్రా' తాళం (దా, ధి, నా, ధా, తు, నా) ఎన్నుకోండి. ప్రతి విద్యార్థి ఒక అక్షరానికి ఒక వాయిద్యాన్ని ఎంచుకొని వాయించాలి.

మొదట ఒకరి తర్వాత ఒకరు వాయించి చూడండి, ఆ పిదప అందరూ కలిసి తాళం వేయుటకు ప్రయత్నించండి.

- సమాన సంఖ్యలో విద్యార్థులను జట్లుగా తయారు చేయండి. సులభమైన వాయిద్యాలు తయారు చేసి చేయుటకు మార్గదర్శనం చేయండి. వీటి ద్వారా సంగీత సమన్వయం సాధించుటకు ప్రోత్సహించండి.

CG – 3
C – 3.1
LO–04AE58/59

# 17. సాంప్రదాయక నృత్యం

## నృత్యం మరియు నృత్యగీతాలు

గీతాలలో మరియు కవితలలో పదాలతోపాటు భావనలు, ఊహలు మరియు అందమైన చిత్రాలు దాగి ఉంటాయి. ఈ భావోద్వేగాల మరియు ఆలోచనలను మనం నృత్యపు కదలికల ద్వారా వ్యక్తపరచవచ్చును.

## నృత్య ప్రక్రియను తెలుసుకొందాం !

1. మనకు నచ్చిన ఒక కవితను ఎన్నుకొని దానిని శ్రద్ధగా చదవాలి.
2. కవిత యొక్క అర్థం, అందులోని భావోద్వేగాలు మరియు సందర్భాన్ని అర్థం చేసుకోవాలి.
3. ప్రతి పదానికి కదలికలు చేయుట అవసరంలేదు, కవితలోని భావాలను ప్రతీకాత్మకమైన కదలికల ద్వారా చూపాలి.
4. హావభావాలు, ముఖకవళికలు మరియు శరీర కదలికలను ఉపయోగించవలెను.
5. కవితలోని లయ, భావాన్ని మనసులో ఉంచుకొని నృత్యాన్ని ప్రదర్శించాలి.



చదవండి



ఆలోచించండి.



నృత్యం చేయండి.

- నృత్య ప్రక్రియ సోదాహరణంగా వివరించండి.
- ఇచ్చిన సూచనలను పాటించుటకు మార్గదర్శనం చేయండి.

CG – 3
C – 3.2
LO–04AE60

## పదండి, కవితపై నృత్యం చేసి చూద్దాం.

మీకు నచ్చిన పాటకు నృత్యం రూపొందించుటకు ఒకరినొకరు చరణం నృత్యాత్మక కదలికలను ఎంచుకోండి. ఎంచుకొనిన భంగిమలను సాధన చేసి ప్రత్యక్షంగా ప్రదర్శించండి.

స్వర్గాత్ ఆకాశ గంగా
గంగేలా సోనేరీ ఘూట్
ఘూటలా పాయ్‌ర్యా శంభర్
ఝూలా ఆనంద్ ఆలీ బహార్ ||ధృ||

ఘూటాశీ లావీలా ఏక్,
ఏక్ స్వర్గీయ కల్పతరూ
తరూలా ఫాంద్యా శంభర్
ఝూలా ఆనంద్ ఆలీ బహార్ ||1||

తరూచ్యా ఫాందీవర్,
ఫులే ఫులతీ నక్షిత్రాంచి
ఫులాలా పాక్ ళ్యా శంభర్,
ఝూలా ఆనంద్ ఆల్ బహార్ ||2||

సుట్ల వారా జోరాత్,
ఫులే విఘుర్లీ పాణ్యాత్
తరంగ్ ఉఠలే శంభర్
ఝూలా ఆనంద్ ఆలీ బహార్ ||3||

గంగేలా ఆలాపూర్,
ఆహో పురాచ పాణీ చఢ్లా
బుడ్‌ల్యా పాయార్యా శంభర్
ఝూలా ఆనంద్ ఆలీ బహార్ ||4||



- రత్నాకరీ మాత్‌కద

- వివిధ పద్యాలకు నృత్యం ప్రదర్శించుటకు కదలికలను ఊహించి నృత్యాన్ని రూపొందించుటకు విద్యార్థులను ప్రోత్సహించండి.

CG – 3
C – 3.2
Lo–04AE60

### నృత్యం మరియు సంస్కృతి

మహారాష్ట్రలో అనేక సాంప్రదాయ నృత్యరకాలు కనిపిస్తాయి. నృత్యాల్లో ఆయా ప్రదేశాలలోని జీవన పద్ధతి, వేషధారణ మరియు వారి అందమైన ప్రతిబింబం కనిపిస్తుంది. ఉదాహరణకు లావణీ, కోళీ నృత్యం, తారపా నృత్యం, లేజీమ్, వాఘ్యాయురళి. పావరా నృత్యం, వార్కరీ నృత్యం మొదలగునవి.



తారపా నృత్యం



లేజీమ్

### పదండి, నృత్యంపై చర్చిద్దాం !

మన పరిసరాలలో ప్రదర్శింపబడే ఏదేని ఒక నృత్యం లేదా జానపద నృత్యరకాన్ని శోధించండి. దానిపై తరగతిలో చర్చించండి. దానితోపాటు మన మీ స్నేహితులతో నృత్యానికి తగిన 4-5 భంగిములు చేసి చూడండి.

### నృత్య చిత్రాన్ని గద్దాం!

ఏదేని ఒక వార్లి చిత్రం యొక్క సందర్భాన్ని తీసుకొని ఊహ ప్రకారం ! వాళ్ల నృత్యం యొక్క చిత్రరేఖాటనం చేయండి.

- వార్లీ చిత్రాలలో చూపిన విధంగా విద్యార్థులను నృత్య భంగిమలు చేయమని చెప్పండి.
  ఉదా. ఒకరినొకరి చేతులు పట్టుకొని వలయాకారంలో నృత్యం చేయడం.

CG - 4
C - 4.2
LO-04AE62

## చేర్చుకుందాం-నాట్యం చేద్దాం

అందుబాటులోనున్న సాంస్కృతిక లేదా సాంప్రదాయక నృత్యాలను గమనించి అందులోని భంగిమలను అనుకరణ, ఆపై సాధన చేసి ప్రదర్శించండి.

## నా కృత్యం

**చిత్రాన్ని చూసి ప్రశ్నలకు జవాబులు శోధిద్దాం.**



1) చిత్రంలో ఏ నృత్యరకం కనిపిస్తుంది?
2) నృత్యం చేయునపుడు ఏయే వాయిద్యాలను ఉపయోగిస్తారు?
3) ఏ పద్ధతిలో నిలబడి నృత్యం చేయుచున్నారు?
4) వేషధారణ ఎలా ఉంది?

- సుపరిచిత సాంస్కృతిక/సాంప్రదాయ నృత్యం (ఉదా. వార్కరీ నృత్యం). వీడియో చూపుట, దానిని అనుకరణ, సాధన అలాగే ప్రదర్శించుటకు ప్రోత్సహించండి. ఇలా సాంస్కృతిక కళావిష్కారం వీక్షించుటను, అలాగే సంస్కృతిని ప్రాముఖ్యతను తెలుసుకొనుటకు పిల్లలను ప్రేరేపించండి.

CG – 4
C – 4.2
LO–04AE62

# 18. కళా సంస్కృతి

మన సంస్కృతి సంప్రదాయాలు విజ్ఞానశాస్త్రంతో మేళవించి, వాటి ద్వారా మనం సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి స్ఫూర్తిని పొందుతాము. కొన్ని ఋతువులకు అనుగుణంగా వచ్చే పండుగలు, వేడుకలు, సంప్రదాయాల ద్వారా, ప్రతి ఋతువులో మన ఆరోగ్యానికి అనువైన ఆహారం, దుస్తులు, వివిధ కళల ఆవిష్కరలను మనం చూడగల్గుతాము. ఈ సంస్కృతిని పరిరక్షించడం ద్వారా ప్రజలందరూ ఏకమవుతారు. మన హితసంబధానికి అనుసంధానమై అందరూ ఆనందాన్ని పొందుతారు వివిధ కళల పట్ల. కళాకారులపట్ల గౌరవం పెరుగుతుంది.

పండుగలు మరియు వేడుకలు సందర్భంలో నృత్యం, నాటకం, అలంకరణ, శిల్పకళ, చిత్రలేఖనం,

## మన పండుగలు - మన ఉత్సవాలు

మన పరిసరాలలోని పండుగలు, ఉత్సవాల జాబితాను తయారుచేయండి. అందులో ఏదైనా ఒక దాని గురించి అధిక సమాచార చిత్రాలు, ఛాయా చిత్రాలు మరియు పేపర్ కటింగ్స్ సేకరించి అలంకరించండి.

**గుర్తించి సందర్భాన్ని రాయండి:**

కింది చిత్రంలోని సందర్భాన్ని గుర్తించి ఆ పండుగలు ఉత్సవాల గురించి సమాచారాన్ని రాయండి.











మీ పరిసరాలలో జరుపుకునే పండుగలను పరిశీలించి అందులోని కళా సందర్భాన్ని సమూహంలో ప్రదర్శించండి.

- మన రాష్ట్రంలోని వివిధ జానపదకళలు, పండుగలు, ఉత్సవాలు, సంప్రదాయక ఆటలు, ఆహారసంస్కృతి, వీటన్నింటిలో కళాత్మక ప్రత్యేకతలను వివిధ ఉదాహరణల మధ్యమాల ద్వారా తెలియ జేయండి.

CG -4
C- 4.1/4.2
LO-04AE20/21/39/38

గానం సంవాదన ప్రదర్శింపబడుతాయి.

నిత్యం ఉపయోగంలోని వివిధ వస్తువుల భాగస్వామ్యం ఉంటుంది. అందులో ప్రతి విషయానికి సంబంధించిన కళాకారుడు కూడా భాగస్వామ్యమవుతాడు. ఆ విధంగా కళాకారుల పరిచయం జరుగుతుంది.



మట్టిపని



వార్లీ చిత్రకళ



నర్తకి



భారుడ్ కళాకారులు



వాసుదేవ్



అలంకారులు



గాయిని

- మీ పరిసరాలలో జరుపుకునే పండుగలను గమనించి ఆ కళలను మరియు సందర్భాలను సమూహంలో ప్రదర్శించండి.

CG –4
C–4.2
LO–
04AE39/52

### క్షేత్ర దర్శనం.

స్థానిక కళ మరియు సంస్కృతిని అర్థం చేసుకోవడానికి క్షేత్ర పర్యటనలు. చాలా ముఖ్యమైనవి. క్షేత్రపర్యటనలు అనగా ఒక ప్రదేశానికి వెళ్ళి అక్కడి కళ, కళాకారులు మరియు సంప్రదాయాలను చూడటం. ఇటువంటి పర్యటనలు మన ప్రాంతంలోని కళాకారుల పనిని దగ్గరగా చూసే అవకాశాన్ని కల్పిస్తాయి.

ఉదాహరణకు కుమ్మరులు, చిత్రకారులు, హస్తకళాకారులు ఎలా పని చేస్తారో మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. కళాకారులు మట్టి, రంగులు, వస్త్రాలు లేదా ఇతర సామాగ్రిని ఉపయోగించి అందమైన వస్తువులను ఎలా తయారు చేస్తారో తెలుస్తుంది.

#### క్షేత్ర దర్శనం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

ఒక కళాకారుని కార్యశాలను లేదా స్థానిక ప్రదర్శన స్థలాన్ని సందర్శించినపుడు కింది విషయాలను పాటించాలి.

- **పరిశీలన** :- కళాకారుడు తన చేతులను లేదా పనిముట్లను ఎలా ఉపయోగిస్తున్నాడో నిశ్శబ్దంగా గమనించాలి.
- **ప్రశ్నలు అడగడం**:- మనసులో తలెత్తిన సందేహాలను వినయంగా అడగాలి.
- **నమోదు పుస్తకం** :- చూసిన విషయాలను మరియు లభించిన సమాచారాన్ని నోటు బుక్కులో నమోదు చేయండి.
- **పరిశుభ్రత మరియు క్రమశిక్షణ** :- సందర్శన స్థలంలోని ఏ వస్తువును అనుమతి లేకుండా తాకవద్దు. అక్కడ చెత్త చేయవద్దు.
- **కృతజ్ఞత** :- క్షేతపర్యటన ముగింపులో కళాకారునికి ధన్యవాదాలు చెప్పడం మరచిపోవద్దు.

#### ముఖాముఖి (ఇంటర్వ్యూ)

పరిసరాలలో పండుగల సమయంలో ప్రదర్శించే వివిధ కళాకారులను గమనించండి. వాసుదేవ్, పింగ్లా, నంది బైల్‌వాలా, చిత్రకారులు, శిల్పకారుడు, గాయకులు, వాయిద్యకారులు, కుమ్మరులు, వడ్రంగులు, పూల అలంకరణ చేసేవారు, అలాగే నర్తకులు (నృత్యకారులు) మరియు రంగు కార్మికులు వంటి కళాకారులలో కొందరిని ముఖాముఖి చేసి వారి కళ గురించి తెలుసుకోండి. ఇందుకోసం తరగతిలో ముఖా–ముఖికి సంబంధించిన ప్రశ్నలు తయారు చేయండి.

## నా కృత్యం

1) మీకు నచ్చిన పండుగ లేదా ఉత్సవం చిత్రాన్ని గీసి దాని కళాత్మక అంశాల గురించి సమాచారం రాయండి.
2) పరిసరాలలోని కళాత్మక ప్రదేశాలను సందర్శించి వాటి గురించిన సమాచారం రాయండి.
3) మీ ప్రాంతంలోని ఒక కళాకారున్ని సందర్శించి అతని కళ, కార్యం గురించి ముఖాముఖి చేసి లభించిన సమాచారాన్ని ఒక నివేదికగా రాయండి.
4) స్థానిక కళాకారులలో వచ్చిన కళారకపు చిత్రాన్నిలను, ఫోటోలను, పేపర్ కటింగ్స్ మరియు వివరాలను సేకరించి ప్రాజెక్టు తయారు చేయండి.

- స్థానిక కళలు మరియు సంప్రదాయం విషయంపై సమూహంలో చర్చించి ముఖాముఖి మరియు క్షేత్ర సందర్శన చేయుటకు ప్రోత్సహించండి.

CG –4
C– 4.2
LO–
04AE21/38/39

## ప్రత్యేక సమోదు

హలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.



ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098 NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) 1098-అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

కొత్త వెలుగువైపు
Towards a new dawn

ఉపాధ్యాయ సూచన : POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

कालाशिक्षण इयत्ता चौथी (तेलुगु माध्यम )

₹ 72.00



कालाशिक्षण इयत्ता चौथी ( तेलुगु माध्यम )